



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM






హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 126 పేజీలు: 10+4 వెల: 6.50







మంగళవారం కరీంనగర్‌లో విజయానంతరం బండి సంజయ్

# మోదీ హ్యాట్రిక్

>> ఇండియా చేసిన ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లినా బిజెపి తన పదేళ్ల కాలంలో చేపట్టిన ప్రగతిని వివరిస్తూ విపక్ష కూటమి అవినీతి వ్యవహారాలను బయటపెడుతూ సాధ్యమైనంతగా ప్రజల్లోకి వెళ్లింది. ప్రధాని మోదీచేసిన విస్తృత స్థాయి ప్రచారం ఎన్డీయే కూటమికి కొంతమేర కలిసొచ్చింది. రిజర్వేషన్లను లాగేసుకుంటున్నదని, రిజర్వేషన్లపై పరిమితులు ఎత్తివేసి ఓబీసి రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనిచూస్తోందని కొంతవరకూ తన ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు బిజెపి ఎన్డీయే కూటమి రక్షించుకునే ప్రయత్నంచేసింది. ఎన్డీయేకూటమిలో ఇపుడు మెజార్టీ స్థానాలదిశగాచూస్తే బిజెపికి బీహార్ సీఎం నితీష్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ కాబోయే ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడులు కీలకంకానున్నారు. ఎగ్జిట్‌పోల్‌లతో 300 స్థానాలు ఒక్క బిజెపికే వస్తాయని, ఎన్డీయేకు 400 స్థానాలకుపైగా వస్తాయన్న అంచనాలను తల్లకిందులుచేస్తూ ఫలితాల్లో ఇండియా కూటమికి 200కిపైగా సీట్లను తెచ్చిపెట్టారు దేశ ప్రజలు ప్రధానంగా హిందీ బెల్ట్‌లోనే ఇండియా కూటమి బలపడుతోందని ఈ ఫలితాలు రుజువుచేసాయి. యుపి,గుజరాత్,మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో బిజెపి తన హవాను కొనసాగించింది. యుపిలో అయితే ఈసారి ఇండియా కూటమి బిజెపి హవాకు బ్రేకులువేసింది. పశ్చిమబెంగాల్‌లో పాగా వేయాలని ప్రయత్నించినా ఆదిశగా ఫలితాలు రాలేదు. తూర్పురాష్ట్రం ఒడిశాలో మొట్టమొదటిసారిగా బిజెపి పాలన చేపట్టడంతో కేంద్రంలో కూడా బిజెపికి కొంత మేలుచేస్తుందన్న భావన వ్యక్తం అవుతోంది. మిత్రపక్షాలపరంగా కూడా కొంతమంది నెగ్గకుండాపోవడంతో మోదీఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి బలం తగ్గినా మెజార్టీ మార్కును అధిగమించింది. మొత్తం 543 స్థానాలకు ఎన్నికలు జరిగితే ఎన్డీయే కూటమికి 293 స్థానాలు, ఇండియా కూటమికి 231 స్థానాలుదక్కాయి. మరో 19 మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందడంతో ఇపుడు వీరు రెండు కూటములకు కీలకంగా మారుతున్నారు. అదే 2019 ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 352స్థానాలు వస్తే కాంగ్రెస్ ఇతర పార్టీలకు 91 స్థానాలు లభించాయి. స్వతంత్రులు 99మంది గెలిస్తే ఈసారి కేవలం 19 మంది మాత్రమే గెలిచారు. ఇక తాజాగా ఢిల్లీలో ఎన్డీయే ఆమ్ ఆద్మీపార్టీని ఈసారి కూడా దెబ్బకొట్టింది. దేశరాజధానిలో ఏడుస్థానాలు రాబట్టింది. పంజాబ్‌లో కూడా ఆప్ అధికారంలో ఉన్నప్పటికీ బిజెపి మెజార్టీ సీట్లు కైవసంచేసుకుంది. దక్షిణాదిలో సైతం పాగా వేసింది. తమిళనాడులో ఫలితాలు దెబ్బకొట్టినా కేరళలో ఒకస్థానం గెలిచి కాలుమోపినట్లయింది ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే ఎన్డీయే మిత్రపక్షం కాబట్టి మెజార్టీస్థానాలు ఈ కూటమికే దక్కినట్లే. అలాగే తెలంగాణలో పుంజుకోవాలని బిజెపిచేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఎనిమిది స్థానాలు గెలుచుకుని బిజెపి తన బలాన్ని పెంచుకుని శక్తివంతంగా తయారయింది. ఎగ్జిట్‌పోల్స్‌తో ఎన్డీయే కూటమి ముఖ్యంగా బిజెపి కేడర్‌లో సంబరాలు పెరిగినా వాస్తవ ఫలితాలు వెల్లడి అయ్యాక కొంత నిరుత్సాహం కలిగింది. అయినాకూడా హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఎన్డీయే మూడోసారి పాలనపగ్గాలుచేపడుతుండటంతో బిజెపి శ్రేణుల్లో సంతోషాలు ఎగిసిపడుతున్నాయి. విపక్షనేతలే లక్ష్యంగా ఈడీ, సిబిఐ, ఐటి శాఖలను పురిగొలుపుతోందన్న ప్రచారాన్ని ఇండియా కూటమి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, రిజర్వేషన్ల రద్దుకు కుట్రలుచేస్తోందని, రాజ్యాంగం రద్దయితే రిజర్వేషన్లు కూడా రద్దయిపోతాయన్న ప్రచారాన్ని ఇండియా కూటమి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. అందుకు ధీటుగా ఎన్డీయే కూడా ప్రచారంలో ఒబిసి రిజర్వేషన్లను రద్దుచేసి ముస్లింలకు ఇచ్చేస్తోందన్న వాదనను తెరపైకి తెచ్చి సమాంతరప్రచారంచేయగలిగింది. అయితే అయోధ్య రామమందిరం ప్రభావం మాత్రం ఎక్కడా కనిపించలేదనే చెప్పాలి.

# 'త్రిపక్ష' ప్రభంజనం

>> పోటీ చేసిన జనసేన పార్టీ నూటికి నూరుశాతం ఫలితాలను సాధించింది. 148స్థానాలకు పోటీ చేసిన టీడీపీ 138 సీట్లు గెలుచుకుంది. భారతీయ జనతాపార్టీ 4 స్థానాలు గెలుచుకుంది. ఏపీ రాష్ట్ర శాసనసభలో 88 స్థానాలు సాధిస్తే అధికారాన్ని దక్కించుకుంది. ఈ ఫలితాలు తనకు ఆశ్చర్యం కలిగించినట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్లు ప్రకటించారు. ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసారు. టీడీపీ నేత చంద్రబాబు కుప్పంలోను, పవన్ కళ్యాణ్ పిఠాపురంలోను, నారా లోకేష్ ఎంఎల్‌ఏలు అఖండ విజయం సాధించారు. గత అయిదేళ్లగా స్వపక్షంలో ఉండి విపక్షంగా వ్యవహరించిన కనుమూరి రఘురామకృష్ణంరాజు ఉండిలో తెలుగుదేశం అభ్యర్థిగా అఖండ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఎనిమిది జిల్లాల్లో అధికార వైకాంగ్రెస్ పార్టీ అసలు ఖాతా తెరవలేకపోయింది. ఆ జిల్లాల్లో ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలవలేకపోయింది. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో ఫ్యాన్ పార్టీ గల్లంతయింది. ఆ ఎనిమిది జిల్లాల్లో కూటమి స్వీప్ చేసింది. కూటమి ప్రభంజనం ముందు వైకాంగ్రెస్ నిలవలేని పరిస్థితి. కూటమి జోరుకు రాష్ట్రంలో వైకాంగ్రెస్ కంచుకోటలు కుప్పకూలి పోయాయి. ప్రకాశం,నెల్లూరు జిల్లాలో పాటు రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాల్లో కూడా వైకాంగ్రెస్ ఓటమి పాలయింది. జగన్ సొంత జిల్లా కడపలో పది అసెంబ్లీ సీట్లకుగాను వైకాంగ్రెస్ పార్టీ కేవలం మూడు సీట్లలోనే ఉనికి చాటుకుంది. ఇది వైకాంగ్రెస్‌కు తీరని షాక్‌గా మారింది. ఇక ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తప్పించి.. మంత్రులు అంతా ఓటమి పాలయ్యారు. మంత్రులు ధర్మాన, సీదిరి అప్పలరాజు, బొత్స సత్యనారాయణ, రాజన్నదొర, అమర్‌నాథ్, బూడి విశ్వరూప్. దాడిశెట్టి రాజా, తానేటి వనిత, విడదల రజిని, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, మెరుగు నాగార్జున, విడదల రజని, అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్, కాకాని గోవర్ధన్‌రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్, నారాయణ స్వామి, ఉషశ్రీ చరణ్, రోజా, అంజాద్ బాష ఓడిపోయారు. గుమ్మనూరు జయరాం టీడీపీ చేరి గుంతకల్లు నుంచి గెలిచారుప. అటు ఉత్తరాంధ్రలో బోత్స ,ధర్మాన లాంటి అగ్రనేతల నుంచి గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నానిటి మట్టి కరిచారు.

# తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి నువ్వా, నేనా?

>> సాధించగా ఎంఐఎం హైదరాబాద్‌ను నిలబెట్టుకుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో పాగా వేసిన బిజెపి ఈసారి 8 స్థానాలు దక్కించుకుంది. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్ 3లక్షల 80వేల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. సికింద్రాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమీప ప్రత్యర్థి దానం నాగేందర్‌పై 52వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. కరీంనగర్ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సమీప ప్రత్యర్థి వినోద్‌కుమార్‌పై రెండు లక్షల 25వేల 209 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మెదక్ లోక్‌సభ స్థానంలో మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు 32వేల స్వల్ప ఆధిక్యంతో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుపై విజయం సాధించారు. పాలికేళ్ల తర్వాత మెతుకు సీమలో కాషాయ జెండా రెపరెపలాడింది. ఖమ్మం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వియ్యంకుడు రామసహాయం రఘురామిరెడ్డి 4లక్షలు 62వేల ఓట్ల తేడాతో సమీప ప్రత్యర్థి,బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావును ఓడించారు. అక్కడి నుంచి బిజెపి తరఫున బరిలో తాండ్ర వినోద్‌రావు మూడో స్థానానికి పరిమితమయ్యారు.

నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయదుందుభి మోగించారు. సమీప ప్రత్యర్థి బిజెపికి చెందిన సైదిరెడ్డిపై 5లక్షల 51వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపొందారు. తెలుగు రాష్ట్రాల్లోని అత్యధిక మెజారిటీ ఓట్ల పరంగా రఘువీర్‌రెడ్డి విజయం సాధించారు. 2011లో కడప లోక్‌సభ ఉప ఎన్నికలో ఏపీ మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 5లక్షల 43వేల మెజారిటీతో గెలువగా అంతకు మించిన మెజారిటీ కంటే ఎక్కువ సాధించి అరుదైన రికార్డు తన పేరిట లిఖించుకున్నారు. వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య రెండు లక్షల పై చిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. బిజెపికి చెందిన ఆరూరి రమేశ్, బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కు మార్ రెండు, మూడు స్థానాలకే పరిమితమయ్యారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్... బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితపై 3లక్షల 24వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ 45వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. భువనగిరి హస్తం పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి లక్షా 95వేల ఓట్ల పైచిలుకు తేడాతో గెలుపొందారు. నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి 88వేలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. పెద్దపల్లిలో గడ్డం వంశీకృష్ణ లక్షా 31వేల ఓట్ల మెజారిటీ సాధించారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1.26 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఆదిలాబాద్‌లో కమలం అభ్యర్థి గోడం నగేశ్ సమీప ప్రత్యర్థి ఆత్రం సుగుణపై 78వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయదుందుబి మోగించారు. డికె అరుణ విజయం చివరి వరకు దూబూచులాడింది. నిజామాబాద్‌లో బిజెపి అధ్యర్థి ధర్మపురి అర్వింద్ లక్షా 9వేల 241 ఓట్ల తేడాతో సమీప ప్రత్యర్థి జీవన్‌రెడ్డిపై ఘన విజయం సాధించారు.చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన రంజిత్‌రెడ్డిపై విజయం సాధించారు. మహబూబ్‌నగర్ ఉత్కంఠ భరిత పోరులో డికె అరుణ 4వేల ఓట్లకు పైచిలుకు స్వల్ప తేడాతో సమీప ప్రత్యర్థి వంశీచందర్‌రెడ్డిపై గెలుపొందారు. బిజెపి,కాంగ్రెస్ మధ్య రౌండ్ రౌండ్‌కు విజయం దోబూచులాడగా ఎట్టకేలకు డికె అరుణ గట్టెక్కారు. ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో కనీసం ప్రభావం చూపలేకపోయింది. ఖమ్మం,మహబూబాబాద్ స్థానాల్లో మాత్రమే రెండో స్థానానికి గులాబీ పార్టీ పరిమితమైంది. బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న మెదక్‌లోనూ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. మిగతా స్థానాల్లోనూ మూడో స్థానానికి గులాబీ పార్టీ పడిపోయింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసి 3లక్షల 38వేల ఓట్లతో ఐదోసారి విజయాన్ని సొంతం చేసుకున్నారు.

| గెలిచిన అభ్యర్థి | పార్టీ | నియోజకవర్గం | మెజారిటీ |
|---|---|---|---|
| అసదుద్దీన్ ఓవైసి | ఎంఐఎం | హైదరాబాద్ | 3.38లక్షలు |
| కిషన్‌రెడ్డి | బిజెపి | సికింద్రాబాద్ | 52వేలు |
| ఈటల రాజేందర్ | బిజెపి | మల్కాజ్‌గిరి | 3.87లక్షలు |
| కొండా విశ్వేశ్వర్‌రెడ్డి | బిజెపి | చేవెళ్ల | 1.64లక్షలు |
| డికె అరుణ | బిజెపి | మహబూబ్‌నగర్ | 4,500 |
| మల్లు రవి | కాంగ్రెస్ | నాగర్‌కర్నూల్ | 94 వేలు |
| రఘువీర్‌రెడ్డి | కాంగ్రెస్ | నల్లగొండ | 5.51లక్షలు |
| కిరణ్‌కుమార్‌రెడ్డి | కాంగ్రెస్ | భువనగిరి | 2 లక్షలు |
| రఘునందన్‌రావు | బిజెపి | మెదక్ | 35వేలు |
| సురేశ్ షెట్కార్ | కాంగ్రెస్ | జహీరాబాద్ | 47వేలు |
| గోడం నగేశ్ | బిజెపి | ఆదిలాబాద్ | 84వేలు |
| ధర్మపురి అర్వింద్ | బిజెపి | నిజామాబాద్ | 1.13లక్షలు |
| బండి సంజయ్ | బిజెపి | కరీంనగర్ | 2.20లక్షలు |
| గడ్డం వంశీకృష్ణ | కాంగ్రెస్ | పెద్దపల్లి | 1.31లక్షలు |
| కడియం కావ్య | కాంగ్రెస్ | వరంగల్ | 2.02లక్షలు |
| బలరాం నాయక్ | కాంగ్రెస్ | మహబూబాబాద్ | 3.25లక్షలు |
| రఘురాంరెడ్డి | కాంగ్రెస్ | ఖమ్మం | 4.67లక్షలు |



గాంధీభవన్‌లో బిజెపి శ్రేణుల విజయోత్సవాలు

# హస్తం, కమలం హోరాహోరీ

>> వహిస్తున్న సొంత జిల్లా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి డికె అరుణ స్వల్పమెజార్టీతో గెలవడం అదే విధంగా రేవంత్‌రెడ్డి ఎంపిగా ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపొందడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం ఆవిరై నిరాశ నిస్పృహ ఆవరించాయి. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా 2019 జరిగిన ఎన్నికల్లో 9 పార్లమెంట్ అభ్యర్థులు గెలిపించుకోగా బిజెపి, కాంగ్రెస్ గెలుపొందిన ప్రతీ చోట రెండో స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థులే నిలిచారు.మెదక్,మహబూబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మూడో స్థానంలో నెట్టి వేయడం గెలుపు ఖమ్మం కాంగ్రెస్ ఎంపి గా రామసహాయం రఘురాంరెడ్డి 3.5లక్షలకు పైగా ఓట్లతో గెలిచి దేశంలోనే అత్యంత ముందు ఫలితం వెల్లడైన నియోజకవర్గంగా 2024 ఎన్నికల ఫలితాలరోజున దేశం దృష్టిని ఆకర్షించారు. బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరావుపై ఆయన ఘనవిజయం సాధించారు. తెలుగు రాష్ట్రాల పార్లమెంట్ ఎన్నికల చరిత్రలో నల్లగొండ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి రికార్డు విజయం సాధించారు. సమీప బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిపై 5.52లక్షల భారీ మెజార్టీతో రఘువీర్‌గెలిచారు. దీనితో తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక మెజార్టీ సాధించిన ఎంపిగా రికార్డు సృషించారు. 2011లో కడప లోక్‌సభ ఉప ఎన్నికల్లో వైఎస్ జగన్ 5.43లక్షల ఓట్ల ఆధిక్యం సాధించారు. ఇప్పుడు రఘువీర్‌రెడ్డి ఆ రికార్డు అధిగమించారు.పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ లక్షా31వేల 364ఓట్ల మెజార్టీతో తన సమీప బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్‌పై గెలిచారు. గడ్డం వంశీకి 475587 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ 3,44,223 ఓట్లు పొందారు.ఇక్కడ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ 193356 ఓట్లు పొందారు.వరంగల్ నుంచి కడియం కావ్య, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి బలరాంనాయక్, నాగర్‌కర్నూల్ నుంచి మల్లురవి జహిరాబాద్ నుంచి సురేష్‌షట్కర్ గెలిచినారు. 2019లో గెలుపొందిన మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ ఓటమి పాలవడం అందరిని ఆశ్చర్యపరిచింది.కంటోన్మెంట్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో గెలవడం ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఉపఎన్నికల్లో ఓటమి కావడం కాంగ్రెస్‌ను ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన పరిస్థితిలో నెట్టింది ప్రస్తుత ఎన్నికలు.

# నెరవేరని 'డబుల్ డిజిట్'

>> పరిమితమైంది. కానీ ఈసారి 17 స్థానాలలో పోటీ చేశారు. అందులో ఎనిమిది స్థానాలకు గెలుపొందారు. ఆదిలాబాద్ నుంచి గోడెం నగేష్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి దర్మపురి అరవింద్, మెదక్ నుంచి రఘునందన్‌రావు, మల్కాజిగిరి నుంచి ఈటల రాజేందర్, సికింద్రాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి డికె అరుణలు గెలుపొందారు. ఖమ్మం జిల్లాల్లో బిజెపి తాండ్ర వినోద్‌రావు మూడవ స్థానానికి పరిమితం అయ్యారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన రఘురామిరెడ్డి, బిఆర్ఎస్ నుంచి పోటీకి దిగిన నామానాగేశ్వర్‌రెడ్డి రెండవ స్థానంలో ఉన్నారు. అయితే కాంగ్రెస్ రఘునామిరెడ్డికి తాండ్ర వినోద్‌రావు గట్టిపోటీని ఇవ్వలేకపోయారు. అదేవిధంగా నల్గొండ జిల్లాలో సైదిరెడ్డి కూడా అదే పరిస్థితి నెలకొంది. రెండవ స్థానానికే పరిమితం అయ్యారు.

బిజెపి కార్యాలయంలో సంబురాలు

రాష్ట్రంలో ఎనిమిది స్థానాలు గెలుపొందండపై బిజెపి నేతలు సంబురాలు చేసుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఇంటి వద్ద కూడా సంబురాలు నిర్వహించారు. కిషన్‌రెడ్డి, ఆయన సతీమణి కావ్య కిషన్‌రెడ్డి టపాసులు కాల్చారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ సైతం నిర్వహించారు.

**గెలిచిన నేతలు**

ఆదిలాబాద్ నుంచి గోడెం నగేష్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి దర్మపురి అరవింద్, మెదక్ నుంచి రఘునందన్‌రావు, మల్కాజిగిరి నుంచి ఈటల రాజేందర్, సికింద్రాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, చేవెళ్లనుంచి కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్‌నుంచి డికెఅరుణలు గెలుపొందారు.

## వారం - వర్జ్యం

తేది : 05-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
చతుర్దశి రా.7.55,
కృత్తిక రా.9.15,
వర్జ్యం ఉ.9.55-11.26,
దు.11.48-12.40,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. నూతన విద్యావకాశాలు.

**వృషభం:** కొత్త మిత్రులతో పరిచయాలు. వస్తు, వస్త్రలాభాలు పొందుతారు.

**మిథునం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి.

**సింహం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు ముందుకు సాగవు.

**వృశ్చికం:** ఇంటాబయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**ధనుస్సు:** దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్యపనులలో విజయం సాధిస్తారు.

**మకరం:** పనుల్లో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**మీనం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీగణేష్

# ఘన విజయం

>> సాధించారు. బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత సాయన్నకు 34 వేల 221 ఓట్లు సాధించి 3వ స్థానంలో నిలిచింది.

**ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా**

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తనను గెలిపించేందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర _లకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తన విజయం కోసం సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పొంగులేలి శ్రీనివాస్ రెడ్డి, సిఎం సోదరుడు ఎనుములు క్రిష్ణా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లతో పాటు నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డుప్రాంతాన్నీ జిహెచ్‌ఎంసీలో విలీనం అయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్, ముప్పిడి మధుకర్, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని'కారు'

>> 2024లో ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఒక ఎంపీ సీటు కూడా గెలువకపోయినా 16.70శాతం ఓట్లు సాధించింది. ఖమ్మం,మహబూబాబాద్ లోకసభ స్థానాల్లో రెండో స్థానంలో నిలబడిన బిఆర్ఎస్ మిగతా 14 ఎంపీ స్థానాల్లో మూడో స్థానంలోకి వెళ్లింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో బిఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కే పరిస్థితి లేదు. ఇక్కడ నాలుగో స్థానంలో ఉంది. గడిచిన అసెంబీ ఎన్నికల్లో ఇదే బిఆర్ఎస్ 37.35 శాతం ఓట్లు సాధించింది. అసెంబ్లీల్లో 39 ఎమ్మెల్యే సీట్లను గెలిచింది. అందులో నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వలస వెళ్లారు కూడా.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 423054
2nd Prize Rs.7000/- 91184
3rd Prize Rs.3500/-
02235 02986 05132 10108 23558
46798 63118 76258 81215 97307
4th Prize Rs.200/-
1135 1284 2348 3643 5288 5958 6183
6480 6706 7274
5th Prize Rs.100/-
0708 1591 3764 4890 5735 6401 6428
6435 7204 8658
6th Prize Rs.50/-
0195 1408 2707 4925 6042 7404 9184
0329 1416 2767 4939 6119 7472 9297
0375 1441 3020 5002 6360 7491 9491
0505 1460 3044 5313 6379 7627 9600
0524 1599 3459 5318 6396 7665 9649
0681 1931 3593 5353 6483 7850 9743
0760 1938 3748 5461 6556 7927 9784
0822 2214 3768 5721 6792 7944 9817
0896 2261 3799 5904 6929 7982 9822
0913 2276 3961 5922 6972 8181 9910
1025 2306 4114 5970 7112 8227
1150 2392 4156 5988 7120 8328
1195 2582 4415 5991 7286 8432
1200 2585 4729 6014 7341 8450
1311 2588 4836 6036 7352 8766

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 215268
2nd Prize Rs.7000/- 77589
3rd Prize Rs.3500/-
01049 07243 08523 19830 21709
36251 45714 78651 91109 99240
4th Prize Rs.200/-
3351 4548 4881 5227 5336 6911 6969
9243 9965 9987
5th Prize Rs.100/-
0568 1196 2879 3629 4833 5490 6288
7487 9347 9732
6th Prize Rs.50/-
0102 2145 3344 4863 6267 7603 9354
0159 2263 3362 4913 6452 7681 9399
0211 2450 3404 4925 6454 7807 9400
0280 2480 3547 4933 6476 7849 9479
0283 2515 3778 5214 6793 8014 9685
0540 2526 3804 5334 7152 8135 9692
0582 2587 3871 5395 7157 8353 9742
0740 2610 3872 5406 7160 8376 9932
0825 2664 4114 5539 7180 8443 9939
0831 2748 4195 5652 7194 8539 9942
1078 2821 4280 5671 7202 8821
1446 2930 4427 5860 7357 9003
1484 2936 4680 5922 7396 9046
2005 2968 4784 6038 7445 9238
2028 3045 4839 6116 7590 9270

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 356457
2nd Prize Rs.7000/- 70314
3rd Prize Rs.3500/-
07304 15568 16973 31235 34597
44395 67042 68543 84721 86644
4th Prize Rs.200/-
1248 1936 2478 2901 5160 5539 5544
6017 6287 9676
5th Prize Rs.100/-
0358 1242 2082 3176 3468 4146 5787
6700 9634 9714
6th Prize Rs.50/-
0009 2018 3730 5037 6218 7932 9414
0078 2319 3906 5179 6293 7952 9501
0179 2338 3999 5203 6329 8106 9563
0460 2351 4002 5272 6467 8176 9668
0509 2481 4049 5299 6495 8268 9669
0749 2581 4238 5424 6506 8372 9782
0814 2611 4306 5428 6655 8624 9930
0832 2636 4637 5471 6847 8731 9941
0908 2829 4651 5507 6989 8896 9975
0927 2976 4706 5543 7209 9031 9981
0992 3061 4768 5679 7285 9076
1039 3138 4853 5873 7598 9091
1184 3197 4899 6062 7629 9124
1251 3420 4971 6083 7681 9303
1674 3682 5013 6129 7777 9313

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 734534
2nd Prize Rs.7000/- 00209
3rd Prize Rs.3500/-
07489 21314 34233 39333 42601
44484 60804 74617 82213 87361
4th Prize Rs.200/-
1139 1491 2532 2564 2574 2597 3211
6723 7071 8842
5th Prize Rs.100/-
0586 2684 4080 4860 4894 6061 6986
7707 8836 9911
6th Prize Rs.50/-
0062 2139 3183 4744 5756 7403 9218
0139 2280 3376 4750 5840 7463 9221
0307 2443 3381 4779 5960 7506 9386
0553 2473 3454 4785 6042 7633 9391
0650 2628 3535 4815 6047 7672 9494
1251 2629 3589 4900 6147 7939 9761
1294 2706 3995 5016 6187 7960 9764
1308 2732 4003 5243 6233 8050 9830
1509 2755 4078 5261 6257 8090 9875
1621 2771 4124 5349 6608 8334 9928
1640 2776 4142 5495 6722 8548
1686 2784 4390 5585 6871 8577
1824 2803 4429 5603 6940 8628
1889 2894 4609 5618 7000 8717
1943 3070 4709 5684 7396 9137

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 551946
2nd Prize Rs.7000/- 21180
3rd Prize Rs.3500/-
12371 29703 37188 44155 44420
55677 67670 78513 81371 82922
4th Prize Rs.200/-
1022 2503 2832 4688 5673 6680 6711
6901 9601 9783
5th Prize Rs.100/-
1690 2079 2216 3940 4899 4952 5498
5807 7156 8986
6th Prize Rs.50/-
0267 2183 3423 4624 5879 7056 9385
0275 2329 3506 4699 5884 7325 9518
0440 2541 3568 4710 5943 7412 9529
0517 2577 3677 4795 6048 7512 9669
0766 2778 3816 4805 6078 7527 9716
0783 2839 3870 4917 6109 7680 9734
1021 2925 3975 5019 6160 8001 9801
1129 2988 4054 5070 6226 8046 9955
1425 3034 4074 5132 6367 8102 9961
1707 3106 4092 5189 6401 8402 9979
1724 3183 4107 5465 6402 8422
1750 3253 4127 5536 6503 8433
1770 3287 4258 5557 6601 8860
1882 3332 4316 5565 6687 8965
2156 3365 4513 5599 6844 9060

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 396717
2nd Prize Rs.7000/- 81845
3rd Prize Rs.3500/-
01821 02985 09435 47122 51026
56811 62006 70209 72884 79446
4th Prize Rs.200/-
0337 2074 3707 4056 4738 5965 6595
6805 7362 8596
5th Prize Rs.100/-
1301 1692 2241 2288 4424 4800 5627
7953 8338 8851
6th Prize Rs.50/-
0055 1215 2089 3909 6036 7318 9073
0093 1276 2120 4071 6052 7516 9123
0096 1280 2302 4295 6053 7544 9149
0135 1368 2396 4563 6070 7909 9208
0185 1502 2469 4587 6089 8095 9389
0224 1518 2622 4732 6146 8322 9496
0420 1553 2849 4926 6276 8341 9498
0537 1648 3010 5267 6281 8422 9592
0652 1676 3035 5311 6567 8551 9605
0733 1677 3146 5371 6636 8590 9746
0771 1698 3233 5397 6692 8828
0953 1753 3403 5483 6821 8887
1000 1859 3615 5494 6900 8930
1023 1950 3697 5751 7131 9004
1129 1967 3842 5925 7159 9009

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 224115
2nd Prize Rs.7000/- 84917
3rd Prize Rs.3500/-
21169 27065 34318 48401 49345
51663 74666 92152 94990 98897
4th Prize Rs.200/-
0913 3772 4425 4744 5033 7797 8031
8073 8931 8946
5th Prize Rs.100/-
1043 1394 3629 4098 4248 4764 6100
7632 8591 9077
6th Prize Rs.50/-
0150 1957 3505 5015 6484 8098 9112
0268 2039 3529 5189 6513 8125 9187
0408 2220 3694 5228 6686 8157 9363
0455 2230 3738 5364 6731 8197 9507
0589 2354 3798 5525 6812 8245 9581
0843 2422 3813 5726 6907 8371 9622
0984 2533 4011 5919 7200 8419 9672
1229 2575 4080 6139 7524 8503 9699
1337 2634 4225 6152 7597 8537 9710
1351 2917 4278 6218 7637 8560 9754
1420 2998 4507 6239 7684 8806
1509 3127 4636 6252 7902 8900
1524 3220 4732 6293 8062 8939
1591 3377 4878 6327 8094 8990
1600 3494 4988 6332 8095 9023

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 685692
2nd Prize Rs.7000/- 62958
3rd Prize Rs.3500/-
00958 19248 37118 41318 51676
53578 60350 62330 72373 90831
4th Prize Rs.200/-
1523 1588 2564 3146 4420 4622 5689
6919 8089 9979
5th Prize Rs.100/-
0686 2819 3714 4397 4473 4717 5563
7546 7677 8510
6th Prize Rs.50/-
0024 1865 3700 5444 6375 7451 9614
0036 1937 3810 5476 6441 7475 9652
0082 2024 3906 5481 6549 7515 9683
0138 2176 4173 5635 6565 7686 9731
0146 2179 4411 5695 6617 7810 9734
0274 2426 4498 5766 6691 7816 9741
0355 2457 4510 5863 6769 7886 9759
0636 2468 4608 5882 6832 7936 9870
0713 2479 4648 5967 6996 8371 9899
0934 2870 4766 5994 7106 8560 9961
0981 2908 5024 6017 7267 8566
1266 2985 5047 6168 7303 8645
1309 3133 5110 6195 7422 9287
1393 3515 5132 6269 7433 9598
1775 3590 5137 6317 7448 9606

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 132794
2nd Prize Rs.7000/- 23817
3rd Prize Rs.3500/-
14076 24248 30182 37104 43565
45030 48966 53739 74894 98650
4th Prize Rs.200/-
1019 2770 3221 4645 4756 5857 6089
6628 6944 8579
5th Prize Rs.100/-
0923 1156 3384 5979 6147 6413 7516
7919 8266 9623
6th Prize Rs.50/-
0086 1679 2832 4768 6681 7725 9108
0185 1799 2918 4878 6705 7937 9120
0249 1916 3018 4899 6884 7972 9511
0385 1963 3095 4909 6936 8012 9541
0635 2002 3419 4964 7010 8044 9626
0857 2236 3561 5401 7087 8053 9661
0897 2395 3637 5469 7113 8058 9773
0961 2415 3650 5625 7473 8082 9846
1054 2501 3750 6045 7487 8160 9864
1163 2534 3766 6059 7573 8338 9980
1373 2642 3768 6112 7631 8363
1496 2656 3884 6295 7662 8478
1521 2726 3936 6408 7667 8532
1563 2771 4097 6447 7707 8562
1673 2813 4136 6596 7721 8569

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 435786
2nd Prize Rs.7000/- 53411
3rd Prize Rs.3500/-
00221 11886 24886 28108 30223
41761 48603 87144 93086 93915
4th Prize Rs.200/-
0176 0683 1442 1513 2086 2842 4243
5811 7126 9592
5th Prize Rs.100/-
0185 0430 1214 2377 3284 4138 5529
6722 7688 8425
6th Prize Rs.50/-
0126 1898 3055 4459 5569 6687 9075
0268 1933 3282 4521 5678 6784 9194
0371 2036 3492 4556 5754 6895 9436
0538 2091 3557 4570 5782 6934 9548
0603 2098 3833 4593 5843 6943 9640
0852 2116 3867 4620 5888 7052 9642
0875 2188 3887 4899 5922 7053 9783
1038 2272 4034 4904 5964 7184 9838
1105 2335 4133 4938 5965 7295 9894
1114 2534 4148 4949 6145 7671 9914
1261 2658 4230 5074 6262 8474
1412 2801 4277 5239 6273 8490
1421 2863 4301 5309 6328 8750
1537 2974 4363 5472 6465 8801
1889 2999 4430 5474 6475 8840

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 153516
2nd Prize Rs.7000/- 18996
3rd Prize Rs.3500/-
18149 29536 31538 42422 42800
64387 75931 86597 97216 97565
4th Prize Rs.200/-
1304 1336 3509 4285 6510 6820 7723
8033 8110 9419
5th Prize Rs.100/-
0464 0601 1137 1732 2293 2360 2999
4088 5756 7911
6th Prize Rs.50/-
0150 1515 3017 4307 5985 7547 8686
0171 1525 3065 4313 6210 7563 8803
0259 1622 3093 4495 6296 7616 9032
0272 1766 3378 4597 6462 7644 9162
0318 1778 3438 4631 6608 7655 9680
0339 2038 3450 4664 6634 7935 9768
0627 2149 3720 4832 6728 8070 9784
0654 2305 3779 4859 6763 8101 9810
0802 2368 3818 4897 6987 8174 9823
0860 2379 3920 5199 7170 8384 9927
0992 2690 4101 5519 7295 8498
1099 2696 4147 5546 7407 8604
1150 2715 4221 5587 7469 8611
1190 2718 4265 5927 7500 8657
1478 2878 4294 5956 7522 8666

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 728898
2nd Prize Rs.7000/- 52187
3rd Prize Rs.3500/-
17592 28131 39721 41306 52768
63712 74764 85237 96349 96892
4th Prize Rs.200/-
1979 2526 2849 2930 3217 6584 7925
9188 9252 9399
5th Prize Rs.100/-
0432 0690 2128 2174 3045 5639 6290
6642 8030 9152
6th Prize Rs.50/-
0021 1704 3192 4690 5887 7320 8755
0336 1739 3295 4710 5948 7337 8839
0368 1828 3370 4715 5978 7536 9100
0485 2015 3383 4892 6003 7547 9178
0568 2151 3384 4955 6263 7700 9306
0756 2202 3535 5043 6381 7923 9425
0944 2230 3657 5055 6416 7933 9432
1207 2290 3767 5211 6569 7951 9505
1238 2486 3782 5216 6588 7984 9772
1248 2487 3970 5587 6665 8251 9941
1356 2516 4089 5600 6869 8462
1493 2550 4412 5666 6872 8493
1529 2568 4428 5774 6886 8495
1669 3159 4547 5822 6974 8551
1675 3170 4670 5842 7163 8616

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha


హైదరాబాద్ 5-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 126 పేజీలు: 10+4 వెల: 6.50

వరుసగా మూడోసారి అధికారంలోకి వస్తూ కొత్త చరిత్రను సృష్టించిన ఎన్డీయే ఈ సారి తన ఆధిక్యతను పెంచుకోలేకపోయింది. 300 కంటే తక్కువ సీట్లు రావడం గమనించవలసిన అంశం. అదే సమయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నాయకత్వంలోని 'ఇండియా కూటమి' తన స్థానాలను గణనీయంగా పెంచుకొంది. రెండు కూటముల మధ్య పోరునువ్వా నేనా? అన్నట్లుగా సాగడం గమనార్హం.



## వరుసగా మూడోసారి అధికారపీఠం అధిష్ఠించనున్న ఎన్డీఏ
## బిజెపికి గట్టి పోటీ ఇచ్చిన 'ఇండియా' కూటమి
## గణనీయంగా పెరిగిన కాంగ్రెస్ సీట్లు
## అధికారం కోసం ఇండియా కూటమి ప్రయత్నం
## స్వతంత్రులు, చిన్న పార్టీలను దువ్వుతున్న 2 ప్రధాన కూటములు

# మోడీ హ్యాట్రిక్




**న్యూఢిల్లీ, జూన్ 4:** సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించింది. బిజెపినేతలు ఆశించిన మెజార్టీ సంఖ్యాబలం లేకపోయినా అధికారం చేపట్టే మెజార్టీస్థానాలను దక్కించుకుని ప్రధానిమోడీ మూడోసారి ప్రధాని పదవి చేపట్టేందుకు మార్గం సుగమమం చేసింది. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో అధికార ఎన్టీయే కూటమికి 294 స్థానాలు రాగా ప్రతిపక్ష ఎన్డీయే కూటమికి 231 స్థానాలు దక్కాయి. స్వతంత్రులు ఇతరులుగా 18 మంది గెలిచారు. రాజ్యాంగాన్ని సవరించడం లేదా రద్దుచేసే కుట్రలు జరుగుతున్నాయని, రాజ్యాంగపరిరక్షణకు కూటమి కట్టుబడి ఉందని

>>2



మంగళవారం ఢిల్లీలో బిజెపి సంబురాలు

### ఇది 140 కోట్ల ప్రజల విజయం: ప్రధాని మోడీ

ఎన్డీఏ కూటమికి దేశప్రజలు వరుసగా మూడోసారి పట్టం కట్టి ఆశీర్వదించారని ప్రధాని మోడీ పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజయమని 140 కోట్ల భారతీయుల విజయంగా మోడీ అభివర్ణించారు.

### రాజ్యాంగ పరిరక్షణకే మా పోరాటం: రాహుల్

లోక్‌సభ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నట్లు రాహుల్ గాంధీ అన్నారు. తమ పోరాటం రాజ్యాంగ పరిరక్షణకేనని అన్నారు. దేశ ప్రజలు సరైన నిర్ణయం ప్రకటిస్తారని తనకు ముందునుంచీ ఎంతో నమ్మకం ఉందన్నారు.



### తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి
## నువ్వా, నేనా?
### చెరో 8 స్థానాలు కైవసం, ఎంఐఎం-1

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్4:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో జాతీయ పార్టీలు కాంగ్రెస్,బిజెపి నువ్వానేనా అన్నట్లు తలపడ్డాయి. డబుల్ డిజిట్‌పై కన్నేసిన రెండు పార్టీలు హోరాహోరీగా పోరాడిన ఓటర్లు మాత్రం ఎవరికీ పూర్తి స్థాయిలో పట్టం కట్టలేదు. 17 స్థానాలకుగాను కాంగ్రెస్, బిజెపి చేరో 8 స్థానాల్లో విజయం

>>2



## ఎపిలో 'త్రిపక్ష' ప్రభంజనం

### కొట్టుకుపోయిన వైఎస్సార్సీ
### పవన్ జనసేన, బిజెపితో కలిసి కొత్త చరిత్ర సృష్టించిన టిడిపి
### 21 సీట్లు పోటీ చేసి నూరు శాతం ఫలితాలు సాధించిన పవన్

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో అనుహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలుగుదేశం, జనసేన, బిజెపితో కూడిన మహాకూటమికి దాటికి అధికార వైకాంగ్రెస్ తట్టుకోలేక పోయింది. ఈ ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్దానాల్లో కేవలం 10 సీట్లు మాత్రమే వైకాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. 21 స్దానాలకు

>>2

## హస్తం, కమలం
# హోరాహోరీ



### 40.11శాతం ఓట్లతో 8 స్థానాలు కాంగ్రెస్ కైవసం
### రేవంత్ హవాకు బ్రేక్ వేసిన మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరి

**హైదరాబాద్, జూన్4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లోక్‌సభ ఎన్నికల బిజెపి, కాంగ్రెస్ హోరాహోరిగా పోరాడి చెరి ఎనిమిది స్థానాలు పాగావేయగా కారు మాత్రం ఎన్నికల బరిలో నుంచి పరారైపోయింది. బిఆర్ఎస్ ఎన్నికల పట్టికలో మూడోస్థానంకు ఈ రెండు జాతీయ పార్టీలు నెట్టివేశాయి. కాంగ్రెస్ పార్టీ 40.11శాతం ఓట్లు పడ్డాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల కంటే కేవలం 0.39శాతం అధికంగా ఓట్లు మాత్రమే ఈఎన్నికల్లో పొందింది. 2023లో జరిగిన ఎన్నికలలో పోటీ చేసిన 118 నియోకవర్గాల ప్రాతిపదికన చూస్తే కాంగ్రెస్‌కు 39.72 శాతం ఓట్లు వచ్చాయి. 2023 నవంబర్ 30న జరిగి అసెంబ్లీ బిజెపి 111నియోజకవర్గాలలో పోటీచేయగా 14.88శాతం ఓట్లురాగా ప్రస్తుతం 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోటీ చేయగా 35.01శాతం ఓట్లు వచ్చాయి. 119 అసెంబ్లీ సీట్లలో పోటీచేసిన బిఆర్ఎస్ 37.62శాతం ఓట్లు పొందగా ప్రస్తుతం ఆ పార్టీ ఓట్లవాటా16.70 ఓట్లశాతంకు పడిపోయింది. తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై బిఆర్ఎస్‌ను తుడిచిపెట్టామనే సంతృప్తి మిగిలినా ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు అసంతృప్తినే మిగిల్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యమం

>>2

## నలుగురు తెలుగు విద్యార్థులకు నీట్ ఫస్ట్ ర్యాంక్

3లో

# కనిపించని 'కారు'



### ఒక్క ఎంపి సీటు సాధించని వైనం
### రెండు చోట్ల రెండో స్థానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్4:** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఖాతా తెరవలేదు. దారుణ పరాజయాన్ని చవిచూసింది. రాష్ట్రంలోని 17 స్థానాల్లో పోటీ చేసిన గులాబీ పార్టీ అభ్యర్థులు ఒక్కచోట కూడా గెలువకపోగా సంపూర్ణ ఓటమిని మూటగట్టుకొంది. బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్ లోక్‌సభ స్థానాన్ని సైతం బిఆర్ఎస్ నిలబెట్టుకోలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సార్వత్రిక ఎన్నికలను సావాల్‌గా తీసుకున్న బిఆర్ఎస్.. గౌరవ ప్రదమైన స్థానాలే లక్ష్యంగా పెట్టుకుంది. సిట్టింగ్ ఎంపీలు,ఎమ్మెల్యేలు,నేతలు పార్టీని వీడినా కొత్త స్థానాల్లో ఇతరులకు అవకాశం కల్పించారు. 12 జనరల్ సీట్లలో ఆరింటిని బీసీ సమాజిక వర్గానికి కేటాయించారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించారు. క్షేత్ర స్థాయిలోనూ సమావేశాలు నిర్వహించి పార్టీని ఎన్నికలను సమాయత్తం చేశారు. అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత అభ్యర్థులకు మద్దతుగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బహిరంగ సభలతో పాటు బస్సు యాత్ర,రోడ్ షోలో ద్వారా ప్రచారం చేశారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ ధ్యేయంగా ప్రశ్నించే గొంతుకగా బిఆర్ఎస్ అభ్యర్థులను లోక్‌సభకు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్,హరీశ్‌రావు,మాజీ మంత్రులు,నేతలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే ఇవేవీ కూడా గులాబీ పార్టీకి కలిసి రావడం లేదు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు బోణి కొట్టలేదు. ఒక్క చోట కూడా బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించలేదు. పార్టీ అధినేత కెసిఆర్ ఎమ్మెల్యేగా ఉన్న గజ్వేల్ నియోజకవర్గం ఉన్న మెదక్‌పై బిఆర్ఎస్ భారీగా ఆశలు పెట్టుకొంది, ఎమ్మెల్యేలు ఉన్నందున మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, పెద్దపల్లి తదితర స్థానాల్లోనూ మంచి ఫలితాలు ఉంటగాయని అనుకున్నారు. అయితే ఇక్కడ కూడా బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రభావం చూపలేకపోయారు. 17 స్థానాల్లో ఒక్క చోట కూడా గెలుపు అందుకోలేకపోయారు. చరిత్రలో ఏనాడు కూడా బిఆర్ఎస్‌కు ఇంత దారుణ ఫలితాలు రాలేదు. పార్టీ పెట్టిన తర్వాత 2004లో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసిన టిఆర్ఎస్ ఐదు స్థానాలను గెల్చుకొంది. 2009లో మహాకూటమిలో భాగస్వామిగా పోటీ చేసి కేవలం రెండు స్థానాలకు మాత్రమే పరిమితమైంది. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ సమయంలో 2014లో ఒంటరిగా పోటీ చేసి అత్యధికంగా 11 స్థానాల్లో విజయం సాధించింది. 2019లో బిఆర్ఎస్ 9 ఎంపీ స్థానాలను గెలుచుకుంది.

>>2



### కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీగణేష్
## ఘన విజయం

**కంటోన్మెంట్,జూన్ 4 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోనె మ్రంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ 53 వేల 274 ఓట్లు రాగా తమ సమీప బిజెపి అభ్య ర్థి డాక్టర్ వంశా తిలక్‌కు 40 వేల 445 ఓట్లు రాగా 13 వేల 206 ఓట్ల మెజార్టీతో విజయం

>>2

# నెరవేరని 'డబుల్ డిజిట్'




### బిజెపి 8 సీట్లకే పరిమితం
### పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంబురాలు

**హైదరాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి సత్తా చాటింది. గతంలో కంటే ఎక్కువ స్థానాలలో గెలుపొంది. డబుల్ డిజిట్ పక్కా అనుకున్నప్పటికీ ఎనిమిది స్థానాలకే పరిమితం అయింది. ఎవరితో పొత్తు పెట్టుకోమని, సొంతంగా పోటీ చేస్తామని ప్రకటించింది. అందులో భాగంగానే 17 స్థానాలలో బిజెపి పోటీ చేసింది. గతంలో కంటే అనూహ్య రీతిలో ప్రచారం నిర్వహించినప్పటికీ ఎనిమిది స్థానాలకే పరిమితం అయింది. తెలంగా నుంచి డబుల్ డిజిట్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అగ్ర నాయకత్వం ఆశలు పెట్టుకుంది. కానీ ఆ ఆశ నెరవేరలేదు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, హోంమంత్రి అమిత్ షాతో పాటు చాలా మంది అగ్రనేతలు ప్రచారం నిర్వహించారు. వచ్చి నేతలంతా డబుల్ డిజిట్ పక్కా అంటూ ధీమాను వ్యక్తం చేశారు. హోరాహోరీగా ప్రచారాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, హోంమంత్రి అమిత్ షాలు రోడ్‌లు, బహిరంగ సభలు నిర్వహించారు. దాదాపు 10 నుంచి 12 సార్లు ప్రధాని, హోంమంత్రిలు రాష్టానికి వచ్చి ప్రచారాలు నిర్వహించారు. వీరితో పాటు కేంద్ర మంత్రులు కూడా రాష్ట్రంలో ప్రచారాలు నిర్వహించారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి మధ్య హోరాహోరిగా ఉండడంతో చెరి ఎనిమిది స్థానాలతో సరిపెట్టుకున్నాయి. దీంతో బిజెపి అనుకున్న లక్ష్యాలను నెరవేరలేదు. కాగా గత పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే బిజెపి ఎక్కువ స్థానాలను గెలచుకుంది. గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి నాలుగు స్థానాలకే పరిమితి అయింది. 2019లో బిజెపికి సికింద్రాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ నాలుగు స్థానాలకే

>>2

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.

-అరిస్టాటిల్

# అనూహ్య విజయం


కాలం కలిసి వస్తే మట్టిపట్టుకున్నా బంగారం అవుతుందంటారు. తెలుగుదేశం పార్టీ కూటమికి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దశ వచ్చింది. ఈ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఈసారి విజయ అవకాశాలున్నాయని మొదటి నుంచి అంచనాలు వెలువడుతున్నా ఇంత భారీ విజయం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేకూరుస్తారని తలలు పండిన రాజకీయ పరిశీలకులు కూడా ఊహించలేదు. అందరిని ఆశ్చర్యపరిచే ఫలితాలు వెలువడ్డాయి. 2019 ఎన్నికల్లో 151 సీట్లతో భారీ విజయం సాధించిన వైసిపి ఈసారి ఈ ఎన్నికల్లో ఇంతటి పరాజయం పాలుకావడం ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా గెలుపు తమదేననే దీమాలోనే ఉన్నారు. కొందరు నేతలు అయితే సంబరాలు జరుపుకునేందుకు సమాయత్తం కావల్సిందిగా పిలుపునిచ్చారు. వారి ఊహలు, అంచనాలు పటాపంచలు చేస్తూ వైసిపి అంతకు ముందు కూడా లేని అవమానకర పరాజయం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేకూర్చారు. ఇదే తెలుగుదేశం మీద అభిమానంతోనో లేక ప్రేమతోనో మరేమైనా కారణాలతో ఇలా ఓట్లు వేశారా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు ప్రజలకు ఐదేళ్లలో పెద్దగా చేసింది ఏమీ లేదని చెప్పొచ్చు. దీనికి తోడు నవరత్నాల పేరుతో జగన్మోహన్ రెడ్డి లక్షలాది మంది బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు, మహిళలకు, రైతులకు ఒకరికి ఏమిటి అన్ని వర్గాలకు ఏదో పథకం రూపంలో ఆర్థికంగా చేయూతనిచ్చారు. నేరుగా వారి బ్యాంకు అకౌంట్లలో డబ్బులు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా బటన్ నొక్కే కార్యక్రమం ప్రారంభించారు. సంక్షేమ కార్యక్రమాల్లో అగ్రస్థానంలో ఉన్నా నిర్మాణాత్మకమైన అభివృద్ధి విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కనీసం ఆవైపు తొంగిచూడలేదనే చెప్పొచ్చు. ప్రాజెక్టుల గూర్చి పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల పంట పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అశ్రద్ధ చేశారు. వీటితోపాటు కక్ష రాజకీయాలవైపు అడుగులు పడ్డాయి. వీటన్నింటిని మించి వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో సొంతపార్టీలోనే అసంతృప్తి ఏర్పడింది. ఇది ప్రచారానికి బాగానే కన్పించినా వాలంటీర్ల ద్వారా పథకాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం చేసినా కిందిస్థాయిలో ఉన్న రాజకీయ నాయకులను నిర్వీర్యం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రతినిధులకు పని లేకుండా పోయింది. అన్ని పనులకు గ్రామ వాలంటీర్లే ముందు ఉండడం సర్పంచ్‌లు, మండల అధ్యక్షులు, ఎంపిటీసీలు, జెడ్పిటీసీలు తదితర స్థానిక ప్రతినిధులకు ప్రజల్లో ఆదరణ తగ్గిపోయింది. ఒక దశలో శాసన సభ్యులు కూడా పెదవి విరిచే పరిస్థితులు వచ్చాయి. నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలతో సంబంధాలు నేరుగా తనకే ఏర్పాడతాయని భావించడంతో తమను పక్కన పెడుతున్నారనే అసంతృప్తి స్థానిక నేతల్లో పెరిగిపోయింది. ఈ ఎన్నికల్లో ఏదో బిల్లు బెల్లు అన్నట్లుగా పనిచేశారు తప్ప పార్టీ విజయం కోసం మనస్ఫూర్తిగా చేయలేదని చెప్పొచ్చు. ఇక సంక్షేమ కార్యక్రమాలతో జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల అభిమానాన్ని అంతోఇంతో చూరగొంటున్నా స్థానికంగా ఉన్న కొందరునేతల అరాచక చర్యల వల్ల పార్టీపై సామాన్య ప్రజల్లో సైతం విరక్తి కలిగింది. ఇలా కర్ణుడి పరాజయానికి ఎన్నో కారణాలు అన్నట్లు ఇలాంటి కారణాలతో ప్రజలు తెలుగుదేశం వైపు మొగ్గుచూపడంతో వైసిపి ఈ ఎన్నికల్లో అవమానకర ఓటమిని మూటకట్టుకున్నది. పోలింగ్ సమయంలో ఎంతో సుదూర ప్రాంతాల నుండి సొంత డబ్బులు ఖర్చుపెట్టుకొని వారి వారి స్వగ్రామాలకు వెళ్లి ఓట్లు వేశారు. హైదరాబాద్ నుండే లక్షలాది మంది తరలి వెళ్లారంటే అప్పుడే ప్రభుత్వ వ్యతిరేకత ఉందనేది అర్థమైంది. ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో పెరిగిన అసంతృప్తిని తెలుగుదేశం కూటమి బాగా ఉపయోగించుకుందని చెప్పొచ్చు. చంద్రబాబుకి అపారమైన అనుభవం ఉంది. రాజనీతిజ్ఞత కీలేరుకు వాత పెట్టే నేర్పు, అవకాశం కోసం కాచుకొని ఉండే ఓర్పు, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే నేర్పు, నైపుణ్యం అన్ని ఉన్నాయి. గత ఐదేళ్లపాటు ఎన్నో ఒత్తిడిలకు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రతిపక్షంలో ఉన్నా పార్టీని సమైక్యంగా ఉంచడంలోనూ, నడిపించడంలోనూ సమర్థవంతంగా వ్యవహరించారు. అధికారంలో ఉన్నప్పుడు భయపడో, పదవులపై ఆశపడో బెల్లంచుట్టూ ఈగల్లాగా మూగుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీని నడిపించడం అంత సులభం కాదు. అందరివల్ల అయ్యే పనికాదు. ఇప్పుడు పార్టీ విజయానికి ఆయన వ్యూహాలు కూడా ఒక కారణమని చెప్పొచ్చు. బిజెపితో పొత్తు, పవన్ కల్యాణ్‌తో చేతులు కలపడం ఇవన్నీ వ్యూహాత్మక నిర్ణయాలే. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అయితేనేం రాష్ట్రాన్ని ఈ కష్టాల నుండి గట్టెక్కించి అభివృద్ధిపథంలో నడిపించగలుగుతుందనే నమ్మకంతోనే ప్రజలు తెలుగుదేశం పార్టీకి పగ్గాలు అప్పగించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లుగా ఉంది. అప్పుల్లో అగ్రస్థానంలో ఉంది. ఎన్నికల్లో మరెన్నో వాగ్దానాలు చేశారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవుతాయో. రాష్ట్రం అనేక సమస్యలతో అతలాకుతలం అవుతున్నది. అంతా అగమ్యగోచరంగా ఉంది. ఈ సమస్యల సుడిగుండం నుండి గట్టెక్కించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. కేంద్రం సహకారం తీసుకోవాలి.

> నిజాలను మనం నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి.



జి. ఇలియట్

> మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.



షేక్స్పియర్

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చూడాలి. ప్రభుత్వాలు సైతం అడవులవిస్తీర్ణం పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి. పవన,సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇతోధికంగా పెంచాలి. సాధ్యమైనంతవరకు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలి. ముఖ్యంగా జలవనరులను సంరక్షించుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడమనేది ప్రభుత్వ విధి మాత్రమే కాదు. ప్రజల బాధ్యత కూడా అని అందరం గుర్తించుకోవాలి. ప్రకృతిని ఎంతగా ప్రేమిస్తే ప్రకృతి అంతగా సంపదలను, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది. ప్రకృతి మన అవసరాలు మాత్రమే తీరుస్తుంది. మన అంతులేని కోరికలను కాదని మహాత్మాగాంధీజీ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు గుర్తెరిగి పర్యావరణ పరిరక్షణకు పాటు పడితేనే భవిష్యత్ తరాలకు మనం పచ్చని, పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించవచ్చు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.**

పుల్లూరు వేణుగోపాల్

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుటకు, పర్యావరణ సమతుల్యత కాపాడుటకు ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' జరుపుకుంటాం. పర్యావరణ పరిరక్షణ వేడుకలు ఈ సంవత్సరం సౌదీ అరేబియాలో 'మన భూమి మన భవిష్యత్తు' (భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరవును తట్టుకోవడం) అనే థీమ్‌తో నిర్వహించబడుతున్నది. ఈ థీమ్ భూమి, పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడానికి, రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి పేరిట జరుగుతున్న మానవ కార్యకలాపాలు పర్యావరణాన్ని అత్యంత దారుణంగా దెబ్బతీస్తున్నవి. పర్యావరణంపై యధేచ్ఛగా విధ్వంసకర దుశ్చర్యలకు పాల్పడితే అనూహ్యస్థాయిలో విపత్కర పరిస్థితులను ఎదుర్కోవల్సి వస్తుంది. మానవుడు తన భౌతిక అవసరాల కొరకు తరతరాల ప్రకృతిని ధ్వంసం చేస్తున్నాడు. ఏ మనిషి ప్రకృతికి అతీతం కాదు. ఈ సృష్టి శాశ్వతం. ఈ సృష్టికి మనం అతిథులం మాత్రమే. ఉన్నన్ని రోజులు ప్రకృతిలోని అందాలను ఆస్వాదించి తర్వాతి తరానికి జాగ్రత్తగా అందించాలి. పర్యావరణాన్ని సంరక్షించుకోవడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపినా అది జీవరాశి మనుగడకే పెనుముప్పుగా పరిణమించే ప్రమాదం కలదు. గాలి,నీరు, నేల, ఆకాశం, వృక్ష సంపదలతోపాటు సమస్త జీవరాశులను కాపాడుకోవాల్సిన అవసరం కలదు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో కరోనా మనకు ప్రత్యక్షంగా చూపించింది. మానవుడు ప్రకృతిని జయించాలని చూస్తే ప్రకృతి తిరగబడి తన ఆధీనంలోకి తీసుకుంటుందనే సత్యం కరోనా విపత్తు మనకు ప్రత్యక్షంగా చూపించింది. అభివృద్ధి పేరిట మానవుడు విచక్షణారహితంగా అటవిసంపదను ధ్వంసం చేసి వర్షాభావ దుర్భర పరిస్థితులను సృష్టిస్తున్నాడు. మన శరీరంలో ఊపిరితిత్తులు చేసే పనిని పర్యావరణానికి అడవులు చేస్తాయి. అడవులు లేకపోతే మానవ మనుగడే లేదు. అడవులు మనిషి సృష్టించే వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాయి. స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. నీటి చక్రాన్ని నడిపిస్తాయి. వరదల్ని అడ్డుకొని నేల కోతకు గురికాకుండా చూస్తాయి. వేడిని గ్రహించి వాతావరణాన్ని చల్లబరుస్తాయి. అడవుల్లో విభిన్నమైన చెట్ల జాతులు సమన్వయంతో పెరుగుతాయి. పలు రకాల జంతువులు, పక్షులు, క్రిమికీటకాలు అడవిలో నివాసం ఉండడం వలన ఆహారపు గొలుసు నిరాటంకంగా కొనసాగుతుంది. అడవులు ఎంత ఎక్కువగా ఉంటే మనిషి ఆరోగ్యం అంతా చక్కగా ఉంటుందని చెప్పవచ్చు. భూతాపం నుంచి రక్షించే ఏకైక వనరు అడవి మాత్రమే. జీవవైవిధ్యాన్ని,పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో అడవులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. 'వృక్షో రక్షతి రక్షితః' అనే సూక్తి అటవీ సంరక్షణకు మార్గదర్శకం కావాలి. అడవుల శాతం తగ్గిపోయి పట్టణీకరణ, నాగరీకరణలు పెరుగుతుండడం వలన వాతావరణంలో విపరీతమైన మార్పులు వస్తున్నవి. 60 శాతం వేడిమికి నగరీకరణ కారణమని చెప్పవచ్చు. జనాభా పెరుగుదలతోపాటు చెట్లు నరికివేయడం, పచ్చదనాన్ని పూర్తిగా ధ్వంసం చేయడం వలన భూతాపం విపరీతంగా పెరుగుతున్నది. భూతాపం పెరగడమనేది యావత్ ప్రపంచానికి అతిపెద్ద ప్రమాదకర హెచ్చరిక. వడదెబ్బకు ఒక్క గత మేనెలలోనే దేశవ్యాప్తంగా సుమారు 80 మందికి




పైగా మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులతో ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రత ఒక డిగ్రీ పెరిగినా ప్రపంచ జిడిపి క్రమేపీ తగ్గుతుందని కొన్ని సందర్భాల్లో గరిష్టంగా12 శాతం వరకు నష్టం కలుగుతుందని నివేదికలు తెలుపుతున్నవి. అకాల వర్షాలు,వరదలు,వడగాల్పులు మొదలైన ప్రకృతి వైపరీత్యాలన్ని భూతాపం వల్లనే సంభవిస్తుంటాయి. 2030 నాటికి కర్బన ఉద్గారాలను 43 శాతం మేర తగ్గించకపోతే భూగోళం నిప్పుల కొలిమిలా మారుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి అత్యంత హాని కలిగిస్తున్న మరొక అంశం నిత్యజీవితంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం. మానవ జీవితం ప్లాస్టిక్‌తో మమేకమైపోయింది. తేలికపాటి చేతి సంచులు మొదలు భారీఉపకరణాల వరకు అన్నింటిలోనూ ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరి అయింది. ఒక అంచనా ప్రకారం యేటా 40 కోట్ల టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతున్నది. ఇందులో రీసైక్లింగ్ అవుతున్నది తొమ్మిది శాతం మాత్రమే. మిగిలిన 91 శాతం డంపింగ్ యార్డులకు తరలించడం, దహనం చేయడం జరుగుతున్నది. ఈ వ్యర్థాలు నేలను, గాలిని, నీటిని కలుషితం చేస్తున్నవి. పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్న ప్లాస్టిక్‌కాలుష్యాన్ని కట్టడిచేసేందుకు ఐరాస 2022 మార్చిలో నైరోబిలో పర్యావరణ సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కట్టడికి 'రెడ్యూస్, రీసైక్లింగ్, రియూజ్' నినాదంతో ప్లాస్టిక్ వ్యర్థాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. భూమండలంపై 99 శాతం ప్రజలు కలుషిత గాలిని పీలుస్తున్నారని వాయుకాలుష్యం వలన యేటాలక్షలాది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని డబ్ల్యుహెచ్‌ఒ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రసాయన ఎరువుల వినియోగంతో నేలలు సహజత్వం కోల్పోయి నిస్సారమైపోతున్నవి. పారిశ్రామిక, పట్టణ వ్యర్థాలతో భూగర్భ, ఉపరితల జలాలు కాలుష్యం బారిన పడుతున్నవి. గాలిసైతం శుద్ధి చేయలేనంతగా కాలుష్యం అయిపోయింది. అధిక కాలుష్యంతో నిండిన గాలిని పీల్చిన మానవుని జీవితకాలం సగటున 3.2 యేళ్లు తగ్గుతున్నది. ప్రపంచంలోని కాలుష్యదేశాల్లో భారత్ రెండవదని చికాగో వర్సిటీ అధ్యయనాల్లో తేలింది. ప్రపంచంలోనే అత్యధిక కాలుష్యనగరంగా ఢిల్లీ అని అక్కడ నివసిస్తున్న వారి సగటు ఆయుష్షు 11.9సంవత్సరాలు తగ్గిపోతున్నదని నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ అంశాన్ని ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిలో సామాజిక చైతన్యం తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పొగ విడుదల చేయని వాహనాలను వాడేలా విస్తృత ప్రచారం చేయాలి. నగరాల్లో వీలైనంత ఎక్కువగా ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించుకునేలా పౌరులను ప్రోత్సహించాలి. ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చూడాలి. ప్రభుత్వాలు సైతం అడవులవిస్తీర్ణం పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి. పవన,సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇతోధికంగా పెంచాలి. సాధ్యమైనంతవరకు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలి. ముఖ్యంగా జలవనరులను సంరక్షించుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడమనేది ప్రభుత్వ విధి మాత్రమే కాదు. ప్రజల బాధ్యత కూడా అని అందరం గుర్తించుకోవాలి. ప్రకృతిని ఎంతగా ప్రేమిస్తే ప్రకృతి అంతగా సంపదలను, ఆయురారోగ్యాలనుప్రసాదిస్తుంది. ప్రకృతి మన అవసరాలు మాత్రమే తీరుస్తుంది. మన అంతులేని కోరికలను కాదని మహాత్మాగాంధీజీ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు గుర్తెరిగి పర్యావరణ పరిరక్షణకు పాటు పడితేనే భవిష్యత్ తరాలకు మనం పచ్చని, పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించవచ్చు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ●

# విధ్వంసం నుంచి విముక్తి వైపు..

తిప్పినేని రామదాసప్పనాయుడు

ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. సరిగ్గా అయిదేళ్ల కిందట ఆంధ్రప్రదేశ్ సి.యం.గా బాధ్యతలు చేపట్టిన వై.యస్. జగన్మోహన్ రెడ్డి మొట్టమొదట చేసిన ఘనకార్యం. ప్రజాభవన్ కూల్చివేత. ప్రజల సొమ్ముతో ప్రజల కోసం నాటి సి.యం. చంద్రబాబు ప్రభుత్వం పాలనా వ్యవహారాల కోసం నిర్మించిన 'ప్రజావేదిక'ను కూల్చివేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని మట్టిపాలు చేశారు. సాక్ష్యాత్ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సమక్షంలో రాజధాని 'అమరావతి' నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆ అయిదేళ్ల కాలంలో సగానికిపైగా అనేక రకాల భవనాలను పూర్తి చేశారు. యుద్ధ ప్రాతిపదికన యేడాది కాలంలోనే అసెంబ్లీ, సెక్రటేరియట్ భవనాలను అన్ని హంగులతో పూర్తి చేశారు. ఆ భవనాలలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, పరిపాలన కార్యక్రమాలు సజావుగా నాలుగేళ్లు సాగాయి. ఇప్పుడు కూడా కార్యకలాపాలు యధాతథంగా సాగుతున్నాయి. జగన్ సి.యంగా వచ్చిన తరువాత మూడు రాజధానుల పేరిట 'అమరావతి'ని అటకెక్కించారు. భవిష్యత్ తరాల కోసం, మన ప్రాంతానికి ఓ చరిత్ర ఉండాలని రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు వేలాది మంది రోడ్డుమీదకు వచ్చి లబోదిబోమని రోధించారు. డెబ్బైశాతం పూర్తయిన 'పోలవరం' ప్రాజెక్టు రివర్స్ టెండరింగ్ పేరుతో ముందుకు సాగకుండా పడకేసిన విధంగా వ్యవహరించారు. ఇసుక, మట్టి, మైనింగ్‌లలో భూకబ్జాలలో జగన్ మాఫియా ఈ అయిదేళ్ల యధేచ్ఛగా చెలరేగిపోయింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి మీద, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేసిన టిడిపి కార్యకర్తల మీద, నాయకుల మీద, సిపిఐ, సిపిఎం ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకుల మీద, ప్రజాసంఘాల మీద రకరకాల తప్పుడు కేసులు పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 'నామినేషన్లు' వేయకుండా అడ్డుకొని 99శాతం వై.యస్.ఆర్.సి.పి వారే ఎన్నికయ్యే విధంగా వ్యవహరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావడం ఎలా ఉన్నా ఉన్నవి ఎన్నో పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఎ.పి.ఐ.ఐ.సి ( ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) అనేది ఒక రియల్ ఎస్టేట్ సంస్థలాగా కొనసాగింది. బిసిలకు, ఎస్సీలకు, ఎస్టీలకు పప్పు బెల్లాల వంటి పదవులు ఇచ్చి అసలు, సిసలైన పదవులు, బలమైన ఆర్థిక వనరులు తన వర్గం గుప్పెట్లో పెట్టుకున్నారు. కొత్త ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి లేక నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వలస పక్షుల్లాగా ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. ఇటువంటి అనేక వర్గాల బాధితులు, నిర్బంధాలను, కస్టడీలను, రిమాండ్‌లను ఎదుర్కొన్న పోరాట యోధులు మొత్తం ప్రజలను జాగృతం చేయడంతో పాటు 'మోడీ,బాబు, పవన్‌ల కలయిక కలిసొచ్చి నిన్నటి ఎన్నికల తీర్పుద్వారా 'విధ్వంసం నుంచివిముక్తి వైపు' అంటూ సరికొత్త చరిత్ర సృష్టించినందుకు సర్వత్రాహర్షం వ్యక్తమవుతున్నది. తీర్పు ఇలా ఉండబోతుందని నేను 'ముగ్గురు యోధుల ప్రదేశ్' అనే పుస్తకం ద్వారా ముందే చెప్పాను. ఈ పుస్తకాన్ని మాజీ హోంశాఖమంత్రి వసంత నాగేశ్వరరావు, 'నందిగామ'లో మొదట విడుదల చేశారు. తర్వాత పుట్టపర్తి, కదిరి,మదనపల్లె నియోజకవర్గాలలో కందికుంటవెంకటప్రసాద్, పల్లె రఘునాథరెడ్డి, షాజహాన్ బాష ప్రత్యేకంగా విడుదల చేశారు. కాలవ శ్రీనివాసులు, బి.కె.పార్థసారథిలు రాయదుర్గం, పెనుకొండ ప్రాంతాలలో విరివిగా సరఫరా చేశారు. మంగళగిరిలో టి.డి.పి ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ కార్యాలయంలో,విజయవాడ బిజెపి స్టేట్‌ఆఫీస్‌లో ప్రముఖులకు కూడా ఆ పుస్తకాలను అందచేయడమైనది. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపాలన వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ●

# ప్రజావాక్కు



## పార్టీ ఫిరాయింపులను నిషేధించాలి

**ఒక పార్టీ గుర్తు,** మేనిఫెస్టో ఆధారంగా ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు మరోపార్టీకి మారడం అనైతికం. పార్టీ మారే నేతలపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు పడాలి. కానీ దశాబ్దాలుగా దేశంలో పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులపై నమోదవుతున్న కేసులువీగిపోతూనే ఉన్నాయి. చట్టంలో లోపాలను అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. మనదేశంలో చాలా రాష్ట్రాల్లో నాయకులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ ఫిరాయింపుల ద్వారా అర్థాంతరంగా ప్రభుత్వాలను కూల్చేసే సంఘటనలను చూస్తున్నాం. స్వార్థ ప్రయోజనాల కోసం చేసే అవకాశవాద రాజకీయాలకు ముగింపు పలికేందుకు పార్టీ ఫిరాయింపులకు వీల్లేకుండా రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ని తక్షణం సవరించాలి. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యే, ఎంపిలపై అనర్హతవేటు వేసే అధికారాన్ని గవర్నర్లు, రాష్ట్రపతులకు కేటాయించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## శిలాజ ఇంధనాల వాడకం తగ్గించాలి

**ప్రపంచమే** సుస్థిర వాతావరణం దిశగా ప్రయాణం చేస్తున్న ఈ దిశలో వాతావరణ అసమతుల్య పరిస్థితులను అడ్డుకునేందుకు భారత్ ప్రతిపాదిస్తున్న ప్రతిజ్ఞ లైఫ్ దీనివల్ల 23 శాతం కుచించుకుపోతున్న వ్యవసాయ ఉత్పత్తులను మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావాలని 43 శాతం రెన్యూవబుల్ ఎనర్జీని మళ్లీ ఉత్పత్తి చేయడానికి శిలాజ ఇంధన వాడకం తగ్గించుకోవడానికి ఇంటినుండి ప్రత్యామ్నాయ సంప్రదాయ పద్ధతులను ఉపయోగించుకోవడం ద్వారా శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించుకోవడానికి ప్రయత్నం చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమా?

**వాహనాలు** నడిపించేటప్పుడు ఒకక్షణం అజాగ్రత్త వహించినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ఔటర్ రింగ్‌రోడ్ మీద జరిగే ప్రమాదాలు మరి దారుణంగా ఉంటున్నాయి. అనాలోచితమైనఆలోచనలతో యువతవిన్యాసాలు చేస్తూ వాహనాలను నడిపిస్తూ, ప్రమాదాలలో విలువైన జీవితాలను కోల్పోతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్లను కట్టుదిట్టం చేయాలి .

-వై.సంజీవ కుమార్, హైదరాబాద్

## రక్తదానంపై అవగాహన అవసరం

**సకాలంలో** రక్తం అందక చనిపోతున్నవారు ఎందరో ఉన్నారు. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది. రోడ్డు ప్రమాద బాధితులు, కాలిన గాయాలు,రక్తహీనత, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, రక్త కేన్సర్లు, వివిధరకాల శస్త్రచికిత్స,వైద్య, ప్రసూతి అత్యవసర పరిస్థితులకు చికిత్స చేయడానికి రక్తం అవసరం. అయినప్పటికీ రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయి. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. మూడు నెలలకొకసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## చట్టాలు మారాలి

**న్యాయం** అడుగువేసేలోపు అన్యాయం ఊరుచుట్టి వస్తుందనేది నానుడి. రాజకీయవేత్తలు జెయిలు నుంచి బెయిలుపై బయటికి వచ్చి ప్రజాపాలన చేస్తారు. తుది తీర్పు ఎప్పుడో ఎవరికీ తెలియదు. ఇంకో ముఖ్యమైన మంత్రిపై తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని కేసు పెడితే మళ్లీ ఎన్నికలొచ్చాయి అంటూ కేసు షెడ్‌లోకి పోతుంది. ఇంకొకాయనకు బెయిల్ ఇస్తూ ఎన్నికల ప్రచారం చేసుకోగాని ప్రజాపాలనా బాధ్యతలకు దూరంగా ఉండమం టుంది ఇంకో పెద్ద కోర్టు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి)లో జరిగిన సమావేశంలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలు మార నున్నాయన్న వార్త ఆశలు కలిగిస్తోంది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

## ధూమపానాన్ని నిషేధించాలి

**ఈ మధ్యకాలంలో** ధూమపానం,మద్యం,గుట్కా,గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది. ఈ దురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతర మత్తు పదార్థాలను నిషేధించాలి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-టి. రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలర **e-mail: editpage@vaartha.com**

# జపాన్ చూపు 'యువ' భారత్ పైనే!

డా.బుర్ర మధుసూదన్‌రెడ్డి

మనదేశ జనాభా 143 కోట్లుగా నమోదు అయింది. 'యువ' భారతంలో 66 శాతం (అనగా 80.8 కోట్లు) జనాభా 35 యేళ్లలోపు ఉన్నారని, 18-35 మధ్య వయస్సు ఉన్న యువత 60కోట్లు, 25 ఏళ్లలోపు యువత 50 శాతానికి పైగా ఉన్నారని తెలుస్తున్నది. 15-29 వయస్సు కలిగిన జనాభాను యువత అని పిలవడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రపంచ మానవాళి సగటు వయస్సు 31 యేళ్లు ఉండగా, భారత జనాభా సగటు వయస్సు 29.5 యేళ్లు ఉండడంతో మన దేశాన్ని 'యువ భారతం' అని పిలుస్తున్నది ప్రపంచ మానవాళి. ప్రపంచ దేశాల్లో అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తున్న విషయం మనకు ప్రధాన బలం కావాలి. 2024 అంచనాల ప్రకారం మొనాకో దేశ జనాభా సగటు వయస్సు 56.2 యేళ్లు, జపాన్ 49.5, ఇటలీ 48.1, జర్మనీ 46.7, ఫ్రాన్స్ 42.4, యూకెఒ 40.6, అమెరికా 38.8 నమోదు కాగా అతి తక్కువ సగటు వయస్సు ఉన్న దేశాలుగా 15.1తో నైగర్, 15.5తో ఉగాండా ఉన్నాయి. యువత అధికంగా ఉన్న యువ భారతాన్ని ఉద్యోగ ఉపాధుల సమస్య వెంటాడుతున్నది. ఇటీవల విడుదలైన భారత ఉద్యోగ, ఉపాధి నివేదిక 2024(ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024) పలు నిరుద్యోగ అంశాలను బహిర్గతం చేసింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఒ) మానవ అభివృద్ధి విభాగం (ఐహెచ్‌డి) సంయుక్తంగా విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం యువ జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ విద్యార్హతలకు తగిన అత్యాధునిక నైపుణ్యాలు కొరవడడంతో ఉద్యోగ ఉపాధులకు దూరం అవుతున్నట్లు తెలిపింది. సెకండరీ, ఉన్నత విద్యార్హతల నిరుద్యోగ యువత 2000లో 35.2 శాతం ఉండగా 2022లో 65.7 శాతం వరకు పెరిగింది. గత రెండు దశాబ్దాల్లో సెకండరీ, ఉన్నత విద్యార్హతలు కలిగిన యువత నిరుద్యోగ రేటు ఆరు రెట్లు, డిగ్రీ ఆపైన విద్యార్హతలు కలిగిన యువత నిరుద్యోగ రేటు 9 రెట్లు పెరగడం గమనించారు. అభివృద్ధి చెందిన జపాన్ ప్రస్తుత జనాభా 12.3 కోట్లు ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 46.7 యేళ్లుగా నమోదు కావడంతో అక్కడ యువత జనాభా చాలా తక్కువగా ఉన్నట్లు అర్థం అవుతుంది. ప్రతి పది జపనీయుల్లో ఒకరు 80 ఏళ్లు దాటిన వారే ఉన్నారు. జపాన్‌లో 15 యేళ్లలోను వారు 11.98 శాతం, 15-64 ఏళ్ల జనాభా 59.32 శాతం ఉన్నారు. జపాన్ జనాభాలో 65 యేళ్లు దాటిన వృద్ధుల జనాభా దాదాపు మూడవ వంతు 3.6 కోట్లు (28.70 శాతం) ఉన్నది. జపాన్‌లో వృద్ధుల జనాభా పెరగడంతోపాటు ఆ దేశపు జనాభా వేగంగా తగ్గడం ప్రమాద హెచ్చరికగా పేర్కొంటున్నారు. జపాన్ జననాల రేటు తీవ్రంగా తగ్గడం, మరణాల రేటు రెట్టింపు కావడంతో జపాన్ అదృశ్యం అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదని ఆ దేశ ప్రధాని సైతం పేర్కొనడం పరిస్థితి గంభీరతను వెల్లడిస్తున్నది. 2022లో జపాన్‌లో జననాలు 8 లక్షలు ఉండగా మరణాలు 15.8 లక్షలు నమోదు కావడం గమనించారు. జపాన్‌లో యువ జనాభా



తగ్గడం, వృద్ధుల జనాభా పెరగడంతో వివిధ ఉద్యోగ ఉపాధుల నిమిత్తం అవసరమయ్యే నైపుణ్య యువత కోసం భారత్ వైపు చూడడం క్రమంగా పెరుగుతోంది. యువ జనాభా అధికంగా ఉన్న భారత్‌కు చెందిన నైపుణ్య యువతకు జపాన్, యూఎస్ లాంటి పాశ్చాత్య దేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. గత మూడు దశాబ్దాల్లో జపాన్ ఉద్యోగ శ్రామిక వర్గ జనాభా 15 శాతం కుంచించుకుపోవడంతో నేడు భారత్‌కు చెందిన ఇంజినీర్లు, డాక్టర్లు, టెక్నోక్రాట్లకు గిరాకీ పెరుగుతున్నది. జపాన్ సుజీకీ ఫ్యాక్టరీలో మాత్రమే 400లకుపైగా భారత ఇంజినీర్లు పనిచేస్తున్నారు. వీరితో పాటు జపాన్‌లో వైద్యులు, డ్రైవర్స్, గృహ నిర్మాణ వర్కర్స్ కొరత తీవ్రంగా ఉన్నది. జపాన్‌లో పనిచేసే వయస్సు కలిగిన జనాభా తగ్గడంతో రిటైర్మెంట్ వయస్సుతోపాటు ఓవర్ టైమ్ సౌకర్యం కూడా పెంచడం జరుగుతున్నది. జపాన్‌లో డ్రైవర్ల సగటు వయస్సు 59 ఏళ్లు, నిర్మాణ రంగంలో 25శాతం జపనీయుల వయస్సు 60 దాటడం, వ్యాపార వర్గాలు 70 యేళ్లు దాటిన వృద్ధులు కూడా పనిచేయడం గమనిస్తున్నాం. కొన్ని నిర్ధారిత నైపుణ్యాలు కలిగిన ఇతర దేశాలకు చెందిన వ్యక్తులకు ఐదుయేళ్ల పాటు జపాన్‌లో పనిచేయడానికి అవకాశం కలిపించారు. ఉన్నత విద్య, అత్యున్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ యువతకు శాశ్వత నివాసంకూడా కల్పిస్తున్నారు. పర్యాటక,ఉపాధ్యాయ, అధ్యాపక రంగాల్లో కూడా భారతీయులకు జపాన్‌లో ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. జపాన్,యూఎస్ ఆస్ట్రేలియా లాంటి పలు దేశాల్లో ఉద్యోగ, ఉపాధులు పొందడానికి భారత్‌కు చెందిన యువత సరైన విద్యార్హతలు,సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. విద్యకు సరైన నైపుణ్యం తోడైతేనే యువభారతం సమగ్రాభివృద్ధికి బాటలు పడతాయని గమనించాలి. ప్రస్తుతం అత్యధికంగా వ్యవసాయరంగంలో శ్రమిస్తున్న యువత ఆధునిక మార్పులకు అనుగుణంగా పట్టణ నిర్మాణ, సేవారంగాలవైపు చూస్తూ ఉపాధికి తగిన నైపుణ్యాలు కొరవడి సతమతం అవుతున్నారని తేలింది. జాతీయ, రాష్ట్ర జిల్లాస్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్స్‌ను సత్వరమే ఏర్పాటు చేసి ప్రణాళికల ప్రకారం డిమాండ్ ఉన్న ఆధునిక కోర్సుల్లో నైపుణ్య శిక్షణలను అందించాలి. పరిశ్రమల అవసరానికి తగినట్టుగా మార్చడం, అప్రెంటిస్‌షిప్, మెంటరింగ్, వృత్తి విద్య కేంద్రాలను పరిశ్రమలతో అనుసంధానం చేయడం, నైపుణ్య నిపుణుల అనుభవాలను నైపుణ్యాలను యువతకు అందించడం, ప్రైవేట్ నైపుణ్య కేంద్రాలకు రాయితీలు ఇవ్వడం, పన్నులు తగ్గించడం లాంటి చర్యల ద్వారా నిరుద్యోగ సమస్య కొంత వరకు తగ్గుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆన్-ది-జాబ్ ట్రేయినింగ్‌లు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ విభాగాలు ఏర్పాటు చేయడం, యాజమాన్యం తమ ఉద్యోగులకు నిరంతరం స్కిలింగ్ అప్‌స్కిల్లింగ్ శిక్షణలు ఇవ్వడం సముచితంగా ఉంటుందని గమనించాలి. అధికారిక వృత్తి విద్య, నైపుణ్య శిక్షణ పొందిన భారత యువతను కనీసం 15శాతం వరకు పెంచాల్సిన ఆగత్యం ఏర్పడిందని నివేదిక తెలిపింది. ప్రభుత్వాలు వృత్తిశిక్షణ కేంద్రాలు, యూనివర్సిటీలు, పరిశ్రమలు, సేవారంగాలు పూనుకొని అవసర ఆధునిక నైపుణ్యాలను అందిస్తూ, యువతను అప్‌డేట్ చేస్తూ విదేశాల్లోకి అవకాశాలను చేజిక్కించుకుంటూ నిరుద్యోగ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ దేశ సుస్థిరాభివృద్ధికి పటిష్ట పునాదులు వేయాలని సూచనలు చేయడం సముచితంగా ఉన్నది. భారత యువతను నైపుణ్య నిధిగా మార్చడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం. యువభారతం భవ్యదివ్య కేంద్రంగా మారాలని, రానున్న శతాబ్దం భారతానిదే అని ప్రపంచ దేశాలకు నైపుణ్య యువశక్తిని అందించే కేంద్రంగా భారతం మారాలని కోరుకుందాం. ●

## 'ఇండియా' కూటమి ఆధిక్యతలో

# రాహుల్, ప్రియాంక కీలకం

### కాంగ్రెస్ సీట్లు పెంచిన భారత్ జోడో యాత్ర



**న్యూఢిల్లీ, జూన్ 4:** ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తల్లకిందులుచేస్తూ ఇండియా కూటమి స్థానాలు ఎన్డీయేకు ధీటుగా పోటీగా వస్తుండటం వెనుక కృషి అంతా రాహుల్, ప్రియాంకలదే ఎక్కువ అని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. దశాబ్ద కాలంలో రాహుల్‌ను పప్పుఅని, షెహజాదే అని పిలుస్తూ ప్రతిచోటా కూడా రాహుల్‌ను కించపరిచేందుకే బిజెపి ప్రాధాన్యతనిచ్చింది. ఇపుడు ఎన్నికలపరంగాచూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఒక్కటే 100 సీట్లకుపైబడి గెలుస్తోందని తెలుస్తోంది. ఇండియా కూటమిని పటిష్టమైన శక్తిగా నిలపడంలో కూడా వీరిద్దరి పాత్రకూడా ఎంతో ఉంది. యువనాయకత్వంకు తోడు యుపిలో అఖిలేష్ యాదవ్‌సైతంవీరికి కొండంత అండగా నిలవడంతో గాంధీ కోటను తిరిగి సులువుగా కైవసంచేసుకున్నారు. అమేథి, రాయ్ బరేలిల్లో రెండుచోట్లాకూడా కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచారు. భారత్‌జోడో యాత్రతో చేసిన దేశవ్యాప్త పర్యటన రాహుల్‌ను దేశ ప్రజలకు చేరువచేసింది. ఈ యాత్ర ప్రభావం ఇపుడు ఎన్నికల్లో కనిపిస్తోందని కాంగ్రెస్ బేరీజువేస్తోంది. పర్యటించిన ప్రతిచోటా ప్రజలతో మమేకం కావడం, అందరినీ అలింగనం చేసుకుని పలకరింపులతో కొనసాగడం రాహుల్‌ను ప్రజలకు మరింత చేరువచేసింది.

ఇండియా బ్లాక్ తరపున దేశం మొత్తం పర్యటిస్తుంటే రాహుల్ పోటీచేస్తున్న నియోజకవర్గాలు, ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రియాంక గాంధీ కూడా పార్టీ కేడర్‌లో మంచి జోష్ నింపారు. అమేథి రాయ్ బరేలిల్లో అంతా తానై పర్యటించి కాంగ్రెస్ కేడర్‌కు మరింత బలాన్నిచ్చారు. గాంధీ కుటుంబ విధేయుడు కిశోరిలాల్‌శర్మ గెలుపులో ప్రియాంక పాత్ర ఎంతోఉంది. కేంద్ర మంత్రి స్మృతి ఇరానిపై కిశోరిలాల్‌ను గెలిపించి తన ప్రతీకారం తీర్చుకున్నారనే చెప్పాలి. దీనికితోడు ప్రధానిమోడీ తరచూ కాంగ్రెస్‌పార్టీపైనా,కాంగ్రెస్ కుటుంబంపైనా చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వడంలో ప్రియాంక ఆరితేరారు. మహిళల మంగళసూత్రాలను దొంగిలించాలని చూస్తోందని చేసిన విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు అయిందని, కాంగ్రెస్ 55 ఏళ్లుపాలించిందని, ఎప్పుడయినా మీ మంగళసూత్రాన్నిఈ పార్టీ తస్కరించిందా లేక బంగారం దోచుకుందాఅంటూ కౌంటర్ ఇచ్చారు. నా తల్లి తన మంగళసూత్రాన్ని ఈ దేశం కోసమే త్యాగంచేసిందని అన్నారు. ఓవైపు అధికార పార్టీ గాంధీ కుటుంబాన్ని రాయల్ ఫ్యామిలీ అని విమర్శలుచేస్తున్నా అందుకు ధీటుగా బదులిచ్చి ప్రియాంక వాళ్ల నోళ్లమూయించారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా 328 సీట్లలో మాత్రమే పోటీచేసింది. మిగిలిన 215స్థానాలను ఇండియా కూటమి మిత్రులకు వదిలేసింది. ఎన్నికలపరంగా చూస్తే ఇండియా కూటమి గెలుపులో రాహుల్, ప్రియాంకల పాత్రే ఎక్కువగా కనిపిస్తోంది. యూపిలాంటి రాష్ట్రంలో అఖిలేష్ యాదవ్‌కు ఈ జంట కూడా ఎంతో వెన్నుదన్నుగా నిలిచింది.



మంగళవారం ఉత్తరాఖండ్‌లో ఎన్నికల కౌంటింగ్ జరిగిన దృశ్యం

## ఇండోర్ లోక్‌సభ స్థానంలో

# రెండు సంచలనాలు

### అత్యధిక మెజారిటీ, నోటాకు రికార్డు ఓట్లు!




**భోపాల్, జూన్ 4:** ఈ సార్వత్రిక ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లోక్‌సభ స్థానం సంచనాలకు కేంద్ర బిందువుగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో వైదొలగడంతో అక్కడ రెండు సంచలన రికార్డులు నమోదయ్యాయి. ఆ స్థానం నుంచి పోటీ చేసిన బిజెపి అభ్యర్థి శంకర్ లల్వానీ 10 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదొక రికార్డు కాగా, నోటాకు అత్యధికంగా ఓట్లు వచ్చిన స్థానంగా కూడా ఇండోర్ నిలిచింది. నోటాకు రికార్డు స్థాయిలో 2 లక్షలకుపైగా ఓట్లు పోలయ్యాయి.

ఇండోర్ లోక్‌సభ స్థానానికి మే 13న ఎన్నికలు జరిగాయి. బిజెపి నుంచి సిట్టింగ్ ఎంపిగా శంకర్ లల్వానీ పోటీ చేయగా, కాంగ్రెస్ అభ్యర్థిగా అక్షయ్‌కాంతి బరిలో నిలిచారు. అయితే చివరి నిమిషంలో ఏప్రిల్ 29న అక్షయ్ పోటీ నుంచి వైదొలిగి బిజెపిలో చేరిపోయారు. దీంతో అక్కడ కాంగ్రెస్ పోటీలో లేకుండా పోయింది. అక్షయ్ కొట్టిన దెబ్బకు షాకైన కాంగ్రెస్.. నోటాకు ఓట్లేయమని ప్రచారం చేసింది. దీంతో కాంగ్రెస్ మద్దతుదారులు నోటాకు ఓట్లేశారు. ఫలితంగా శంకర్ లల్వానీకి 12 లక్షల ఓట్లు దక్కగా, నోటాకు 2.1 లక్షల ఓట్లు వచ్చాయి.

రెండో స్థానంలో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నేత సంజయ్‌కు కేవలం 51 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆయన కంటే నోటాకే 1.5 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. గతంలో బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో నోటాకు 51 వేల ఓట్లు వచ్చాయి. ఇప్పటివరకు అదే రికార్డు కాగా, తాజాగా ఇండోర్ ఫలితం ఆ రికార్డును అధిగమించింది.

## స్మృతి ఇరానీపై గెలిచిన కిశోరీలాల్ శర్మకు ప్రియాంక కంగ్రాట్స్!

**లక్నో, జూన్ 4:** ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ లోక్‌సభ స్థానంలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కిశోరిలాల్‌శర్మకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ అభినందనలు తెలియజేశారు. అమేథీలో కిశోరీలాల్ గెలుపు కోసం ప్రియాంకగాంధీ విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్‌కు కంచుకోట అయిన అమేథీలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఓటమి పాలయ్యారు. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఆయనపై పోటీచేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. అటు రాహుల్‌గాంధీ అమేథీలో ఓడినా కేరళలోని వాయనాడ్‌లో గెలిచారు. తమ కంచుకోట అయిన అమేథీని తిరిగి తమ ఖాతాలో వేసుకోవడం కోసం ప్రియాంక తీవ్రంగా శ్రమించారు. దాంతో ఆమెనే అమేథీ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం కోరింది. కానీ అందుకు ఆమె నిరాకరించింది. పార్టీ హైకమాండ్ కిషోర్‌లాల్ శర్మను బరిలోకి దించడంతో ఆయన గెలుపు కోసం ప్రియాంక విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

ఈరోజు ఫలితాల్లో ఆయన ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ప్రియాంకగాంధీ కిషోర్‌లాల్ శర్మకు ఎక్స్‌వేదికగా అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలిపారు. కిషోరిభాయ్, మొదటి నుంచి నాకు మీ గెలుపుపై ఎలాంటి అనుమానాలు లేవు. మీరు నెగ్గుతారని చెబుతూ వచ్చాను. మీకూ, అమేథీలోని నా సోదర సోదరీమణులకు అభినందనలు అని ప్రియాంక తన పోస్టులో పేర్కొన్నారు.

## హసన్‌లో ప్రజ్వల్ రేవన్న ఓటమి

**బెంగళూరు, జూన్4:** సెక్స్ స్కాండల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జెడిఎస్ సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్ రేవన్న తన సొంత నియోజకవర్గం హసన్‌లో ఓటమి పాలయ్యారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయస్ ఎం పాటిల్ 44,000 ఓట్ల తేడాతో ప్రజ్వల్‌పై గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభమైన సమయంలో ప్రజ్వల్ ఆధిక్యంలో కొనసాగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వెనుకంజలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు 44 వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 1.4 లక్షల మెజారిటీతో హసన్ నుంచి ప్రజ్వల్ గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక ఈసారి కర్ణాటకలో బిజెపితో పొత్తుతో జెడి(ఎస్) కర్ణాటకలో పోటీ చేసింది. కాగా, ఇటీవల మహిళలపై లైంగిక దౌర్జన్యం, కిడ్నాప్ వంటి ఆరోపణలతో ప్రజ్వల్ రేవన్న అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ప్రజ్వల్‌కు నిన్న వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ప్రజ్వల్‌ను సిట్ అధికారులు అంబులెన్స్‌లో శివాజినగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోర్టుకు సమర్పించేందుకు అవసరమైన మూడు, నాలుగు రకాల వైద్యపరీక్షలు చేయాలని వైద్యాధికారులను కోరారు. దీంతో మెడికల్ కాలేజీ డీన్, సూపరింటెండెంట్ సమక్షంలోనే వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రజ్వల్‌ను కస్టడీకి తీసుకుని మూడు నాలుగు రోజులు గడిచింది. ఏ ప్రశ్న అడిగినా తానుతప్పు చేయలేదని, ఇదంతా రాజకీయ కుట్ర అని, తనను రాజకీయంగా వేధిస్తున్నారని చెప్పినట్లు తెలుస్తోంది.

## మండిలో కంగనా రనౌత్ విజయం!



**సిమ్లా, జూన్ 4:** బాలీవుడ్ నటి కంగనా రనౌత్ రాజకీయ ఆరంగేట్రంలో జయకేతనం ఎగురువేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి స్థానంలో బిజెపి తరఫున పోటీ చేసిన కంగన తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్య సింగపై 722,088 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఏడో దశ ఎన్నికల్లో భాగంగా ఈ స్థానానికి జూన్ 1న పోలింగ్ జరిగింది.

ఇక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'మేమ ఈ ఎన్నికల్లో నరేంద్ర మోడీపేరు మీద పోరాడాము. ఆయ విశ్వసనీయత, ఆయన హామీ ప్రజల్లో ఆయనపై ఉన్న విశ్వాసం ఫలితంగానే మేము మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం' అని అన్నారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి అనురాగ్‌ఠాగూర్ విజయం సాధించారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థి చేతిలో ఓడిన ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, జూన్ 4:** జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఓటమి చవిచూశారు. స్వతంత్ర్య అభ్యర్థి అబ్దుల్ రషీద్ షేక్ చేతిలో ఆయన పరాజయం పాలయ్యారు. నార్త్ కశ్మీర్‌లో విక్టరీ కొట్టిన రషీద్‌కు ఒమర్ కంగ్రాట్స్ తెలిపారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఓటమిని అంగీకరిస్తున్నట్లు ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

ఓటర్లు తమ మనోగతాన్ని వెల్లడించారని, అదే కీలకమని ఆయన అన్నారు. అబ్దుల్ రషీద్‌న350858 ఓట్లు పోలయ్యాయి. ఒమర్ అబ్దుల్లాకు 191124 ఓట్లు పడ్డాయి. దీంతో 1,59,734 ఓట్ల తేడాతో ఒమర్ ఓటమి పాలయ్యారు.

57 ఏళ్ల రషీద్ అయిదేళ్లపాటు తీహార్ జైలులో ఉన్నారు. యూఎపిఎ చట్టం కింద గతంలో అతన్ని అరెస్టు చేశారు. స్వతంత్ర్య అభ్యర్థిగా ఈసారి ఆయన పోటీ చేశారు. ఆయన తరఫున ఇద్దరు కుమారులు తీవ్ర ప్రచారం చేశారు. బారాముల్లాలో అయిదో దశలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరిగాయి.



## కేరళలో ఖాతా తెరిచిన బిజెపి

### సురేష్‌గోపి ఘనవిజయం

**తిరువనంతపురం, జూన్ 4:** కేరళలో బిజెపికి తొలిసారి ఒక లోక్‌సభ స్థానం దక్కింది.త్రిసూర్ లోక్‌సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో దిగిన మలయాళ నటుడు భారీ ఆధిక్యంతో గెలిచారు. సురేష్‌గోపి సంబరాల్లో మునిగి తేలారు. స్థానిక బిజెపి శ్రేణులు, అభిమానులతో కలిసి ఆయన సంబరాలు జరుపుకుంటున్నారు. డప్పుచప్పుళ్లకు అనుగుణంగా డాన్స్ చేస్తూ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు.

## ఒడిశాలో కమలం ప్రవేశం

### మూడొంతుల స్థానాల్లో బిజెపి జయకేతనం

**భువనేశ్వర్, జూన్ 4:** కళింగరాజ్యంలో తిరుగులేని నేతగా కొనసాగిన సీఎం నవీన్‌పట్నాయక్ ఈసారి తనప్రాభవాన్ని కోల్పోతున్నారు. బిజుజనతాదళ్ ఆధ్వర్యంలో మూడు పర్యాయాలు మెజార్టీ సీట్లు సాధించి ముఖ్యమంత్రిగా కొనసాగిన నవీన్ ఈసారి ఓటమి అంచుల్లోకి వెళ్లారు. ఒడిశాలో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బిజెపి కైవసంచేసుకుంటున్నది. మొత్తం 147 స్థానాలున్న అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీ 81 స్థానాల్లో గెలుస్తుండగా బిజుజనతాదళ్ కేవలం 49 స్థానాలకే పరిమితం అయింది. కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లోను ఇతరులు నాలుగు స్థానాల్లోను గెలిచారు.

## నాసిక్‌లో కుప్పకూలిన సుఖోయ్ యుద్ధ విమానం!



**న్యూఢిల్లీ, జూన్ 4:** సుఖోయ్ యుద్ధ విమానం కుప్పకూలింది. మహారాష్ట్ర నాసిక్‌లోని షిరస్ గావ్ గ్రామ సమీపంలోని పొలంలో ఈ ఫైటర్ జెట్ నేలకూలింది. అయితే ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని.. పైలట్, కో-పైలట్ ఇద్దరూ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ విషయాన్ని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. సుఖోయ్ విమానానికి వింగ్ కమాండర్‌గా బోకిల్, సెకెండ్ ఇన్ కమాండర్‌గా బిస్వాస్ ఉన్నారు. నాసిక్‌లోని ఓజర్ నుంచి విమానాన్ని టేకాఫ్ చేశారు. మధ్యాహ్నం 1.20 గంటలకు షిరస్‌గావ్ గ్రామంలోని పొలంలో ఒక్కసారిగా ఈ జెట్ కూలిపోయింది. విమానంలో మంటలు చెలరేగి చుట్టూ పొగలు కమ్ముకున్నాయి. వెంటనే పోలీసులు, అత్యవసర సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పైలట్లను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రస్తుతం ఈ విమానం భారత్ వైమానిక దళం జాబితాలో లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పవర్ ఉన్నా పట్టునిలుపుకోలేని కాంగ్రెస్!



**బెంగళూరు, జూన్ 4:** లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీ గత ఎన్నికల మేజిక్‌ను పునరావృతం చేస్తుందా లేక అసెంబ్లీ ఎన్నికల్లో అందలమెక్కిన కాంగ్రెస్ చాటుతుందా అనే ఆసక్తి నెలకొంది. ఎగ్జాట్ పోల్స్ అంచనాలు ఎగ్జాట్ పోల్స్ ప్రతిబింబిస్తాయా అనే అంశంపైనా రాజకీయ పరిశీలకు నుంచి ప్రజల వరకూ చర్చోపచర్చలు సాగాయి. ఇక ఎన్నికల ఫలితాలను చూస్తే కన్నడ నాట ఇరు జాతీయ పార్టీలూ సంతృప్తికరమైన ఫలితాలు సాధించలేదని చెప్పాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటలో 28 స్థానాలకు గాను బిజెపి 26 స్థానాల్లో విజయం సాధించింది. ఈ సారి అదే మేజిక్ రిపీట్ చేస్తామని కాషాయ పార్టీ బలంగా విశ్వసించింది. ప్రధానిమోడీ సహా బిజెపి అగ్రనేతల సుడిగాలి ప్రచారంతో హోరెత్తించారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ సర్కార్ కూలదోసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని పావులు కదిపింది. కర్ణాటకలో బిజెపిని దీటుగా నిలువరించేందుకు ప్రణాళికలకు పదును పెట్టింది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆ పార్టీ అగ్రనేతల ప్రచారంలోపాటు సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డీకే శివకుమార్ ప్రత్యేక ఫోకస్‌తో ప్రచారం నుంచి అన్నీ ముందుండి నడిపించారు.

ఇంత చేసినా 9స్థానాలే దక్కించుకునే దిశగా కొనసాగుతుండగా గత లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 26 స్థానాలు గెలుచుకున్న బిజెపి మిత్రపక్షం జెడిఎస్‌ఎస్‌తో కలసి 19 స్థానాలు తమ ఖాతాలో వేసుకోనున్నాయి. దక్షిణాదిలో ప్రధానంగా కర్ణాటకలో తన ప్రాభవాన్ని నిలుపుకోవాలని కాషాయ పార్టీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మరోవైపు రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసిన కాంగ్రెస్ సైతం తన పట్టు నిలుపుకునేందుకు చెమటోడ్చినా రెండెంకెల సీట్లు కూడా దక్కలేదు. కర్ణాటకలో రెండు జాతీయ పార్టీలు తమ అంచనాలకు అనుగుణంగా సీట్లు సాధించలేక పోయాయి.

# ఎన్నికల చరిత్రలో భారీ మెజార్టీ

### ఇండోర్ బిజెపి అభ్యర్థికి పదిలక్షలు పైగా ఆధిక్యం



**న్యూఢిల్లీ, జూన్ 4:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌స్థానంలో బిజెపి అభ్యర్థి శంకర్ లాల్వాని సుమారు పదిలక్షలపైచిలుకు మెజార్టీ సాధించారు. ఈనియోజకవర్గంలో ఇండియా కూటమి నోటాకు ప్రచారంచేసిన సంగతి తెలిసిందే. ఇండోర్ సిట్టింగ్ ఎంపిగా ఉన్న లాల్వాని 12,26,761 ఓట్లుసాధించారు. ఆయన సమీపప్రత్యర్థి నోటాను 10,08,077 ఓట్లతో మట్టికరిపించారు. బహుజన్ సమాజ్‌పార్టీ సంజయ్ మూడోస్థానంలో నిలిచి 51,659 ఓట్లు సాధించారు.

దేశ ఎన్నికల చరిత్రలో లాల్వానిమెజార్టీ రికార్డు సృష్టించిందని బిజెపి చెపుతోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా లాల్వాని గెలిచారు. ఇండోర్‌లో 2,18,674 మంది ఓటర్లు నోటా ఆప్షన్ ఎంచుకున్నారు. మధ్యప్రదేశ్ లోక్‌సభ స్థానంలో నోటాకుఅత్యధికంగా ఓట్లు పోల్ అయినట్లు తేలింది. ఇండోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతిబామ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో కాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యారు. ఆ తర్వాత బిజెపిలో కంటిబామ్ చేరిపోయారు. 1989నుంచి ఇండోర్‌స్థానాన్ని బిజెపిగెలుస్తోంది. లాల్వాని, స్పీకర్‌గా 2014 నుంచి 2019 వరకూ పనిచేసిన సుమిత్రా మహాజన్ ఈనియోజకవర్గం నుంచే ఎనిమిది సార్లు గెలిచారు.


1961లో ఇండోర్‌లో జన్మించిన శంకర్ లాల్వాని 2019 ఎన్నికల మార్జిన్ 5.47 లక్షల ఓట్లతో గెలిచారు. ఇండోర్ మున్సిపాలిటీలో 1994 నుంచి 1999 వరకూ కౌన్సిలర్‌గా పనిచేసిన లాల్వాని 1999 నుంచి 2004 వరకూ మున్సిపల్‌ఛైర్మన్‌గా కూడా పనిచేసారు.

# యుపిలో ఇద్దరు కుర్రోళ్లదే హవా!

### ఫలించినరాహుల్, అఖిలేష్‌ల ప్రచారం

లక్నో, జూన్ 4: ఉత్తరప్రదేశ్‌లో ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి ఇండియా కూటమి ఝలక్ ఇచ్చింది. మొత్తం 80స్థానాల్లో 47 స్థానాలకుపైగా ఇండియా కూటమి పార్టీలు పరుగులు తీస్తున్నాయి. సమాజ్‌వాదిపార్టీ కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని 29 స్థానాల్లో ఆధిపత్యం వహించాయి. ఇద్దరుయూపి కుర్రాళ్లు అంటూ ప్రధాని తన ఎన్నికల ప్రచారంలో రాహుల్, అఖిలేష్‌లనను హేళనచేస్తూచేసిన వ్యాఖ్యలు ఓటర్లలో అసహనం పెంచినట్లు తెలుస్తోంది. అఖిలేష్,రాహుల్ ఇద్దరూ కూడాయుపి సొంతరాష్ట్రంగా కొనసాగుతున్నవారే కావడంతో మోడీ తన ప్రచారంలో వీరిద్దరిపైనే ఎక్కువ ఫోకస్‌చేసారు. ఆయన వ్యాఖ్యలకు భిన్నంగా ఇపుడు మొత్తం 41 స్థానాల్లో ఈ రెండుపార్టీలు లీడ్‌లో ఉన్నాయి. ముస్లిమ్ యాదవ్, ఒబిసి ఓట్లను సాధించుకోవడంలో ఇండియా కూటమి విజయం సాధించింది. అగ్నివీర్ స్కీం పట్ల కూడా యువత ఆగ్రహంతో ఉన్నారు. రాజ్‌పుత్ కమ్యూనిటీలో ఎన్డీయే పట్లఉన్న తీవ్ర వ్యతిరేకత ఇండియాకు కలిసొచ్చింది. రాజకీయ పార్టీలు తరచూ ఢిల్లీకివెళ్లాలంటే వయా ఉత్తరప్రదేశ్ వెళ్లాలని చెపుతుంటాయి. ఇపుడు ఇండియా కూటమి వంతువచ్చిందని పేర్కొంటు న్నారు. ఇండియా కూటమి 47 స్థానాల్లోతన పట్టును నిరూపించుకుంటున్నది. ప్రత్యేకించి పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని 29 స్థానాల్లోను కూడా ఇండియా కూటమికి కలిసొచ్చింది. 2019లో ఎన్డీయేకు ఈ ప్రాంతంలో మంచి ఫలితాలు సాధించింది. దీనికితోడు ఎన్డీయేకు ధీటుగా రాహుల్‌గాంధీ, అఖిలేష్ యాదవ్‌లు సమిష్టిగాచేసినప్రచారం యుపిలో ఈసారి ఎన్డీయేకు బ్రేకులు వేసింది.

# మూడు కేసుల్లో నిర్దోషిగా ఇమ్రాన్‌ఖాన్



**ఇస్లామాబాద్, జూన్ 4:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి, పాక్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ (పిటిఐ) వ్యవస్థాపకుడు ఇమ్రాన్‌ఖాన్ (71) మూడు ముఖ్యమైన కేసుల్లో నిర్దోషి అని సోమవారం కోర్టులు తీర్పు ఇచ్చాయి. వీటిలో ఆయనకు పదేళ్ల జైలు శిక్ష విధింపునకు కారణమైన సైఫర్ కేసు కూడా ఉంది. రహస్యంగా ఉంచాల్సి న దౌత్య లేఖలను ఇమ్రాన్ బహిరంగపరిచారని సైఫర్ కేసులో అభియోగం. 2022 ఏప్రిల్‌లో ఉద్వాసనకు గురైనప్పటి నుంచి ఇమ్రాన్‌పై 200 వరకు కేసులు పెట్టారు. నిరుడు ఆగస్టు నుంచి ఆయన జైలులోనే ఉన్నారు. ఇమ్రాన్‌తోపాటు మాజీ విదేశాంగ మంత్రి షా మహమూద్ ఖురేషిని కూడా సైఫర్ కేసు ఉంచి విముక్తులను చేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. 2022లో పిటిఐ పార్టీ కార్యకర్తలు రెండుసార్లు చేపట్టిన లాంగ్‌మార్చ్‌లలో దహనకాండ, విధ్వంసం జరిగాయి. ఆ సందర్భంగా ఇమ్రాన్, ఖురేషి, ఇతర పిటిఐ నాయకులపై దాఖలైన రెండు కేసుల్లో వారి నిర్దోషులని సోమవారం జిల్లా, సెషన్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇమ్రాన్‌పై అక్రమ వివాహం కేసు, ఖురేషిపై మే 9 నాటి అల్లర్ల కేసు కూడా ఉన్నందున వారిని జైలు నుంచి విడుదల చేయలేదు.

# కాంగ్రెస్ కంచుకోటగా భువనగిరి



## తిరుగులేని ఆధిక్యంతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

## బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై 2,22,249 ఓట్ల మెజారిటీ

**భువనగిరి, ప్రభాతవార్త:** ప్రత్యర్థులను అంచనాలను తలకిందులు చేస్తూ రికార్డు స్థాయిలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. కౌంటింగ్ తొలిరౌండ్ నుంచి మొదలుకొని 22వ రౌండ్ వరకు హస్తం హవానే కొనసాగింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఇబ్రహీంపట్నం, మునుగోడు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, జనగామ అసెంబ్లీ పరిధిలోని 18,08,585 ఓట్లు ఉండగా 13,88,659 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం నిర్వ హించిన కౌటింగ్ ఫలితాలలో చామల కిరణ్ కుమార్‌రెడ్డి 6,23,762 ఓట్లను సాధించారు. అలాగే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ 4,01,513 సాధించగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం 2,54,838 ఓట్లు, సీపీయం అభ్యర్థి 28,412 ఓట్లు, 23వ రౌండ్ కౌంటింగ్ ఫలితాలను సాధించారు. 23వ రౌండ్ పూర్తయ్యే సరికి 13,88,579 ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యింది. ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 4 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను తిరిగి కౌంటింగ్ చేయాలని పోటీలో ఉన్న కొంతమంది అభ్యర్థులు పట్టుపట్టడంతో తిరిగి లెక్కించే క్రమంలో తుది ఫలితాన్ని సకాలంలో వెల్లడించలేకపోయారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి 2,22,249 ఆధిక్యతతో తిరుగులేని విజయం సాధించారు.

కొంత ఉత్కంఠకు తెరలేపిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌ను ఎట్టకేలకు ఎన్నికల అధికారులు తెరదించారు. 13,142 మంది పోస్టల్ ఓట్లను వినియోగించుకోగా అందులో 325 ఓట్లు చిత్తు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 6,29,143 ఓట్లు రాగా ... అందులో 5,381 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. అలాగే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు 4,06,973 ఓట్లు ఉండగా అందులో 5,460 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం 2,56,187 ఓట్లు రాగా అందులో 13,49 పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. గెలుపొందిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య, మునుగోడు, ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామ్యేలు తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ లోక్‌సభలో బిజెపి అభ్యర్థి గోదం నగేష్ గెలుపు

## 90,652 ఓట్లతో గెలుపు.. పోటీలో 12 మంది అభ్యర్థులు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి గోదం నగేష్ గెలుపొందారు. రెండోసారి బీజేపీ అభ్యర్థి గెలుపొందారు. మొన్న జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో 12 మంది పోటీలో నిలిచారు. బీజేపీ అభ్యర్థి గెలుపొందగా.. కాంగ్రెస్ రెండోస్థానంలో, బీఆర్ఎస్ మూడోస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో ఆదిలాబాద్ ప్రత్యేకమైనదిగా చెప్పుకోవాలి. సెంట్రల్ ఇండియా నుంచి సౌత్ ఇండియాకి ఆదిలాబాద్ గేట్ వేగా ఉంటుంది. ఆదిలాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో ఖానాపూర్, ఆదిలాబాద్, బోథ్, సిర్పూర్, ఆసిఫాబాద్, నిర్మల్, ముథోల్ అసెంబ్లీ స్థానాలున్నాయి. గిరిజన తెగలకు చెందిన వారు ఎక్కువగా ఉండటంతో ఈ నియోజకవర్గం ఎస్టీ అభ్యర్థులకు రిజర్వు చేయబడింది. నియోజకవర్గంలో 16,44,715 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 8,03,736 మంది పురుష ఓటర్లు కాగా8,43,859 మంది స్త్రీలున్నారు. ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు 8 సార్లు కాంగ్రెస్ విజయం సాధించింది. 2019లో మాత్రం బీజేపీ తరపున స్వయం బాపురావు గెలుపొందారు. తిరిగి ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన గోదం నగేష్ 90,652 ఓట్లతో గెలుపొందారు. రెండోస్థానంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఆత్రం సుగుణ నిలవగా.. మూడోస్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు ఉన్నారు. మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

# పెద్దపల్లిలో కాకా మనవడు వంశీకృష్ణదే భారీ మెజారిటీ

## హ్యాట్రిక్ కోసం పోరాడి భంగపడిన బిఆర్ఎస్

## కాంగ్రెస్ పార్టీ మెజారిటీ 1,31,364



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన పెద్దపల్లి పార్లమెంట్ (ఎస్సీ రిజర్వుడు) నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ వెంకటస్వామి (కాకా) మనవడు గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీకి 1,36,364 ఓట్లతో భారీ మెజారిటీ సాధించారు. ఆయనతో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ దాదాపు జరిగిన 21 రౌండ్లలో పోటీగా నిలిచారు. గోమాస శ్రీనివాస్ 3,49,339 ఓట్లు సాధించి, రెండవ స్థానంలో నిలిచారు. కాగా రెండు పర్యాయాలు వరుస విజయాలు సాధించిన బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కోసం పోరాడింది. బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు కొప్పుల ఈశ్వర్ పోటీ చేసి 1,94,821 ఓట్లు మాత్రమే సాధించి మూడవ స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గడ్డం వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో 1989లో మొదట పోటీలోకి దిగి, నాలుగు సార్లు విజయం సాధించి, కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటగా కాంగ్రెస్ పార్టీని తీర్చిదిద్దారు. ఆ తరువాత ఒకసారి అతని కొడుకు వివేక్ ఎంపీగా గెలుపొందారు. మూడవ వారసునిగా గడ్డం వంశీకృష్ణ తన తాత అందరూ కాకా అని పిలుచుకునే అభిమాన నాయకుడు వెంకటస్వామి వారసత్వంతో రంగంలోకి దిగి, ఈ ఎన్నికల్లో అరగేట్రం చేసి, 1.31లక్షల పైచిలుకు మెజారిటీ సాధించడం గమనార్హం. రాజకీయ అరంగేట్రం చేసిన గడ్డం వంశీకృష్ణ లాంటి వారిని కూడా సరిసమానంగా నిలిపి 3.49లక్షల పై ఓట్లు సాధించడం ఈ ప్రాంతంలో పెద్ద చర్చనీయాంశంగా తయారైంది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించగా, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో మూడంచెల భద్రత చర్యలను చేపట్టింది.కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపొందినట్లు పెద్దపల్లి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆయనకు గుర్తింపు పత్రాన్ని అందజేశారు.

# నీట్-2024 ఫలితాల్లో నారాయణ రికార్డ్‌ల విజయ పరంపర!

## 720కి 720 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 8 ఫస్ట్ ర్యాంకులు నారాయణవే



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. 720కి 720 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీల్లో 8 ఫస్ట్ ర్యాంకులు సాధించి నారాయణ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. సామ్ శ్రేయాస్ జోసెఫ్ ఆలిండియా 1వ ర్యాంక్‌తో సంచలన విజయం నమోదు చేసుకున్నాడు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో కె.సందీప్ చౌదరి, షాహ్,పి.అదిత్యకుమార్, శశాంక్ శర్మ,,ఈషా కొఠారి,ప్రాచిత, దర్ష్‌పగ్ దార్... మొత్తం 8 మంది నారాయణ విద్యార్థులు ఫస్ట్ ర్యాంకులు సాధించి ఆల్‌టైమ్ రికార్డ్ సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. అలాగే 715 మార్కులు సాధించిన వారిలో 13 మంది నారాయణ విద్యార్థులు ఉండగా, 710 మార్కులు సాధించిన వారిలో 20 మంది నారాయణ విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విశిష్టమైన ప్రణాళికతో రూపొందించిన స్టార్ సిఓ బ్యాచ్,ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకులు సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సిబిఎస్ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలిపారు. సిబిఎస్ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా ఫిజిక్స్,కెమిస్ట్రీలతో సిబిఎస్ఈ వారు తయారు చేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యావిధానాన్ని పరిగణలోకి తీసుకోవటం వల్లనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంక్‌లు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు.

# లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో వారసుల హవా

## రెండు తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక మెజార్టీ సాధించిన కుందూరు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో తెలంగాణలోని ప్రముఖ రాజకీయ నాయకుల వారసులు విజయం సాధించారు. నలుగురు నేతల వారసులు ఈ ఎన్నికల బరిలో నిలవగా వారిలో ముగ్గురు తమ ప్రత్యర్థులపై ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికలలో పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమారుడు గడ్డం వివేక్ తనయుడు వంశీకృష్ణ, వరంగల్ నుంచి మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తనయ కావ్య, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి, మాజీ ఎంపీ రాములు తనయుడు భరత్ బీజేపీ నుంచి బరిలో నిలిచారు. కాగా, వివేక్ కుమారుడు వంశీకృష్ణ తన సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌పై లక్షా 25 వేలకు పైగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇక నల్గొండ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి సృష్టించారు. ఆయన ఏకంగా 5,59,906 ఓట్ల భారీ మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనే అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన నేతగా రికార్డు సృష్టించారు. సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన శానా సైదిరెడ్డిపై ఘన విజయం సాధించారు. ఇక వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేసిన కడియం కావ్య సమీప బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్‌పై 2 లక్షలకు పైగా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.

# కందనూలు కాంగ్రెస్‌ది.. పాలమూరు బిజెపిది

## డికె అరుణకు 4,500 స్వల్ప మెజారిటీ

## నాగర్‌కర్నూల్‌లో మల్లు రవి మెజారిటీ 94,414

## రెండుచోట్ల మూడో స్థానానికే బిఆర్ఎస్ పరిమితం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 4, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఉత్కం ఠగా సాగాయి. ఉమ్మడి పాలమూరులోని రెండు పార్లమెంట్ స్థానాలకు జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్, మహబూబ్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో డీకే అరుణకు పోస్టల్ బ్యాలెట్ కలిపి 5,10,747 ఓట్లు రాగా, చల్లా వంశీచంద్‌రెడ్డికి 506247ఓట్లు వచ్చాయి. 154296 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మూడో స్థానానికే పరిమితం అయ్యారు. దీంతో డీకే అరుణ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిపై 4,500 ఓట్ల మెజార్టీతో గెలు పొందినట్లు అధికారులు ప్రకటించారు.

**కందనూలులో కాంగ్రెస్‌దే పైచేయి..**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ మల్లురవి తన సమీప ప్రత్యర్థి బీజేపీ పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌పై 94,414ఓట్ల తేడా అధిక్యతతో గెలుపొందారు.

# నలుగురు తెలుగు విద్యార్థులకు నీట్ ఫస్ట్ ర్యాంక్

## 99.99 పర్సంటైల్ సాధించిన నలుగురు

## దేశంలో 23,33,297 మంది హాజరు.. 13,16,268 మందికి అర్హత

## తెలంగాణ నుంచి 77,849 మంది హాజరుకాగా అర్హులు 47,371

## ఎపి నుంచి 64,931 మంది హాజరు.. 43,858 మంది అర్హత

## నీట్-2024 ఫలితాలు విడుదల చేసిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** వైద్య విద్యలో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్)- యూజీ-2024 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) మంగళవారం ప్రకటించింది.

ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను 67 మంది సొంతం చేసుకున్నారు. 67 మంది విద్యార్థిని, విద్యార్థులు 99.997129 పర్సంటైల్‌తో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. వారిలో నలుగురు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారున్నారు. వారిలో కస్తూరి సందీప్ చౌదరి, గట్టు భానుతేజ సాయి, పోరెడ్డి పవన్‌కుమార్ రెడ్డి, వడ్లపూడి ముకేష్ చౌదరి 99.997129 పర్సంటైల్‌తో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకు న్నారు. టాప్-100 లో 77వ ర్యాంక్‌ని తెలం గాణకి చెందిన అనురణ్ ఘోష్ 99.996614 పర్సంటైల్ సాధించారు. 90వ ర్యాంక్‌ను ఏపీకి చెందిన ముమ్మడి సాయి జస్వంత్‌రెడ్డి 99.987314 పర్సంటైల్ సాధించాడు. నీట్-2024 యూజీ పరీక్షను మే 5న దేశ వ్యాప్తంగా 571 నగరాల్లో 13 భాషల్లో నిర్వహించారు. దేశవ్యాప్తంగా 4750 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు దేశ వ్యాప్తంగా 24,06,079 మంది దరఖాస్తు చేసుకు న్నారు. వారిలో 10,29,154 మంది బాలురు ఉండగా.. 13,76,831 మంది బాలి కలు ఉంటే18 మంది థర్డ్ జండర్ వారున్నారు. పరీక్షలకి 23,33,297 మంది హాజరు కాగా.. వారిలో 13,16,268 మంది అర్హత సాధించినట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. అందులో తెలంగాణ నుంచి 79,813 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 77,849 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 47,371 మంది అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 66,522 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 64,931 మంది పరీక్షలకి హాజరయ్యారు. అందులో 43,858 మంది అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.

# నేడు, రేపు ఐ సెట్-2024 పరీక్షలు

## ●86,184 మంది దరఖాస్తు ●116 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024 పరీక్షలు నేడు(బుధవారం), రేపు (గురువారం) జరగనున్నాయి. పరీక్షకు 86,184 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 116 కేంద్రాల్లో ఐసెట్-2024 పరీక్షలను నిర్వహించనున్నారు. నేడు (బుధవారం) రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒక సెషన్.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక సెషన్‌ను నిర్వహిస్తారు. గురువారం ఉదయం సెషన్‌తో పరీక్షలు ముగియనున్నాయి. ఐసెట్ పరీక్షల కోసం తెలంగాణలో 111 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఆంధ్రప్రదేశ్‌లో 5 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐ సెట్-2024 పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించనుంది. ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. సుమారు 30వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# అంబరాన్ని అంటిన కాంగ్రెస్ సంబురాలు

## గాంధీభవన్‌లో బాణసంచా కాల్చి మిఠాయిల పంపకం

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందం అదే విధంగా తెలంగాణలో ఎనిమిది ఎంపి స్థానాలు కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీభవన్‌కు చేరుకొని మంగళ వారం సంబరాలు చేసుకున్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలుపొందడం కూడా వారిలో సంతోషం పెల్లుబికింది. టపాకాయలు కాల్సి డ్యాన్స్‌లు చేసి కాంగ్రెస్ నేతలు హంగామా చేశారు.

బాణసంచాను కాల్చినారు, డప్పులు వాయిద్యాలు మోగించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్,ఎంపి అనిల్ యాదవ్,నాయకులు వి.హనుమంతరావు ప్రభుత్వ ప్రతినిధి హర్కవేణుగోపాల్,మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ వైస్‌చైర్మన్ ఫహీంఖురేష్,డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి మెట్టుసాయి సంగిశెట్టి జగదీష్ తదిరలు పాల్గొన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ వైస్‌చైర్మన్ వహీం ఖురేషి మాట్లాడుతూ బిఆర్ఎస్‌ను ఒక్క సీటుకూడా గెలువకుండా కట్టడిచేశామని ఆనందం వ్యక్తంచేశారు.

# కంటోన్మెంట్ రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభంజనం

## ఉపఎన్నిక పార్టీ ఇన్‌చార్జి రఘునాథ్‌యాదవ్ కృషి ఫలితమే



**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం కూడా కైవసం చేసుకోలేపోయినా, ప్రస్తుత ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించింది. సాయన్న కుమార్తె కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున గణేష్ పోటీకి దిగగా బిఆర్ఎస్ తరుపున లాస్య నందిత సోదరి నివేదిత సాయన్న, బిజెపి నుంచి వంశ తిలక్ అభ్యర్థులుగా ప్రకటించారు. జిహెచ్‌ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు ఎవరూ నాయకత్వం వహించి గణేష్‌ను గెలిపించేందుకు ముందుకు రాలేదు. కానీ ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక యువనాయకుడిని రంగంలోకి దిపింది. ఓవైపు ఎమ్మెల్యే లాస్యనందిత మరణంతో ఆమె సోదరికి విపరీతమైన సానుభూతి కంటోన్మెంట్‌లో ఉంది. ఎన్నికలకు 15 రోజుల ముందు కంటోన్మెంట్ ఇంచార్జ్‌గా వచ్చిన రఘునాథ్ యాదవ్ వచ్చారు. మొదటి రోజు నుంచే కంటోన్మెంట్ కింది స్థాయి కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు అందరిని కలుపుకుని పోతూ కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచారు. బిఆర్ఎస్ మాజీ మంత్రుల నుంచి ఎన్ని అడ్డకుంలు వచ్చినా, ఎన్ని అవమానాలు ఎదురైనా అన్నింటిని ఎదుర్కొని కులానికి, మతాలకి అతీతంగా రఘునాథ్ యాదవ్ దగ్గరయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సలహాలు, సూచనలు తీసుకుని 15 రోజులు రఘునాథ్ యాదవ్ తన అనుచరులతో గెలుపుకు కావాల్సిన వ్యూహాలు సిద్ధం చేసుకుని కంటోన్మెంట్ రాజకీయ చరిత్రనే చక్రం తిప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేష్ గెలుపులో ముమ్మాటికి రఘునాత్ యాదవ్ కృషి ఉంది. తెర ముందు రఘునాథ్ యాదవ్ ఉంటే వెనుక నుంచి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కృషి పట్టుదల పూర్తిస్థాయిలో ఉందని చెప్పొచ్చు. చిన్నపెద్దా లేకుండా పట్టుదలతో కష్టపడితే రాజకీయాలలో చక్రం తిప్పవచ్చని రఘునాథ్ యాదవ్ నిరూపించారని చెప్పొచ్చు. రఘునాథ్ యాదవ్ చేసిన కృషిపై పార్టీ పెద్దలు,కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి రికార్డ్ విజయం

## దేశంలోనే రెండో అతిపెద్ద మెజార్టీ 5,59,906

## హామీలను నెరవేరుస్తాం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ అర్బన్, జూన్ 4, ప్రభాతవార్త :** పోరాటాల పురిటి నల్లగొండ గడ్డ కాంగ్రెస్‌కు అడ్డాగా నిలిచింది. ఈ పోరాటాల ఖిల్లలో కాంగ్రెస్ పార్టీ మరోసారి విజయ దుందుభి మోగించింది. నల్లగొండ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి 24 రౌండ్లలో 5 లక్షల 59 వేల 906 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఇది దేశంలోనే రెండవ అతిపెద్ద మెజార్టీగా పార్టీ నాయకులు చెప్పన్నారు. కాగా రఘువీర్ రెడ్డి మొదటి రౌండ్ నుండే ఆధిక్యతను కనబరుస్తూ వచ్చారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో 17,25,465 ఓటర్లు ఉండగా 12,70,000 వేల మంది ఓటర్లు ఓటు హక్కులను వినియోగించుకున్నారు. 74.02 శాతం పోలింగ్ నమోదయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి కుందూరు రఘువీర్ రెడ్డికి 7,84,337 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డికి 2,24, 431 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 2,18,417 ఓట్లు వచ్చాయి. వీరిపై కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి 5,59,906 లక్షల ఓట్లు తెలంగాణలోని అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. కాగా రఘువీర్ రెడ్డికి ధృవీకరణ పత్రాన్ని పరిశీలకులు మనోజ్ కుమార్ జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి అందజేశారు. నల్లగొండ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి అత్యధిక మెజార్టీ సాధించడంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం: మంత్రి కోమటిరెడ్డి**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రఘువీర్‌ని 5.50 లక్షల ఓట్ల పైచిలుకు అత్యధిక మెజారిటీతో గెలిపించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. భువనగిరిలో 2 లక్షల పై చిలుకు మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. మంత్రి ఉత్తమ్, నేను జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# నీట్ 2024 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల్లో శ్రీచైతన్య సరికొత్త రికార్డ్

## 720కి 720 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 9 ఫస్ట్ ర్యాంకులూ ఒక్క శ్రీచైతన్యవే

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 3 ఫస్ట్ ర్యాంకులూ కూడా..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** మంగళవారం విడుదలైన నీట్-2024 ఫలితాల్లో 720కి 720 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 9 ఫస్ట్ ర్యాంకులు సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని ఆగ్రస్థానంలో దూసుకెళ్లింది. తెలుగు రాష్ట్రాల నుంచి 720కి 720 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 3 ఫస్ట్ ర్యాంకులూ ఒక్క శ్రీచైతన్యవే. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్ వి.కళ్యాణ్, 1వ ర్యాంక్ పి.పవన్ కుమార్‌రెడ్డి, 1వ ర్యాంక్ ముఖేష్ చౌదరి,1వ ర్యాంక్ జి.భానుతేజసాయి,1వ ర్యాంక్ ఇరాన్ ఖ్వాజీ, 1వ ర్యాంక్ దర్శ్ పగ్దార్, 1వ ర్యాంక్ ఇషా కొఠారి, 1వ ర్యాంక్ ఆదర్శ్ సింగ్ మోయల్, 1వ ర్యాంక్ అమీనా ఆరిఫ్ కడివాలా ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 9వ ఫస్ట్ ర్యాంకులు సాధించి నీట్‌లో ఎప్పటికీ శ్రీచైతన్యదే అధిపత్యం అని మరోసారి నిరూపించింది. 720 మార్కులతో 9 మంది, 715 మార్కులు ఆపైన 28 మంది,710 మార్కులు ఆపైన 55 మంది,700 మార్కులు ఆపైన 124 మందికి పైగా శ్రీచైతన్య విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యేల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్,ర్యాంకింగ్ సిస్టమ్స్,నిరంతర శ్రమించే దేశంలోనే టాప్ ఫ్యాక్టరీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ



శిక్షణ వల్ల మా లాంగ్ టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. అందువల్లే నీట్ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటునానరని వివరించారు.

## పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ విజేతలు


పేరు:బండి సంజయ్‌కుమార్
కరీంనగర్ (బిజెపి)
మెజారిటీ: 2,20,000


పేరు: ధర్మపురి అరవింద్
నిజామాబాద్ (బిజెపి)
మెజారిటీ: 1,13,241


పేరు : డి.కె. అరుణ
మహబూబ్‌నగర్ (బిజెపి)
మెజారిటీ: 4,500


పేరు : ఈటల రాజేందర్
మల్కాజ్‌గిరి (బిజెపి)
మెజారిటీ: 3,91,665


పేరు : గోడం నగేష్
ఆదిలాబాద్ (బిజెపి)
మెజారిటీ: 90,652


పేరు : కిషన్‌రెడ్డి
సికింద్రాబాద్ (బిజెపి)
మెజారిటీ: 52,000


పేరు : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
చేవెళ్ల (బిజెపి)
మెజారిటీ: 1,79,021


పేరు : రఘునందన్‌రావు
మెదక్ (బిజెపి)
మెజారిటీ: 35,000


పేరు : బలరామ్‌నాయక్
మహబూబాబాద్ (కాంగ్రెస్)
మెజారిటీ: 94,414


పేరు : చామల కిరణ్‌కుమార్‌రెడ్డి
భువనగిరి (కాంగ్రెస్)
మెజారిటీ: 2,22,249


పేరు : గడ్డం వంశీకృష్ణ
పెద్దపల్లి (కాంగ్రెస్)
మెజారిటీ: 1,31,364


పేరు : కడియం కావ్య
వరంగల్ (కాంగ్రెస్)
మెజారిటీ: 2,19,691


పేరు : కుందూరు రఘువీరారెడ్డి
నల్గొండ (కాంగ్రెస్)
మెజారిటీ: 5,59,906


పేరు : మల్లు రవి
నాగర్‌కర్నూలు (కాంగ్రెస్)
మెజారిటీ: 94,000


పేరు :రామసహాయం రఘువీరారెడ్డి
ఖమ్మం (కాంగ్రెస్)
మెజారిటీ: 4,67,000


పేరు : సురేష్ షెట్కార్
జహీరాబాద్ (కాంగ్రెస్)
మెజారిటీ: 47,000


పేరు : అసదుద్దీన్ ఒవైసి
హైదరాబాద్ (ఎంఐఎం)
మెజారిటీ: 3,38,087

# అసెంబ్లీకి ఓడినా పార్లమెంట్‌కు గెలిచారు

## ఆ వరుసలో బండి సంజయ్, ఈటల, అరవింద్

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** అసెంబ్లీలో ఎన్నికల్లో ఓడిపోయిన నేతలు పార్లమెంటులో ఎన్నికల్లో గెలి చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కరీం నగర్ నుంచి ఎమ్మెల్యే పోటీ చేసిన బండి సంజయ్‌కుమార్ భారీ ఆధిక్యంతో గెలిచారు. అదేవిధంగా కోరుట్ల నుంచి బిజెపి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా బరిలోదిగి ఓడిపోయిన మరో నేత ధర్మపురి అర వింద్ నిజామాబాద్ ఎంపిగా గెలు పొందారు. అదేవిధంగా దుబ్బాక నుంచి అసెంబ్లీ పోటీ చేసిన రఘునందర్‌రావు ఈ సారి మెదక్ నుంచి పార్లమెంటుకు పోటీ చేసి గెలుపొందారు. ఈ ముగ్గురు నేతలు అసెంబ్లీకి పోటీ చేశారు. ఓటమిని చవిచూశారు. హుజురాబాద్ నుంచి పోటీ చేసిన ఈటల రాజేందర్ అక్కడ ఓడిపోయి మల్కాజిగిరి పార్లమెంటు నుంచి గెలుపొందారు. గతంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఓడిపోయారు. ఆ తరువాత ఎంపిలుగా గెలుపొందారు. ఆ ఫార్ములానే ఈ నలు గురు నేతలు ఫాలో అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ పార్ల మెంటులో సత్తాచూపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్‌కుమార్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, ఈటల రాజేందర్‌లు ఓడిపోయారు. పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చూపారు.

### సత్తా చాటిన బండి సంజయ్

కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ మరోసారి సత్తాచాటారు. పడిలేచిన కెరటంలా లోకసభ ఎన్నికల్లో బండి సంజయ్ ఘన విజయవం సాధించారు. నవంబరు జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే ఏ మాత్రం వెనకంజు వేయకుండా ప్రచారం నిర్వహించడంతో స్థానికంగా అందుబాటులో ఉంటూ లోకసభ ఎన్నికల్లో 2.12లక్షలపైగా పైగా ఓట్ల మెజారిటతో గెలుపొందారు.

### నిజామాబాద్ పట్టు నిలుపుకున్న ధర్మపురి అరవింద్

గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం నుంచి ధర్మపురి అరవింద్ పోటీ చేశారు. కల్వకుంట్ల సంజయ్ చేతిలో 10,300 ఓట్ల చేతిలో ఓటమని పాలు అయ్యాయిరు. ప్రస్తుతం 1.13లక్షలకుపైగా భారీ మెజార్టీతో విజయం సాధించారు.

### 25 యేళ్ల తరువాత మెదక్‌గడ్డపై కాషాయ జెండా ఎగురువేసిన రఘునందర్‌రావు

మెదక్ జిల్లా దుబ్బాక అసెంబ్లీ నుంచి పోటీ చేసి రఘునందన్‌రావు బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓటమి పాలు అయ్యారు. తాజాగా మెదక్ పార్లమెంటు సెగ్మెంట్ నుంచి పోటీచేసి గెలుపొందారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ధీటుగా ఎదుర్కొని మెదక్ గడ్డపై 25 సంవత్సరాల తరువాత బిజెపి జెండా రెపరెపలాడింది.

### వ్యూహం మార్చిన ఈటల

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఈటల రాజేందర్ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చేతిలో ఓటమి పాలు అయ్యారు. దీంతో ఈటల రాజేందర్ పని అయిపోయిందని చాలా మంది అనుకున్నారు. లోకసభ ఎన్నికల్లో వ్యూహం మార్చారు. మిని ఇండియా పేరున్న మల్కాజిగిరి నియోజకవర్గం ఎంచుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డిపై 3.86లక్షల ఓట్ల మెజార్టీతో ఎంపిగా గెలుపొందారు. మొదటి రౌండ్ నుంచి ఆధిపత్యం కనబర్చారు. ఏ రౌండ్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఈటలకు పోటీ ఇవ్వలేకపోయారు.

# హైదరాబాద్ ఎంపిగా ఐదోసారి అసదుద్దీన్ ఒవైసి విజయం

## బిజెపి అభ్యర్థి మాధవీలతపై 3,38,087 ఓట్ల మెజార్టీ

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 4, ప్రభాతవార్త :** తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎఐఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ ఐదవసారి ఎంపిగా ఘన విజయం సాధించారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన మాధవీ లతపై 3,38,087 ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ ఓవైసీ గెలు పొందారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట, కార్వాన్, గోషామ హల్, బహదూర్‌పుం, మలక్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగింది. ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌటింగ్ కేంద్రాలు వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో 10,74 827 ఓట్లు పోలయ్యాయి. ఎఐఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి 6,61,981 ఓట్లు, బిజెపి అభ్యర్థి మాధవి లతకు 3,23,894 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి వలీ ఉల్లా షరీఫ్‌కు 62962 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు 18641 ఓట్లు ఓట్లు లభించాయి. బిజెపి అభ్యర్థి మాధవి లతపై ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ 3,38,087 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. 2004లో ఎంపిగా విజయం సాధించిన అసదుద్దీన్ ఓవైసీ మొదటి సారి పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. 2004, 2009, 2014, 2019 ఎన్నికల్లో వరుసగా నాలుగు సార్లు అసదుద్దీన్ ఓవైసీ నాలుగు సార్లు ఎంపిగా విజయం సాధిస్తూ వస్తున్నారు. కాగా ఐదవ సారి అసదుద్దీన్ ఓవైసీ ఎంపిగా విజయం సాధించారు.

# బిజెపిలో ఎమ్మెల్యేలు ఎనిమిదే, ఎంపిలు ఎనిమిదే

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఎనిమిది స్థానాల్లో విజయం సాధించింది. తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కూడా బిజెపికి ఎనిమిది స్థానాలు గెలుపొందారు. బిజెపి 8వ నెంబర్ కలిసివచ్చినట్లుగా కనిపిస్తున్నది.
అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నుంచి డా. హరీష్ రాబు, ఆదిలాబాద్ నుంచి పాయల్ శంకర్, నిర్మల్ నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ నుంచి రామారావు పవార్, ఆర్మూర్ నుంచి రాకేష్‌రెడ్డి, నిజామాబాద్ నుంచి ధన్‌పాల్ సూర్యానారాయణ, కామారెడ్డి నుంచి వెంకటరామిరెడ్డి, గోషామహల్ నుంచి రాజాసింగ్ గెలుపొందారు.
తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిజెపి 17 స్థానాల్లో పోటీ చేశారు. కానీ ఎనిమిది సీట్లకు మాత్రమే బిజెపి పరిమితం అయింది. ఆది లాబాద్ నుంచి గోడెం నగేష్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్, మెదక్ నుంచి రఘునందన్‌రావు, మల్కాజిరిగి నుంచి ఈటల రాజేందర్, సికిందరాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి డికె అరుణ గెలిపొందారు.

# దశాబ్దం తర్వాత ఓరుగల్లులో కాంగ్రెస్ జెండా

## 2,19,691 ఓట్ల మెజార్టీతో కడియం కావ్య గెలుపు


రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వరంగల్ ఎంపి కడియం కావ్య

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఎట్టకేలకు హస్తగతమైంది. దశాబ్ధం తర్వాత ఓరుగల్లుపై కాంగ్రెస్ జెండా ఎగురడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నయాజోష్ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2,19,691 ఓట్ల భారీ మెజార్టీతో బిజెపి అభ్యర్థి అరూరి రమేష్‌పై గెలుపొందగా బిఆర్ఎస్ అభ్యర్థి డా. సుధీర్‌కుమార్ మూడో స్థానంలోకి వెళ్లారు. 2009 సంవత్సరంలో నాడు సిరిసిల్ల రాజయ్య ఎంపిగా గెలుపొందగా, 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి కడియం శ్రీహరి గెలుపొందిన విషయం విధీతమే. కాగా 2015లో ఎంపి పదవికి రాజీనామా చేయగా 2015 బైపోల్ ఎన్నికల్లో పసునూరి దయాకర్ బిఆర్ఎస్ నుండి గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లోనూ పసునూరి దయాకర్ రెండోసారి విజయం సాధించగా పది సంవత్సరాల పాటు ఓరుగల్లు పార్లమెంట్ స్థానం బిఆర్ఎస్ వశమైన విషయం తెలిసిందే. కాగా 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన కూతురు కావ్యతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం కావ్యకు అధిష్ఠానం టిక్కెట్ కేటాయించడం జరిగింది. ఓరుగల్లు కాంగ్రెస్ నేతలు ఊహించని విధంగా కడియం కావ్య భారీ మెజార్టీతో గెలువడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజం వెల్లివిరిసింది. మంగళవారం ఓట్ల లెక్కింపు అనంతరం వరంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా విజయపత్రాన్ని అందుకున్న కావ్య ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం నుండి కాశిబుగ్గ, వరంగల్ నగరం మీదుగా హన్మకొండలో భారీ వాహనాల కాన్వాయితో ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.

### ఓరుగల్లులో అంబరాన్ని అంటిన సంబరాలు

కడియం కావ్య గెలుపుతో ఓరుగల్లు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లో గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బానాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

# అన్నను మించిన తమ్ముడు

## రాజకీయాల్లో పవర్ చూపిన పవన్

**(ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్)** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రాజకీయాల్లో తన సత్తా చూపించారు. తన అన్న మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీతో పోలిస్తే జనసేనను సమర్థ వంతంగా ముందుకు తీసుకువెళ్లడమే కాకుండా తన పవర్ ఏమిటో చూపించారు. 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించి 2009లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాల్లో పోటీచేసి 18 స్థానాలకు సాధించ గలిగారు. తిరుపతి, పాలకొల్లు నుంచి ఆయన పోటీచేసి తిరుపతి స్థానాన్ని మాత్రమే దక్కిం చుకోగలిగారు. అయితే పార్టీ స్థాపించిన కేవలం మూడేళ్లలో అంటే 2011కు పార్టీని కాంగ్రెస్‌లో విలీనంచేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అయితే అందుకు భిన్నంగా పవన్‌కల్యాణ్ వ్యవహరించారు. 2014లో జనసేనను స్థాపించారు. అప్పటి ఎన్నికల్లో పాల్గొనకుండా తెలుగుదేశం పార్టీకి, బిజెపికి మద్దతు పలికారు. అనంతరం 2019 ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అయితే అనూహ్యరీతిలో పార్టీ పరాజయం పొందింది. గాజువాక, భీమవరం లలో పోటీచేసి రెండు స్థానాల్లో పరాజయం పొందారు. ఈ ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి రాపోలు వరప్రసాదరావు మాత్రమే విజయం సాధించారు. ఆయన కూడా వైఎస్ఆర్ పార్టీకి మద్దతుగా మారారు. అయినా పవన్‌కల్యాణ్ మొక్కవోని ఆత్మస్థయిర్యంతో ప్రజల మధ్యనే ఉంటూ వివిధ ఉద్యమాలు నిర్వ హించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై నిప్పులు చెరుగుతూ ప్రసంగాలు చేశారు. క్రమంగా ప్రజల్లో ఒక విశ్వాసాన్ని కల్పించారు. 2024 ఎన్నికల వచ్చే సరికి సత్తా ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. తెలుగుదేశం, బిజెపి పొత్తుల్లో భాగంగా కేవలం 21 స్థానాల్లో మాత్రమే పోటీ చేయాల్సి వచ్చింది. అయితే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించారు. ఆనాడు తన అన్న చిరంజీవి 294 స్థానాలకు పోటీచేసి 18 స్థానాలు గెలిస్తే ప్రస్తుతం పవన్ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయభేరి మోగించారు. మరోపక్క కేంద్రంలో బిజెపి అగ్రనేతలతో సన్నిహితంగా మెలుగుతూ తెలుగుదేశం పార్టీతో పొత్తుకు ఆయన తన వంతు సహకారాన్ని అం దించారు. ముందుగా బిజెపి అగ్రనేతలు మోడీ, అమిత్‌షా అంతగా ఆసక్తికనబరచకపోయినా వైఎస్ఆర్ పార్టీ వ్యతిరేక ఓట్లు చీలకూడదన్న పక్కా ప్రణాళికతో కూటమికి ఒప్పించగలిగారు. ఇటు చంద్రబాబునాయుడిని, అటు మోడీ, అమిత్‌షాలను సమన్వయంచేసి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో సునామీ సృష్టించి వైఎస్ఆర్ పార్టీ మట్టి కరిపించారు. రాజకీయ ఆరంగేట్రం చేసి పది సంవత్సరాల పాటు ఓపిగ్గా పోరాటం సాగించి తన సత్తాను పవర్‌స్టార్ చూపించ గలిగారు.

# మల్కాజ్‌గిరి ప్రజలు గెలిపించి ఆత్మగౌరవాన్ని పెంచారు

## మీ విశ్వాసానికి తగినట్లు పనిచేస్తా : నూతన ఎంపి ఈటల

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించి ఆత్మగౌరవాన్ని పెంచారని, అందరికి పొత్తుల సద్దిలా ఉంటానని, అందుబాటులో ఉండి పనిచేస్తానని ఇక రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపిదే హవా కొనసాగనుందని మల్కాజ్‌గిరి నూతన ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అహం కారంతో వ్యవహరిస్తూ, ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరునెలలు దాటకముందే ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అయిందని పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌తో సమానంగా బిజెపి నిలిచిందని ఈటల రాజేందర్ అన్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వంలో మార్పులు రావాలని ఆయన అన్నారు. మంగళవారం కీసర మండలం లోని బోగారంలోని హోలీమేరి కళాశాలలో జరిగిన మల్కాజ్‌గిరి ఎంపి ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఈటల రాజేందర్ సందర్శించారు. గెలుపొందిన ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ మల్కాజ్‌గిరి నుంచి భారీ మెజార్టీతో ఎంపిగా గెలిపించిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల నమ్మకానికి, విశ్వాసానికి


హోలీమేరి కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి నూతన ఎంపి ఈటల రాజేందర్, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బి.చంద్రశేఖర్‌యాదవ్ తదితరులు

అనుగుణంగా తన పనివిధానం ఉంటుందన్నారు. కేంద్రం నుంచి మల్కాజ్‌గిరి ప్రాంత అభివృద్ధికి నిధులు తెస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతానని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి లోనూ భాగస్వా ములుగా ఉంటామన్నారు. కంటో న్మెంట్‌లో రోడ్ల సమస్యను పరిష్కరించటానికి కృషి చేస్తానని, చెరువుల పునరుద్ధరణకు, యువతకు ఉపాధి, పేదలకు ఇళ్లు, ఇండస్ట్రీయల్ కారిడార్ అన్ని కూడ నెరవేరుస్తానని అన్నారు. బిజెపితో పాటు ఇతర పార్టీల వారి నుంచి కూడ తనకు ఓట్లు రావటం జరిగిందని, అన్ని సంఘాల వారికి సహకరించిన అందరికి ఈటల రాజేందర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఆయనతోపాటు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుద ర్శన్‌రెడ్డి, శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజాతీర్పును గౌరవిస్తున్నా.. ఓటమిని అంగీకరిస్తున్నా..

## మల్కాజ్‌గిరి ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తున్నట్లు, తన ఓటమిని మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్లు మల్కాజ్‌గిరి ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన అందరికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని బోగారం హోలీ మేరి కళాశాలలో మల్కాజ్‌గిరి ఓట్ల లెక్కింపు కేంద్రానికి ఆమె వచ్చివెళ్లారు. ఈ సందర్భంగ మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి లోకసభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో తన ఓటమిని అంగీకరిస్తున్నట్లు తెలిపారు. ఎంపిగా గెలుపొందిన ఈటల రాజేందర్‌కు పి.సునీతామహేందర్‌రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# నియోజకవర్గంలోని ప్రతి మోడీ కుటుంబసభ్యులకు నా విజయం అంకితం: నిజామాబాద్ ఎంపి అరవింద్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో నా విజయం ఈ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క మోడీ కుటుంబ సభ్యుల విజయంగా వారికి అంకితం చేస్తున్నానని నిజామాబాద్ ఎంపి ధర్మ పురి అరవింద్ పేర్కొన్నారు. నిజాంబాద్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ హాల్ ప్రాంతంలో మంగళవారం ఎంపి అరవింద్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు భారతీయ జనాతా పార్టీ వైపు మొగ్గు చూపారని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ అభ్యర్థులు గెలిచారని తెలిపారు. దేశంలో మూడోసారి ప్రదానమంత్రిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నాం`న్నారు. నా గెలుపు తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకునే సమయం వచ్చిందన్నారు.


ఎంపిగా గెలిచిన అరవింద్ ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న దృశ్యం

భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తామన్నారు. తన గెలుపు కోసం అహర్ని శలు కృషి చేసిన పార్లమెంట్ నియోజక వర్గ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మ కంతో రెండోసారి గెలిపించిన ప్రజల ఆశలను తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

# కెసిఆర్, వినోద్ రికార్డులు తిరగరాసిన బండి

## భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు
## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంటు నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన బండి సంజయ్ కుమార్ రెండోసారి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. మంగళవారం ఈ మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సర్టిఫికెట్‌ను బండి సంజయ్‌కు అందజేశారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ రెండు లక్షల 20 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గత ఎన్నికల కన్నా ఈసారి భారీ మెజార్టీతో గెలుపొంది పార్ల మెం టు నియోజ కవర్గం పరిధిలో బీజే పీకి గట్టి పునాది వేశారు. ఈ సందర్భం గా బండి సంజయ్ కు మార్ మాట్లాడుతూ.. నా పోరాటం ఫలిం చింది, ప్రజల కోసమే నా పోరాటం అని బండి సంజయ్ కు మార్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో అత్య ధిక మెజారిటీ సాధిం చడం జరిగింద న్నా రు. 2006 ఉప



ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు 2 లక్షల 1 వెయ్యి 581 ఓట్లు రాగా, 2014లో వినోద్ కుమార్‌కు 2 లక్షల 5వేల 7 ఓట్లు వచ్చాయ న్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడగానే బీజేపీ కార్యకర్తలు, బండి సంజయ్ అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వేలాది మంది కార్యకర్తలు కరీంనగర్ వీధుల్లోకి తరలివచ్చి సంబురాలు చేసుకున్నారు. బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు.


**ది కంపెనీల (కోర్ట్) నిబంధనలు, 1959**
ఫారం నం.155
(329 నిబంధన చూడండి)
మెంబర్స్ వాలంటరీ వైండింగ్ అప్ ఆఫ్ ఫోర్ ఫ్రంట్ రీసెర్చ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
(CIN: U24239TG2007PTC052765)

**(ఫైనల్) సమావేశం ఏర్పాటు ప్రకటన**

ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా 1956, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 497/509 అనుసరించి పైన పేర్కొన్న పేరుగల కంపెనీ సభ్యుల ఒక సాధారణ (ఫైనల్) సమావేశం 10వ తేదీ జూలై 2024 బుధవారం నాడు ఉ.11.00 గం.లకు దాని ఫ్లాట్ #847, 5వ అంతస్తు, ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ దగ్గర, అయ్యప్ప సొసైటీ రోడ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081 వద్ద ఉన్న నమోదిత కార్యాలయంలో నిర్వర్తించబడునని తెలియజేయడమైనది. సమావేశ ఉద్దేశం, మూసివేత ఏ విధంగా నిర్వర్తించబడినదీ లెక్కల వివరాలు వారి ఎదుట తెలియజేయుట మరియు కంపెనీ ఆస్తి అమ్మివేయబడిన వివరాలు మరియు దివాలాదారునిచే ఇవ్వబడే సంబంధిత వివరణను వినిపింపచేయడం మరియు కంపెనీ సంబంధితం మరియు దివాలాదారుని బుక్స్, అకౌంట్స్ మరియు డాక్యుమెంట్‌లు విక్రయ పరిష్కరించుకొనే విధంగా ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా నిర్ణయించే ఉద్దేశంతో, ఈ (ఫైనల్) సమావేశం ఏర్పాటు చేసినట్లు ఇందుమూలముగా ప్రకటించడమైనది.

అశీష్ గుప్తా
(ఐచ్ఛిక దివాలాదారుడు)
తేది: 04.06.2024


# రాహుల్‌గాంధీ ప్రధాని కాబోతున్నారు

## కులమతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసిన బిజెపి
## రోడ్లుభవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాని కాబోతున్నారని రాష్ట్ర రోడ్లుభవనాలుశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. మంగళవారం ఇండియా కూటమి 233 సీట్లు గెలుచుకొందని ఎన్‌డిఎ 292 సీట్లు గెలిచిందని కానీ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎన్‌డిఎ మిత్రుల మనోభావాలుకూడా ఉన్నాయని వారి మద్దతు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని ధీమాను వ్యక్తంచేశారు. బిజెపి కులమతాల మధ్య చిచ్చుపెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. త్వరలోనే బిఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని అన్నారు. కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగిద్దాం

## చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమరంలో ఎన్డీయే కూటమి భారీ అధిక్యం కైవసం చేసుకోవడం పట్ల టిపిసిసి అధ్యక్షుడు, తెలంగాణ సిఎంరేవంత్‌రెడ్డి స్పందించారు. ఈ మేరకు కూటమి అభ్య ర్థులు, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌లకు సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఏపి ఎన్ని కల్లో అఖండ విజయం సాధించినందుకు అభినం దనలు చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపి ప్రగతిపథంలో పయనించాలని ఆ కాంక్షిం చారు. తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబం ధాలు కొనసాగిద్దామని, సమస్యలు పరిష్కరించు కుంటూ అభివృద్ధి పథంవైపు సాగుదామని కోరారు.

# ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల విజేతలు-2024



చంద్రబాబు నాయుడు
కుప్పం (టిడిపి)
మెజారిటీ:498,343

పేరు: అచ్చెన్నాయుడు
టెక్కలి (టిడిపి)
మెజారిటీ:32,984

పేరు : ఆదిరెడ్డి వాసు
రాజమండ్రి సిటీ (టిడిపి)
మెజారిటీ:71,404

పేరు: ఎ.విజయలక్ష్మి
విజయనగరం (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎ.ఆనందరావు
అమలాపురం(టిడిపి)
మెజారిటీ:37,882

పేరు : ఎ.సత్యప్రసాద్
రేపల్లె(టిడిపి)
మెజారిటీ:31,499

పేరు : ఎ.రామనారాయణ రెడ్డి
ఆత్మకూరు(టిడిపి)
మెజారిటీ:6,810

పేరు: ఎ.రాధాకృష్ణ
తణుకు (టిడిపి)
మెజారిటీ:72,121

పేరు : బి.రాధాకృష్ణ
ఏలూరు (టిడిపి)
మెజారిటీ: 62,388

పేరు : బి.రమణమూర్తి
నరసన్నపేట(టిడిపి)
మెజారిటీ:26,742



పేరు:బాలవీరాంజనేయస్వామి
కొండపి(టిడిపి)
మెజారిటీ:

పేరు : బి.సత్యానందరావు
కొత్తపేట(టిడిపి)
మెజారిటీ:54,134

పేరు: జి.జగన్‌మోహన్‌రెడ్డి
చిత్తూరు(టిడిపి)
మెజారిటీ:13,335

పేరు : జి.బ్బుయ్య చౌదరి
రాజమండ్రి రూరల్(టిడిపి)
మెజారిటీ:64,090

పేరు : డి. నరేంద్రకుమార్
పొన్నూరు(టిడిపి)
మెజారిటీ:32,915

పేరు : ఎన్.బాలకృష్ణ
హిందూపురం(టిడిపి)
మెజారిటీ:32,597

పేరు : ఎన్.మనోహర్
తెనాలి(జనసేన)
మెజారిటీ:48,112

పేరు: బి.రామాంజనేయులు
ప్రత్తిపాడు(టిడిపి)
మెజారిటీ:42,015

పేరు : పి.పుల్లారావు
చిలకలూరుపేట(టిడిపి)
మెజారిటీ: 32,795

పేరు : .జి.వి.ఆంజనేయులు
వినుకొండ(టిడిపి)
మెజారిటీ:29,371



పేరు : కె.లక్ష్మీనారాయణ
సత్తెనపల్లి(టిడిపి)
మెజారిటీ:25.950

పేరు: బి.సత్యనారాయణమూర్తి
మాడ్గుల(టిడిపి)
మెజారిటీ:18,908

పేరు : డి.సుబ్బరాజు
ముమ్మడివరం(టిడిపి)
మెజారిటీ:33,291

పేరు: బి.శ్రావణి
శిగనమల(టిడిపి)
మెజారిటీ:8.788

పేరు: బిసి జనార్ధనరెడ్డి
బనగానపల్లె(టిడిపి)
మెజారిటీ:25,566

పేరు : బి.అశోక్
ఇచ్ఛాపురం (టిడిపి)
మెజారిటీ:37,623

పేరు: బి.అఖిలప్రియ
ఆళ్లగడ్డ(టిడిపి)
మెజారిటీ:12,037

పేరు : బి.ప్రసాద్
పెనమలూరు(టిడిపి)
మెజారిటీ:58,596

పేరు: బి.దస్తగిరి
కోడుమూరు(టిడిపి)
మెజారిటీ:21,746

పేరు: బి.సుధీర్ రెడ్డి
శ్రీకాళహస్తి(టిడిపి)
మెజారిటీ: 43,304



పేరు: బి.నిరంజన్ విజయకుమార్
సంతనూతలపాడు(టిడిపి)
మెజారిటీ:30,385

పేరు :బి.రాజశేఖరరెడ్డి
శ్రీశైలం (టిడిపి)
మెజారిటీ:6,385

పేరు: బి.ఉమ
విజయవాడసెంట్రల్(టిడిపి)
మెజారిటీ:68,886

పేరు: బి.చంద్ర
పార్వతీపురం(టిడిపి)
మెజారిటీ:20,379

పేరు: బి.జయనాగేశ్వరరెడ్డి
ఎమ్మిగనూరు(టిడిపి)
మెజారిటీ:13,449

పేరు : సిహెచ్ అరవింద్‌బాబు
నరసరావుపేట(టిడిపి)
మెజారిటీ:29,371

పేరు : సి.రామచంద్రారెడ్డి
పుంగనూరు(టిడిపి)
మెజారిటీ:6,538

పేరు :సి.అయ్యన్న పాత్రుడు
నర్సీపట్నం (టిడిపి)
మెజారిటీ:14,070

పేరు : సిహెచ్. ప్రభాకర్
దెందులూరు (టిడిపి)
మెజారిటీ: 26,266

పేరు: డి.జనార్ధన్
ఒంగోలు (టిడిపి)
మెజారిటీ:31,575



పేరు :డి.సుబ్బరాజు
ముమ్మడివరం(టిడిపి)
మెజారిటీ:33,291

పేరు: విఎం థామస్
గంగాధర నెల్లూరు(టిడిపి)
మెజారిటీ:26,011

పేరు : జి.రామ్మోహన్
విజయవాడ ఈస్ట్(టిడిపి)
మెజారిటీ:49,640

పేరు: జి.భానుప్రకాష్
నగరి(టిడిపి)
మెజారిటీ:43,505

పేరు : గంటా శ్రీనివాస్
భీమిలి( టిడిపి)
మెజారిటీ:47.992

పేరు: జి.ఈశ్వరి
పెద్దూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు: జి.జయసూర్య
నందికొట్కూరు (టిడిపి)
మెజారిటీ: 8,725

పేరు: జి.శంకర్
శ్రీకాకుళం (టిడిపి)
మెజారిటీ: 50,593

పేరు: శివప్రసాద్
దర్శి (వైసిపి)
మెజారిటీ:1,110

పేరు: గొట్టిపాటి రవికుమార్
అద్దంకి(టిడిపి)
మెజారిటీ:



పేరు: జి.చరితారెడ్డి
పాణ్యం(టిడిపి)38,509
మెజారిటీ:

పేరు: గౌతు శిరీష
పలాస (టిడిపి)
మెజారిటీ: 39,283

పేరు: జి.సంధ్యారాణి
సాలూరు (టిడిపి)
మెజారిటీ:13,733

పేరు: జి.జయరామ్
గుంతకల్ (టిడిపి)
మెజారిటీ: 6,826

పేరు : ఇ.నాగేశ్వరరావు
కందుకూరు (టిడిపి)
మెజారిటీ:16,978

పేరు : ద్వారాకానాథ్ రెడ్డి
తంబళ్లపల్లి (వైసిపి)
మెజారిటీ: 10,483

పేరు: జెసి అస్మిత్ రెడ్డి
తాడిపత్రి (టిడిపి)
మెజారిటీ:29.068

పేరు : జి.బ్రహ్మారెడ్డి
మాచర్ల (టిడిపి)
మెజారిటీ:33,318

పేరు: జ్యోతుల నెహ్రూ
జగ్గంపేట (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.కృష్ణ ప్రసాద్
పెడన (టిడిపి)
మెజారిటీ:37,168



పేరు: కె.సురేష్
ఉదయగిరి (టిడిపి)
మెజారిటీ:8,688

పేరు : కళా వెంకటరావు
చీపురుపల్లి (టిడిపి)
మెజారిటీ:11,527

పేరు : కాలువ శ్రీనివాసులు
రాయదుర్గం (టిడిపి)
మెజారిటీ:41,491

పేరు: కె.మురళీమోహన్
పూతలపట్టు (టిడిపి)
మెజారిటీ:15,634

పేరు: కె.వెంకటప్రసాద్
కదిరి (టిడిపి)
మెజారిటీ: 4,804

పేరు : కె.నారాయణ రెడ్డి
మార్కాపురం (టిడిపి)
మెజారిటీ:13,408

పేరు : కె.కృష్ణా రెడ్డి
కావలి (టిడిపి)
మెజారిటీ:29,637

పేరు: కె.శ్యామ్ బాబు
పత్తికొండ (టిడిపి)
మెజారిటీ:14,211

పేరు: కె. వెంకటరమేష్‌నాయుడు
పెద్దూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.శ్రీనివాస్
తిరువూరు (టిడిపి)
మెజారిటీ:21,874



పేరు : కె.లలిత కుమారి
శృంగవరపు కోట (టిడిపి)
మెజారిటీ:37,038

పేరు : కొల్లు రవీంద్ర
మచిలీపట్నం (టిడిపి)
మెజారిటీ:48,700

పేరు: కె.పార్థసారథి
నూజివీడు (టిడిపి)
మెజారిటీ:

పేరు : కొండపల్లి శ్రీనివాస్
గజపతినగరం (టిడిపి)
మెజారిటీ:22,013

పేరు: అమర్‌నాథ్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:17,016

పేరు : కె.ఆదిమూలం
సత్యవేడు (టిడిపి)
మెజారిటీ:3,739

పేరు: కె.రవికుమార్
ఆముదాలవలస (టిడిపి)
మెజారిటీ:33,183

పేరు : కె.శ్రీధర్ రెడ్డి
నెల్లూరు రూరల్ (టిడిపి)
మెజారిటీ:25,581

పేరు : కె.సూర్యప్రకాశ్ రెడ్డి
డోన్ (టిడిపి)
మెజారిటీ:5,731

పేరు : కెఎస్ఎన్ఎస్ రాజు
చోడవరం (టిడిపి)
మెజారిటీ:30,038



పేరు : కె.రామకృష్ణ
వెంకటగిరి (టిడిపి)
మెజారిటీ:16,294

పేరు : ఎం. కొండయ్య
చీరాల (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎం.వెంకటరాజు
గోపాలపురం (టిడిపి)
మెజారిటీ:33,946

పేరు : ఎం.గోవిందరావు
పాతపట్నం (టిడిపి)
మెజారిటీ:20,728

పేరు : ఎం.రాంప్రసాద్ రెడ్డి
రాయచోటి (టిడిపి)
మెజారిటీ:871

పేరు: టి.చంద్రశేఖర్
ఎర్రగొండపాలెం (వైసిపి)
మెజారిటీ:2,417

పేరు : ఎం.ఎస్ రాజు
మడకశిర (టిడిపి)
మెజారిటీ: 25

పేరు: మిర్యాల శిరీష్
రంపచోడవరం (టిడిపి)
మెజారిటీ:9,139

పేరు : మహమ్మద్ నజీర్
గుంటూరు ఈస్ట్31.962
(టిడిపి) మెజారిటీ:

పేరు : వైఎస్ జగన్
పులివెందుల (వైసిపి )
మెజారిటీ: 61,687



పేరు: ఎం.ఉగ్రనరసింహారెడ్డి
కనిగిరి (టిడిపి)
మెజారిటీ:14,135

పేరు : ఎం.వెంకటేశ్వరరావు
కొవ్వూరు (టిడిపి)
మెజారిటీ:33,946

పేరు : నాగార్జున రెడ్డి
గిద్దలూరు (వైసిపి)
మెజారిటీ:392

పేరు :ఎన్. అమరనాథరెడ్డి
పలమనేరు (టిడిపి)
మెజారిటీ:20,122

పేరు : నక్కా ఆనంద్ బాబు
వేమూరు (టిడిపి)
మెజారిటీ:21,516

పేరు : ఎన్. కిషోర్ కుమార్ రెడ్డి
పీలేరు (టిడిపి)
మెజారిటీ:25,081

పేరు : ఎన్ వరదరాజులు రెడ్డి
పొద్దుటూరు (టిడిపి)
మెజారిటీ:22,744

పేరు : నారా లోకేష్
మంగళగిరి (టిడిపి)
మెజారిటీ:83,473

పేరు : ఎన్.విజయశ్రీ
సూళ్లూరు పేట (టిడిపి)
మెజారిటీ:29,115

పేరు : ఎన్.చినరాజప్ప
పెద్దాపురం (టిడిపి)
మెజారిటీ: 40,541



నిమ్మల రామానాయుడు
పాలకొల్లు (టిడిపి)
మెజారిటీ:67,945

పేరు : ఎన్ఎండి ఫరూక్
నంద్యాల (టిడిపి)
మెజారిటీ: 12,333

పేరు : పి.నారాయణ
నెల్లూరు సిటీ (టిడిపి)
మెజారిటీ: 63,592

పేరు : పి.సుధాకర్ యాదవ్
మైదుకూర్ (టిడిపి)
మెజారిటీ: 20,950

పేరు : పి.శ్రీనివాసరావు
గాజువాక (టిడిపి)
మెజారిటీ:49,694

పేరు : పి.సింధూరరెడ్డి
పుటపర్తి (టిడిపి)
మెజారిటీ: 87,060

పేరు : పరిటాల సునీత
రాప్తాడు (టిడిపి)
మెజారిటీ:23,369

పేరు : పి.సునీల్ కుమార్
గూడూరు (టిడిపి)
మెజారిటీ: 21,292

పేరు : పయ్యావుల కేశవ్
ఉరవకొండ (టిడిపి)
మెజారిటీ:21,704

పేరు : పిజివి నాయుడు
విశాఖపట్నం వెస్ట్ (టిడిపి)
మెజారిటీ:35,184



పేరు : పిడుగురాళ్ల మాధవి
గుంటూరు వెస్ట్ (టిడిపి)
మెజారిటీ:49,722

పేరు : పి.సత్యనారాయణ
ఆచంట (టిడిపి)
మెజారిటీ:26,554

పేరు : పులివర్తి నాని
చంద్రగిరి (టిడిపి)
మెజారిటీ:39,308

పేరు : పి.చైతన్య రెడ్డి
కమలాపురం (టిడిపి)
మెజారిటీ: 25,357

పేరు : బి.సత్యనారాయణమూర్తి
మాడుగుల (టిడిపి)
మెజారిటీ:18,908

పేరు : బాలనాగి రెడ్డి
మంత్రాలయం (వైసిపి)
మెజారిటీ:12,805

పేరు : రఘురామకృష్ణరాజు
ఉండి (టిడిపి)
మెజారిటీ:56,777

పేరు : వెనిగండ్ల రాము
గుడివాడ (టిడిపి)
మెజారిటీ:45,245

పేరు : రెడ్డప్పగారి మాధవి
కడప (టిడిపి)
మెజారిటీ:18,860

పేరు : ఆర్ఎస్‌వి కె రంగారావు
బొబ్బిలి (టిడిపి)
మెజారిటీ:42,621



పేరు : సవిత
పెనుగొండ (టిడిపి)
మెజారిటీ:33,269

పేరు : షాజహాన్ బాషా
మదనపల్లి (టిడిపి)
మెజారిటీ: 5509

పేరు : ఎస్. చంద్రమోహన్ రెడ్డి
సర్వేపల్లి (టిడిపి)
మెజారిటీ: 16,288

పేరు : ఎస్.రోషన్ కుమార్
చింతలపూడి (టిడిపి)
మెజారిటీ:29,972

పేరు : శ్రీరామ్ రాజగోపాల్
జగ్గయ్యపేట (టిడిపి)
మెజారిటీ:52,676

పేరు : ఎ.అమరనాథ్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:7016

పేరు : తంగిరాల సౌమ్య
నందిగామ (టిడిపి)
మెజారిటీ:24,620

పేరు : తెనాలి శ్రావణ్ కుమార్
తాడికొండ (టిడిపి)
మెజారిటీ:39,606

పేరు : టిజి భరత్
కర్నూలు (టిడిపి)
మెజారిటీ:18,876

పేరు : టి.జగదీశ్వర్
కురుప్పాం (టిడిపి)
మెజారిటీ: 21,926



పేరు : వి.రామకృష్ణబాబు
విశాఖ ఈస్ట్ (టిడిపి)
మెజారిటీ:69,411

పేరు : వి.వెంకటేష్ బాబు
కాకినాడ సిటీ (టిడిపి)
మెజారిటీ: 55,478

పేరు : వంగలపూడి అనిత
పాయకరావుపేట (టిడిపి)
మెజారిటీ:39,761

పేరు : వర్ల కుమార్ రాజా
పామర్రు (టిడిపి)
మెజారిటీ:29,134

పేరు : సత్యప్రభ రాజా
ప్రత్తిపాడు (టిడిపి)
మెజారిటీ:38,768

పేరు : వాసం శెట్టి సుభాష్
రామచంద్రాపురం (టిడిపి)
మెజారిటీ:24,852

పేరు : వసంత కృష్ణప్రసాద్
మైలవరం (టిడిపి)
మెజారిటీ:52,676

పేరు : విరూపాక్ష
ఆలూరు (వైసిపి)
మెజారిటీ:2962

పేరు : వి.నరేంద్ర వర్మ
బాపట్ల (టిడిపి)
మెజారిటీ:27,768

పేరు : వి.జోగేశ్వరరావు
మండపేట (టిడిపి)
మెజారిటీ:44,002



పేరు : వి.ప్రశాంతి రెడ్డి
కొవ్వూరు (టిడిపి)
మెజారిటీ:52,698

పేరు : యనమల దివ్య
తుని (టిడిపి)
మెజారిటీ:14,541

పేరు : యరపతినేని శ్రీనివాస్
గురజాల (టిడిపి)
మెజారిటీ:26,857

పేరు : యార్లగడ్డ వెంకటరావు
గన్నవరం (టిడిపి)
మెజారిటీ:35,976

పేరు : ఏలూరు సాంబశివరావు
పర్చూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎ.శ్రీనివాసులు
తిరుపతి (జనసేన)
మెజారిటీ:57096

పేరు : ఎ.శ్రీధర్
రైల్వే కోడూరు (జనసేన)
మెజారిటీ:11,101

పేరు : బి.బలరామకృష్ణ
రాజానగరం (జనసేన)
మెజారిటీ:34,049

పేరు: బి. శ్రీనివాస్
తాడేపల్లిగూడెం (జనసేన):
మెజారిటీ:62,492

పేరు :బొమ్మిడి నాయకర్
నరసాపూర్, (జనసేన)
మెజారిటీ:49,738



పేరు : సి.బాలరాజు
పోలవరం (జనసేన)
మెజారిటీ:6,978

పేరు : డి.వరప్రసాద్
రాజోలు (జనసేన)
మెజారిటీ:38,241

పేరు : జి.సత్యనారాయణ
.జి.గన్నవరం (జనసేన)
మెజారిటీ:32,042

పేరు : కె.దుర్గేష్
నిడదవోలు (జనసేన)
మెజారిటీ:33,304

పేరు : కె.రామకృష్ణ
అనకాపల్లి (జనసేన)
మెజారిటీ:25,156

పేరు : లోకం మాధవి
నెల్లిమర్ల (జనసేన)
మెజారిటీ:39,720

పేరు: ఎం.బుద్ధప్రసాద్
అవనిగడ్డ (జనసేన)
మెజారిటీ:43,250

పేరు : ఎన్ జయకృష్ణ
పాలకొండ (జనసేన)
మెజారిటీ:8,736

పేరు : పి.రామేష్ బాబు
పెందుర్తి (జనసేన)
మెజారిటీ:47,646

పేరు : పి.నానాజీ
కాకినాడ రూరల్ (జనసేన)
మెజారిటీ:64,926



పేరు :పి.ధర్మరాజు
ఉంగుటూరు (జనసేన)
మెజారిటీ:44,443

పేరు : పవన్ కల్యాణ్
పిఠాపురం (జనసేన)
మెజారిటీ:69,169

పేరు : పి.ఆంజనేయులు
భీమవరం (జనసేన)
మెజారిటీ:66,974

పేరు : ఎస్.విజయకుమార్
యలమంచిలి (జనసేన)
మెజారిటీ:24,193

పేరు :వంశీకృష్ణయాదవ్
విశాఖ సౌత్ (జనసేన)
మెజారిటీ:65,594

పేరు : విష్ణుకుమార్ రాజు
విశాఖనార్త్ (బిజెపి)
మెజారిటీ: 46,104

పేరు :ఎన్.రామకృష్ణారెడ్డి
అనపర్తి, (బిజెపి)
మెజారిటీ: 20,850

పేరు: కె.శ్రీనివాస్
కైకలూరు (బిజెపి)
మెజారిటీ:45,273

పేరు : సుజనా చౌదరి
విజయవాడ వెస్ట్ (బిజెపి)
మెజారిటీ: 47,032

పేరు: ఆదినారాయణరెడ్డి
జమ్మలమడుగు (బిజెపి)
మెజారిటీ: 17,191



పేరు: పార్థసారధి
ఆదోని (బిజెపి)
మెజారిటీ:10,845

పేరు : కె.సత్యకుమార్
ధర్మవరం (బిజెపి)
మెజారిటీ:3,734

# ఎపి నుంచి లోక్‌సభకు విజేతలు



పేరు : సిఎం రమేష్
అనకాపల్లి (బిజెఫి)
మెజారిటీ:

పేరు : డి.పురందేశ్వరి
రాజమండ్రి(బిజెపి)
మెజారిటీ:

పేరు : శ్రీనివాస వర్మ
నరసాపురం (బిజెపి)
మెజారిటీ:

పేరు : ఎ.లక్ష్మీనారాయణ
అనంతపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు : బి.నాగరాజు
కర్నూలు (టిడిపి)
మెజారిటీ:



పేరు: బికె పార్థసారధి
హిందూపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు బైరెడ్డి శబరి
నంద్యాల (టిడిపి)
మెజారిటీ:

పేరు : డి.ప్రసాదరావు
చిత్తూరున(టిడిపి)
మెజారిటీ:

పేరు: బి.హరీష్ మాధూర్
అమలాపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.నాయుడు
విజయనగరం (టిడిపి)
మెజారిటీ:

పేరు : కేశినేని చిన్ని
విజయవాడ(టిడిపి)
మెజారిటీ:

పేరు: కె.రామ్మోహన్ నాయుడు
శ్రీకాకుళం(టిడిపి)
మెజారిటీ:

పేరు: ఎల్ శ్రీకృష్ణదేవరాయలు
నరసరావుపేట (టిడిపి)
మెజారిటీ:

పేరు : కృష్ణప్రసాద్
బాపట్ల (టిడిపి)
మెజారిటీ:

పేరు :ఎం.భరత్
విశాఖపట్నం (టిడిపి)
మెజారిటీ:



పేరు : ఎం.శ్రీనివాసులు రెడ్డి
ఒంగోలు (టిడిపి)
మెజారిటీ:

పేరు: పి.చంద్రశేఖర్
గుంటూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : వి.ప్రభాకర్ రెడ్డి
నెల్లూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : పి.మహేష్ యాదవ్
ఏలూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : గురుమూర్తి
తిరుపతి (వైసిపి)
మెజారిటీ:

పేరు : పి.మిధున్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:

పేరు : టి. రాణి
అరకు (వైసిపి)
మెజారిటీ:

పేరు వై. అవినాష్ రెడ్డి
కడప (వైసిపి)
మెజారిటీ:

పేరు : టి.ఉదయ్ శ్రీనివాస్
కాకినాడ (జనసేన)
మెజారిటీ:

పేరు: వి.బాలశౌరి
మచిలీపట్నం (జనసేన)
మెజారిటీ:

## రాయ్‌బరేలీలో సోనియా రికార్డు బద్దలు

**న్యూఢిల్లీ, జూన్4:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఘనవిజయం సాధించారు. పోటీ చేసిన రెండు చోట్ల అత్యధిక మెజారిటీతో జయకేతనం ఎగురవేశారు. కేరళ రాష్ట్రం వయనాడ్ నుంచి వరుసగా రెండోసారి లోక్‌సభకు పోటీ చేసిన రాహుల్ భారీ మెజారిటీతో గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి యానీ రాజాపై ఏకంగా 3.5 లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. ఇక ఉత్తరప్రదేశ్‌లోని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా భావించే రాయ్‌బరేలీలో సైతం రాహుల్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ సమీప ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి దినేష్ ప్రతాప్‌సింగ్‌పై 3.8 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఇక్కడ రాహుల్ ఓ సరికొత్త రికార్డును కూడా క్రియేట్ చేశారు. గతంలో తన తల్లి సోనియాగాంధీ సాధించిన ఓట్ల కంటే రెండు రెట్లు ఎక్కువ ఓట్లను రాహుల్ సాధించడం విశేషం. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలి నుంచి పోటీ చేసిన సోనియాగాంధీ దినేష్ ప్రతాప్‌సింగ్‌పై 167,178 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇప్పుడు రాహుల్.. దినేష్‌పై భారీ మెజారిటీతో విజయం సాధించి తల్లి సోనియా రికార్డును బద్దలు కొట్టారు.

## పోటీచేసిన రెండు చోట్ల రాహుల్ ఘనవిజయం..



# భారత్ స్టార్ రెజ్లర్‌పై డోపింగ్ సస్పెన్షన్ ఎత్తివేత

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ బజ్‌రంగ్ పునియాకు భారీ ఊరట లభించింది. మార్గదర్శకాల ఉల్లంఘన విషయంలో క్రమశిక్షణా చర్యల కింద అతనిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేస్తూ నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా)కి చెందిన డిసిప్లినరీ ప్యానెల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. మార్చి నెలలో సెలక్షన్ ట్రయల్స్ తర్వాత డోప్ పరీక్ష కోసం తన శాంపిల్‌ను అందించడానికి బజరంగ్ నిరాకరించాడు. పరీక్ష చేసే పరికరాలు కాలం చెల్లిన తేదీతో ఉన్నాయని, తాజా వాటితో శాంపిల్స్ ఇచ్చేందుకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. కాలం చెల్లిన పరికారాలతో తాను రక్త నమూనాలను ఇవ్వలేనని పేర్కొనడంతో నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ వేటు వేసింది. దీంతో పాటు వరల్డ్ రెజ్లింగ్ బాడీ యూడబ్ల్యూడబ్ల్యూ కూడా ఇదే నిర్ణయం తీసుకుంది. అయితే యాంటీ డోపింగ్ ఏజెన్సీ నిర్ణయంపై బజ్‌రంగ్ తన లాయర్ల ద్వారా సవాల్ చేశాడు. శాంపిల్ ఇవ్వడానికి తానెపుపడూ నిరకరించ లేదని డిసిప్లినరీ ప్యానెల్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నాడు. దాంతో ఛార్జ్ నోటీస్ ఇచ్చే వరకూ సస్పెన్షన్‌ను నిలిపి వేస్తున్నట్లు డిసిప్లినరీ ప్యానెల్ ప్రకటించింది.

# నేడు భారత్, ఐర్లాండ్ ఢీ




## క్రికెట్‌కు అనుకూలం కాని పిచ్
## బౌండరీలు కొట్టడం అంత ఈజీ కాదు
## సమస్యల స్టేడియంపై గందరగోళం

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్–2024 టోర్నీలో భాగంగా భారత్ తొలిసారిగా ఐర్లాండ్‌తో తలపడనుంది. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ స్టేడియంలో బుధవారం జరగనున్న ఈ మ్యాచ్‌లో గెలుపెవరిదనేది క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠ రేపుతోంది. అయితే నసావు కౌంటీ స్టేడియం మైదానంపై గందరగోళం నెలకొంది. ఈ స్టేడియంలో భారత్ మొత్తం 3 మ్యాచ్‌లు ఆడనుంది. తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో హై ఓల్టేజీ పోరులో తలపడనుంది. దీంతో పాటు ఇదే మైదానంలో భారత్ మరో రెండు మ్యాచ్‌లు ఒకటి పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు, మరొకటి తరువాత ఆడనుంది. ఈ నెల 5వ తేదీన ఐర్లాండ్‌తో, 9వ తేదీసన పాకిస్థాన్‌తో, 12వ తేదీన అమెరికాతో భారత్ పోటీ పడుతోంది. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌లకు ముందు నసావు కౌంట్ స్టేడియంలో పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని సర్వత్రా చర్చ జరుగుతోంది. న్యూయార్క్‌లో కొత్తగా నిర్మించిన నాసావు మాడ్యులర్ స్టేడియ కంటైనర్ల నుండి నిర్మించారు. వాష్ రూమ్‌లు కూడా కంటైనర్లతో తయారు చేశారు. దీంతో ఈ స్టేడియంలో నీటి సౌకర్యం అంతగా లేదు. ఈ స్టేడియం మైదానంలో గడ్డి కూడా సహజం కాకుండా కృత్రిమ గడ్డిని వాడారు. ఇందువల్ల మైదానం మొత్తం గడ్డి చాపలా కనిపిస్తోంది. బెర్ముడా గడ్డిని బేస్ బాల్, ఫుట్‌బాల్ మైదానాలను కవర్ చేయడానికి ఉపయోగిస్తారు. అయితే క్రికెట్‌కు దీన్ని వాడటంతో అవుట్ ఫీల్డ్‌లో బౌన్స్ లేదు. సాధారణంగా ఇతర ఫీల్డ్‌లలో, ఫీల్డర్ తప్పితే బంతి సులభంగా హద్దులు దాటి పోతుంది. కానీ ఇక్కడ అలా కాదు. చాలా సందర్భాల్లో బంతిని ఎంత గట్టిగా కొట్టినా అది నేలను తాకగానే దాని వేగం బాగా తగ్గిపోతుంది. దీంతో ఈ మైదానంలో సులభంగా బౌండరీలు కొటేటన అవకాశం లేదు. ఇక టీమిండియా మ్యాచ్‌లు పగటి పూట జరుగుతాయి. న్యూయార్క్‌లో పగలు ప్రస్తుతం చాలా హాట్ హాట్‌గా ఉంది. ఇందువల్ల ప్లేయర్లు అసౌక్యానికి గురవుతూ పూర్తిగా ఆటపై దృష్టి సారించే అవకాశాలు తక్కువగా ఉంటాయనే వాదన జరుగుతోంది. దీనికి తగినట్లుగా స్టేడియానికి పై కప్పు కూడా లేదు. ఇటువంటి సమస్యల నడుమ నసావు కౌంటీ స్టేడియం ఎవరికి కలిసొస్తుందనేది ప్రశ్నార్థకమే అవుతోంది.

# 58 పరుగులకే కుప్పకూలిన ఉగాండా




## 125 పరుగుల తేడాతో అఫ్ఘానిస్థాన్ విజయం

ఢిల్లీ: టీ 20 ప్రపంచ కప్ టోర్నీలో స్వల్ప పరుగులకే ఉగండా కుప్పకూలింది. ఉగండాతో జరిగిన మ్యాచ్‌లో 125 పరుగుల భారీ తేడాతో ఆఫ్గనిస్థాన్ ఘన విజయం సాధించింది. గయనా వేదికగా మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్గనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 183 పరుగులు స్కోర్ చేసింది. ఆఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో ఓపెనర్ రెహ్మతుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్ విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడారు. గుర్బాజ్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 76 పరుగులు, ఇబ్రహీం జద్రాన్ 46 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్స్‌తో 70 పరులు చేసి అదరగొట్టారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 154 భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఉగంగా బౌలర్లలో కాస్మాస్ క్యూపటా, మసబా తలా రెండు వికెట్లు సాధించగా, రామ్‌జనీ ఒక్క వికెట్ సాధించారు. ఆ తర్వాత 184 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఉంగడా జట్టు, ఆఫ్గాన్ బౌలర్ల ధాటికి విలవిల్లాడి 16 ఓవర్లకు అతి కష్టం మీద 58 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆఫ్గాన్ పేసర్ ఫజల్హక్ ఫారూఖీ ధాటికి పసికూన ఉగండా విలవిల్లాడింది. ఉగండా జట్టులో రాబిన్సన్ ఒబుయా 14 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే అలీ షా 11 పరుగులు మాత్రమే రెండెంకల స్కోర్ చేయగలిగాడు. వీరిద్దరు తప్ప మిగతా అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. లెఫ్టార్మ్ సీమర్, ఫజల్ హక్ ఫరూఖీ 5 వికెట్లతో ఉండగా పతనాన్ని శాసించగా, నవీనుల్ హక్ 2 వికెట్లు, కెప్టెన్ రషీద్ ఖాన్ 2 వికెట్లు, ముజీబ్ ఒక్క వికెట్ తీశారు.



# వరల్డ్‌కప్ విజేతపై కాసుల వర్షం
## ఛాంపియన్‌కు రూ.20 కోట్లు.. ప్రైజ్ మనీగా రూ.93.50 కోట్లు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్–2024, ఎడిషన్ 9కి ప్రైజ్ మనీ మొత్తాన్ని భారీగా పెంచింది. ఈ సారి 11.25 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు 93.50 కోట్ల రూపాయలు) మేర ప్రైజ్ మనీగా ఉంచింది. ఇందులో వరల్డ్ కప్ ఛాంపియన్ జట్టుకు 2.45 మిలియన్ డాలర్లు (20 కోట్ల రూపాయలు) బహుమతిగా అందుతాయి. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను ఐసీసీ ప్రకటించింది. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఛాంపియన్ జట్టుకు ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందచేయడం ఇదే తొలిసారి. ?క రన్న రప్ జట్టు, అంటే ఫైనల్‌లో ఓడిన జట్టుకు 1.28 మిలియన్ డాలర్లు (10.64 కోట్ల రూపాయలు) దక్కనున్నాయి. దీంతో పాటు సెమీ ఫైనల్‌లో ఓడిన జట్టుకు కూడా భారీ బహుమతులు అందుతాయి. కాగా టోర్నీలో పాల్గొనే జట్టుకు కనీసం 2 కోట్ల రూపాయలు అందచేస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 6.54 కోట్ల రూపాయలు లభిస్తాయి.

సూపర్–8 దశ నుండి నిష్క్రమించిన 4 జట్లుకు 3.17 కోట్ల రూఊపాయలు ఇవ్వనున్నాయి. 9,10,11,12 స్థానాలోలన అన్న జట్లకు 2 కోట్ల రూపాయలు, 13 నుండి 20వ ర్యాంక్‌లో నిలిచిన జట్లకు 1.87 కోట్ల రూపాయలు ఇస్తారు. సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మినహా తమ మ్యాచ్‌లలో గెలిచిన జట్లకు దాదాపు 26 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వనున్నారు.



# ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో సబలెంకా, రిబాకినా

**ఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో న ప్రపంచ రెండో ర్యాంకర్, బెలారస్‌కు చెందిన సబలెంకా, ప్రపంచ నాలుగో ర్యాంకర్, కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. పారిస్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో సబలెంకా 6–2, 6–3తో అమెరికాకు చెందిన ఎమా నవారో, రిబాకినా 6–4, 6–3తో ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినాపై గెలుపొందారు. ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలిని 4–6, 6–0, 6–1తో రష్యాకు చెందని ఎలీనా అవానెస్యాన్‌పై, మిరా అంద్రీవా 7–5, 6–2తో ఫ్రాన్స్‌కు చెందిన వర్వారా గ్రచెవాపై నెల్లి క్వార్టర్ ఫైల్లోకి అడుగు పెట్టారు. ఇక పురుషుల సింగిల్స్‌లో ఐదో సీడ్ రాష్యాకు చెందిన మెద్వెదెవ్ ప్రిక్వార్టర్ ఫైల్లోనే వెనుదిరిగాడు. ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్ 4–6, 6–2, 6–1, 6–3తో మెద్వెదెవ్‌ను ఓడించి ఎనిమిదో ప్రయత్నంలో నఫ్రెంచ్ ఓపెన్‌లో తొలిసారి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు.

పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న–ఆస్ట్రేలియాకు చెందిన ఎబ్డెన్ ద్వయం 6–7 (2/7), 6–3, 7–6 (10/8)తో భారత్‌కు చెందిన శ్రీరామ్ బాలాజీ, మెక్సికోకు చెందిన మిగెల్ వరేలా జోడీని ఓడించి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది.

# రూ.30 లక్షల కోట్ల సంపద ఆవిరి
## మార్కెట్లకు ఎలక్షన్స్ ఝలక్

**ముంబై, జూన్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం అల్లకల్లోలమయ్యాయి. బేర్ పంజాకు ఇన్వెస్టర్లు విలవిల్లాడారు. దలాల్ స్ట్రీట్ చరిత్రలోనే ఒకరోజు అతిపెద్ద నష్టాలు నమోదయ్యాయి. ఫలితంగా చూస్తుండగానే ఇన్వెస్టర్ల సంపద రూ.30 లక్షల కోట్లు తుడిచి పెట్టుకుపోయింది. ఆరంభంలోనే బేర్ గుప్పిట్లో చిక్కిన స్టాక్ సూచీలు ఏ దశలోనూ బయటకు రాలేకపోయాయి. సమయం గడుస్తున్న కొద్దీ మరింత దిగజారుతూ ఇన్వెస్టర్లను వణికించాయి. సెన్సెక్స్ ఉదయం 2వేల పాయింట్లకుపైగా నష్టంతో 76,285.78 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో రికార్డు స్థాయిలో 6వేల పాయింట్లకుపైగా క్షీణించి 70,234 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 4,390 పాయింట్లు కుప్పకూలి 72,079 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ ఇంట్రాడేలో దాదాపు 1900 పాయింట్ల వరకు క్షీణించి 21,281 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి 1,379 పాయింట్లు నష్టపోయి 21,884 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు మానరతమే లాభాల్లో స్థిరపడ్డాయి. ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్నికల ఫలి తాల ట్రెండ్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు కాస్త భిన్నంగా ఉన్న విషయం విదితమే. అధికారం విషయంలో ఎన్డీయే కూటమికి మెజారిటీ మార్క్ దాటినప్పటికీ, సీట్ల విషయంలో మాత్రం లక్ష్యా న్ని చేరుకోలేకపోయింది. ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఎన్డీయే దాదాపు 350 స్థానాల వరకు గెలుస్తుందని అంచనా వేశాయి. కానీ వాస్త వంగా ఆ సంఖ్య ఇప్పటి వరకు 300కు దిగువనే ఉండడం ఇన్వె స్టర్ల సెంటిమెంటు ను దెబ్బతీసింది. గత ఎన్నికల్లో ఒంటిరిగానే ప్రభుత్వం ఏర్పాటు కావాల్సి న మెజారిటీ సాధించిన బిజెపికి ఈసారి కూటమి అవసరం అనివార్య మైంది. దీంతో సుస్థిర ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ఇన్వెస్టర్ల అంచనాలు తప్పాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాల జోరులో బ్యాంకింగ్, ప్రభుత్వ రంగ సంస్థలు సోమవారం భారీగా పుంజుకున్నాయి. మంగళవారం అవన్నీ పెద్దఎత్తున కుంగి సూచీలను బేర్ గుప్పిట్లోకి నెట్టాయి. ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, రిలయన్స్



## అదానీ, అంబానీ షేర్లకు భారీ నష్టం..

**ముంబై, జూన్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లో అదానీ, అంబానీ షేర్లు క్షీణించాయి. ఎగ్జిట్ పోల్ వెల్లడించిన ట్రెండ్‌కి విరుద్ధంగా పరిస్థితులు ఉండడంతో స్టాక్ మార్కెట్ భారీగా పతనమయింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 4,053.71 పాయింట్లు క్షీణించింది. నిఫ్టీ 1,290.20 పాయింట్లు పతనమైంది. అయితే మోదీ విజయం నల్లేరుమీద నడక అని ట్రేడర్లు, ఇన్వెస్టర్లు అందరూ భావించినా ప్రస్తుతం విరుద్ధంగా వాస్తవం ఉండడంతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమవుతున్నాయి. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్, అనుబంధ సంస్థ జియో ఫైనాన్షియల్ షేర్లు కూడా పతనాన్ని కొనసాగించాయి. ముఖేష్ అంబానీకి చెందిన ఇతర లిస్టెడ్ కంపెనీల షేర్లు కూడా పతనమవుతున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా భారీగా పతనమయ్యాయి. బిఎస్‌ఇ డేటా ప్రకారం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 7 శాతం క్షీణించాయి. ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 2,731.10 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరాయి. మార్కెట్ క్యాప్ గురించి మాట్లాడితే రిలయన్స్ ఇండస్ట్రీస్ దాదాపు రూ.2 లక్షల కోట్లు ఇంట్రాడేలో నష్టపోయింది. మార్కెట్ క్యాప్ ఒక రోజు క్రితం రూ.20,44,121.82 కోట్ల నుంచి తగ్గి రూ.18,47,811.70 కోట్లకు చేరుకుంది. అలాగే అదానీ గ్రూప్ కంపెనీలు భారీగా నష్టపోయాయి.



ట్రేడింగ్ సెషన్‌లో అదానీ గ్రూప్ తన మార్కెట్ క్యాప్ నుంచి రూ.2,57,453.6 కోట్లను కోల్పోయింది. అదానీ గ్రూప్‌లో అతిపెద్దదైన అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ ట్రేడింగ్ సెషన్‌లో రూ.41,530.79కోట్లు క్షీణించింది. అదానీ టోటల్ గ్యాస్ 14.80 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 18.22శాతం, అదానీ పోర్ట్స్ 19.35శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 17.55శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 16.66శాతం, అదానీ విల్మార్ 8.78శాతం, అదానీ విల్మార్ 8.78శాతం, అదానీ పవర్ 14.96శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 7.21శాతం జియో ఫైనాన్షియల్ 5.59శాతం, డిఇఎన్ నెట్‌వర్క్ 7.14 శాతం, హాత్వే కేబుల్ 6.21 శాతం, జస్ట్ డయల్ 5.77 శాతం తగ్గింది.

## సెబి అప్‌డేటెడ్ మొబైల్ యాప్ సారథి2.0

**న్యూఢిల్లీ, జూన్ 4:** కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా పర్సనల్ ఫైనాన్స్‌పై విస్తృత సమాచారంతో సారథి2.0 మొబైల్ యాప్‌ను విడుదల చేసింది. ఇన్వెస్టర్లను ఉద్దేశించిన ఈ యాప్‌లో సమీకృత టూల్స్‌కు చోటు కల్పించింది. సంక్లిష్టమైన ఫైనాన్షియల్ కాన్సెప్ట్‌ను సరళతరం చేయడమే లక్ష్యంగా అప్‌డేటెడ్ వెర్షన్‌ను ప్రవేశపెట్టినట్లు సెబి పేర్కొంది. వినియోగదారులకు సులభరీతిలో అర్థమయ్యే విధంగా సమాచారాన్ని క్రోడీకరించినట్లు తెలియచేసింది. యాప్‌లో ఫైనాన్షియల్ కాల్క్యులేటర్లు, కెవైసి విధానాలు వివరించే మాడ్యూల్స్, ఎంఎఫ్‌లు, ఈటీఎఫ్‌లతో పాటు స్టాక్ ఎక్ఛేంజీలలో షేర్ల కొనుగోళ్లు, అమ్మకాలు, ఇన్వెస్టర్ల సమస్యల పరిష్కార విధానాలు తదితర పలు అంశాలను చేర్చినట్లు వివరించింది.

भारतीय प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India

## ఇంకా ప్రజల వద్దే రూ.7,755 కోట్ల రూ.2వేల నోట్లు

**ముంబై, జూన్ 4:** రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ ఇంకా అవి పూర్తిస్థాయిలో తిరిగి రాలేదని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొంది. ఆర్‌బిఐ డేటా ప్రకారం రూ.2వేల కరెన్సీ నోట్లలో 97.82 శాతం బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చాయి. ఇప్పటికీ దాదాపు రూ.7,755 కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని ఆర్‌బిఐ తెలిపింది. మే 19, 2023న రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. ఆ రోజు వ్యాపారం ముగిసే సమయానికి మార్కెట్లో చలామణిలో ఉన్న రూ.2వేల నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పుడు అది రూ.7,755 కోట్లకు తగ్గింది. ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడడానికి రూ.2వేల నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్చుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు దేశంలోని అన్ని బ్యాంకు బ్రాంచ్‌లలో సదుపాయం అందించారు. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంకు 19 ఇష్యూ కార్యాలయాల్లో రూ.2వేల నోట్లను మార్చుకునే సదుపాయం ఉంది. అలాగే పోస్టాఫీసుల నుంచి కూడా ఆర్‌బిఐ ఇష్యూ ఆఫీసులకు ఇండియా పోస్ట్ ద్వారా రూ.2వేల నోట్లను పంపవచ్చు. రిజర్వ్ బ్యాంకు 19 ఇష్యూ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్ చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం.



# వాణిజ్యం

**మంబయి, జూన్ 4:** ప్రతి ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో వచ్చే ఫలితాలు స్టాక్ మార్కెట్లను కూడా ప్రభావితంచేస్తాయి. కొత్త ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ఇన్వెస్టర్లకు సానుకూలంగా స్పందించే విధానాలపై స్పందిస్తుంటారు. స్టాక్ మార్కెట్లలో సిట్టింగ్ ప్రభుత్వం వెనకబడితే ఆప్రభావం స్టాక్ సూచీలపైనా పడుతుంది. ఈసారి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అదేవిధంగా కనిపించాయి. సుమారు 848కి పైగా స్టాక్స్ కొనుగోళ్లులేక మందగించాయి. ఈస్టాక్స్‌పై అసలు ట్రేడర్లు దృష్టిపెట్టలేదు.

## స్టాక్ సూచీల్లో కొనుగోళ్లేలేని 848 కంపెనీలు!

భెల్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీపోర్టులు ఎస్ఇజడ్, ఆర్ఇసి, పవర్‌ఫైనాన్స్ కంపెనీలు ఎఫ్అండ్ఒ సెగ్మెంట్ స్టాక్స్ 25శాతానికిపైగా ఇంట్రాడేలో క్షీణించాయి. మరో తొమ్మిది స్టాక్స్ ఇండియన్ బ్యాంకు, కేన్స్ టెక్నాలజీ ఇండియా, కెపాసిటీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, డిబి రియాల్టీ, వైభవ్ గ్లోబల్ వంటి సంస్థలు 20శాతానికిపైగా దిగువ సర్క్యూట్‌లోనే స్తంభించిపోయాయి. ఇక హిందూస్థాన్ జింక్, భారత్ బిజిలీ, భారత్ డైనమిక్స్, కొచ్చిన్‌షిప్‌యార్డ్, డిదేవ్‌ప్లాస్టిక్స్ ఇండస్ట్రీస్, ఐనాక్స్ విండ్, గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ ప్రవేగ్, ఎలెకాన్ ఇంజినీరింగ్ కంపెనీ ఎస్ఎంఎల్ ఇసుజు, ఎన్‌బిసిసి ఇండియా, కీస్టోన్ రియాల్టర్స్, ఐఎఫ్‌సిఐ, గోద్రెజ్ ప్రాపర్టీస్ వంటి 78 స్టాక్స్ కూడా పదిశాతం దిగువ సర్క్యూట్‌లో చిక్కుకున్నాయి. ఈ పర్యాయం స్టాక్ మార్కెట్‌లపై లోక్‌సభ ఎన్నికల ఫలితాలు భారీగా ప్రభావం చూపించాయనే చెప్పాలి. ఆదాని, అంబాని స్టాక్స్‌తోపాటు ఇతరత్రా భారీ కంపెనీలకు ఈ ఫలితాలు ఝలక్ ఇచ్చాయనే చెప్పాలి. ఈ పతనం నుంచి కోలుకునేందుకు మళ్లీ కనీసం వారం రోజులయినా పడుతుందన్నది మార్కెట్ నిపుణుల అంచనా. అయితే కొత్త ప్రభుత్వం మళ్లీ మోడీ ఆధ్వర్యంలోనే వస్తుండటంతో ఇన్వెస్టర్లు కొంతమేర నమ్మకంతో ఉన్నారు. కొత్త ప్రభుత్వం కొలువు దీరేనాటికి స్టాక్ మార్కెట్లు పతనం నుంచి ఎగువకు ఎగబాకే అవకాశాలున్నాయని ఆర్థిక రంగ నిపుణులు చెపుతున్నారు.



## స్టాక్ మార్కెట్ కుదేలైన నాలుగు సందర్భాలు ఇవే..

**ముంబై, జూన్ 4:** కొవిడ్-19 మహమ్మారి తర్వాత క్రమంగా వృద్ధి చెందిన భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీ పతనాన్ని చవిచూసింది. ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 5వేల పాయింట్లకుపైగా క్షీణించింది. ఒక అంచనా ప్రకారం, మంగళవారం మొత్తం ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.40లక్షల కోట్లు నష్టపోయారు. సెన్సెక్స్ చాలా అరుదుగా 5వేల పాయింట్ల పతనాన్ని చవిచూసింది. భారత స్టాక్ మార్కెట్ గతంలో అతి పెద్ద పతనాన్ని చవిచూసింది. అయితే స్టాక్ మార్కెట్ బిగ్ బుల్‌గా పేరుగాంచిన హర్షద్ మెహతా కుంభకోణం 1992లో స్టాక్ మార్కెట్లను కుదిపేసింది. ఇన్వెస్టర్లు రూ.4వేల కోట్లు నష్టపోయారు. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూడా సెన్సెక్స్ 10వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. ఈ ఒక్క రోజే 1,500 పాయింట్లు నష్టపోయింది. పెద్ద నోట్ల రద్దు సమయంలో కూడా 2015–16లో సెన్సెక్స్ 30శాతం పతనమైంది. చైనా కరెన్సీ విలువ తగ్గింపు, ఐరోపా కూటమి నుంచి బ్రిటన్ వైదొలగాలని నిర్ణయించడం, నిరర్థక ఆస్తులు పెరిగిపోవడం వంటి వాటిపై 2016 నవంబరులో కూడా సెన్సెక్స్, నిఫ్టీ 6 శాతం క్షీణించింది. 2020లో ప్రపంచ వ్యాప్తంగా ప్రబలుకున్న కొవిడ్ సంక్షోభం సెన్సెక్స్, నిఫ్టీలకు భారీ పతనం తెచ్చింది. ఒక్క వారంలోనే సెన్సెక్స్ 14వేల పాయింట్లు పడిపోయింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.